8-12Pg1exHMNWJQE.qxd:8-12Pg1exHMNWJQE.qxd 1/1/02 6:27 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
8-12-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 310 పేజీలు: 16 వెల: 8.00

డిసెంబరు 21 ప్రపంచ ధ్యాన దినోత్సవం

బంగ్లాలో మరో ఇస్కాన్ మందిరంపై దాడులు 5లో

## ప్రైవేటుకు ధీటుగా
# ప్రభుత్వ స్కూళ్లు

### విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టి వ్యసనాలకు దూరంగా ఉండాలి
### కొంతమంది డ్రగ్స్‌ను కూరగాయల్లా సాగు చేస్తున్నారు
### రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడికి ఈగల్ వ్యవస్థ ఏర్పాటు: సిఎం చంద్రబాబు


శనివారం బాపట్లలో జరిగిన తల్లిదండ్రులు, పిల్లలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, విద్యాశాఖమంత్రి లోకేష్

**బాపట్ల,నవంబరు7,ప్రభాతవార్త:** పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని సిఎం నారా చంద్రబాబు అన్నారు. నిరంతరం నేర్చుకోవడం ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించగలమని, విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకుని కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని అన్నారు. బాపట్ల మున్సిపల్ స్కూల్‌లో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిపి సమావేశాలు నిర్వహించడం దేశంలోనే తొలిసారి ఒకేరోజు రాష్ట్రంలోని 45వేల పాఠశాలల్లో ఈ ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశాల్లో దాదాపు 1కోటి 20 లక్షల మంది తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొనడం సంతోషకరమన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, ప్రభుత్వం సమన్వయంతో విద్యా వ్యవస్థలో పెను మార్పులకు నాంది పలకడం శుభపరిణామం, అందరం కలిసి పనిచేస్తే అద్భుతమైన లక్ష్యాలను సాధించవచ్చు. ఇకపై ప్రతి ఏడాది డిసెంబరు 7వ తేదిన ఈ ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తామన్నారు. మనిషి పుట్టిన నాటి నుండి చనిపోయే వరకు కొత్తవిషయాలు తెలుసుకుంటూనే ఉండాలి. చిన్నప్పుడు విద్యను నేర్పించిన గురువులను ఎప్పుడూ మర్చిపోకూడదు. నేను ఇప్పటికీ చిన్న ప్పుడు విద్యనేర్పించిన గురువులను గుర్తుచేసుకుంటూ ఉంటాను. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యా యులపైనే ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో విజన్ 2020లక్ష్యంతో హైదరాబాదును అభివృద్ధి చేసి చూపించాను. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో ముందుకెళ్తున్నానన్నారు.

**విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలి:**
విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవలి, బాగా చదువుకుంటే సంపదను సృష్టించవచ్చు, టెక్నాలజీని ఉపయోగించుకుని రాష్ట్రంలో రాబోయేరోజుల్లో అన్ని పాఠశా >>2

## మెగా డిఎస్సీతో ఆరునెలల్లో
# టీచర్ పోస్టుల భర్తీ

### రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం
### విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలపై పాఠాలు: మంత్రి లోకేష్

**బాపట్ల, నవంబరు 7, ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించామన్నారు. ఆరునెలల్లో ఉపాధ్యా పోస్టుల భర్తీ ప్రకియ పూర్తిచేస్తామన్నారు. ఈ క్రమంలో మెగా డిఎస్సీని పారదర్శకంగా నిర్వహించబోతున్నామని రాష్ట్ర విద్య, ఐటి ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ చూస్తుంటే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్టుగా ఉందని మంత్రి లోకేష్ అన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో బాగంగా బాపట్ల మున్సిపల్ హైస్కూలులో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటి ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చూసిన తరువాత తనకు తన స్కూల్‌డేస్ గుర్తుకు వచ్చాయన్నారు. చిన్నప్పుడే తన స్కూల్‌లో పేరెంట్స్ టీచర్స్ జరిగితే తన అమ్మ వచ్చేవారిని అన్నారు. అప్పటికే తన తండ్రి రాష్ట్రానికే టీచర్ కాబట్టి తన స్కూల్‌కి రావడానికి ఆయనకి టైం ఉండేది కాదన్నారు. పిల్లలో తనకి దేవుడు కనిపిస్తాడన్నారు. జాతిపిత మహాత్మగాంధీజి చెప్పినట్లు విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందన్నారు.

**మెగా పిటిఎం ద్వారా బలమైన బంధం:**
మెగా పిటిఎం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు మధ్య బంధం బలపడుతుందని ఒక వ్యవస్థ బాగుపడాలంటే అందులో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. విద్యా వ్యవస్థ ఆదర్శంగా ఉండాలంటే సమాజ భాగస్వామ్యం తప్పనిసరి అని సిఎం చేప్పారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు సూచనలతో బడి భవిష్యత్తు కొసం చదివే పిల్లలు వారి తల్లిదండ్రులు చదువు చెప్పే ఉపాధ్యాయులు గైడ్ చేసే హెడ్మాస్టార్లు, పాఠశాల యాజమాన్య కమిటీలు, దాతలు, పూర్వవిద్యర్థులు స్వచంద సంస్థలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే లక్ష్యంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం రాష్ట్రమంతా ఒకే రోజున పండుగ వాతావ >>2

## విద్యార్థుల భవితకు
# సమష్టి బాధ్యత

### కడపలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**కడప కార్పొరేషన్ డిసెంబరు 7 ప్రభాతవార్త:** రాయలేలిన సీమ రతనాల సీమ రాయలసీమ చదువుల తల్లి సరస్వతీ దేవికి నిలయమని, అందుకే రాయలసీమ ప్రాంతంలో గ్రంధాలయాలు ఎక్కువగా ఉన్నాయని, కవులు కళాకారులకు ఈ సీమలో ఉన్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. కవయిత్రి మొల్ల, సహజ కవి వేమన, పద కవితా పితామహులు అన్నమాచార్యులు, కాలజ్ఞానం రచించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వంటి వారు ఎందరో మహానుభావులు వెలిశారన్నారు. వీరందరితో పాటుగా ఉపాధ్యాయులునూ, తల్లిదండ్రులునూ, దేశానికి రక్షణగా ఉన్న సైనికులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించి దేశ ఖ్యాతిని పెంపొందించే విధంగా ప్రతి విద్యార్థి, విద్యార్థిని తయారు కావాలని ఆకాంక్షించారు. కడప జిల్లాలో ఒక్క రోజు పర్యటనలో భాగంగా కడప నగరపాలక ఉన్నత పాఠశాల (మెయిన్స్)లో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి శనివారం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుండి కడప విమానాశ్రయానికి ఉదయం 11.00 గం.లకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేరుకున్నారు. కడప ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆర్.మాధవి రెడ్డి, కమలాపురం, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేలు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, నంద్యాల వరదరాజుల రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర పీఆర్ ఆర్డీ కమీషనర్ కృష్ణ తేజ, జిల్లా ఇంచార్జి ఎస్పీ వి.విద్యా సాగర్ నాయుడు, జెసి అదితిసింగ్‌లు మంత్రి పవన్ కల్యాణ్‌కు స్వాగతం పలుకారు. రోడ్డు మార్గాన మున్సిపల్ మెయిన్ స్కూల్‌కు చేరుకున్నారు. క్లాస్ రూమ్‌లో పిల్లలతో ముచ్చటించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ సభలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ... రాయల సీమ అంటేనే చదువుల నేల అని.. ఇలాంటి ప్రాంతానికి రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. రాయలసీమకు నేను వచ్చా రాయలసీమ జిల్లాలు అత్యధికంగా లైబ్రరీలు ఉన్న ప్రాంతాలని...ఈ జిల్లాలో పుస్తక నిధి అధికంగా ఉండడంతో ఇక్కడి ప్రజల్లో విజ్ఞాన సంపద కూడా అధికంగానే వుంటుందనే భావనను వ్యక్తం చేశారు. ఎందరో విద్యావేత్తలు, కవులు, సాహితీవేత్తలకు పుట్టినిల్లు కడప అని కొనియాడారు. రాయలసీమ అంటే అభివృద్ధికి వెనకబాటు కాదని.. అవకాశాలను అందించే వనరుల నిధి అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని.. విద్యార్థుల భద్రతకు పాఠశాల ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రుల బాధ్యత చాలాఅవసరం అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం మౌలిక వసతులే కాకుండా.. విద్యార్థులకు విలువలతోకూడిన విద్యను, సత్ప్రవర్తననునేర్పించే ప్రధాన ఉద్దేశ్యంతో >>2


శనివారం కడపలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## అమరావతి నిర్మాణాలకు
# బడా సంస్థల పోటీ

**విజయవాడ డిసెంబరు 7ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం ముందుకు సంసిద్ధమవుతుంది,. ఈనెల 15 నుంచి పనులు ప్రారంభమయ్యేలాప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. సిఆర్డీఏ (క్రడా) సమావేశంలోను కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ప్రభుత్వహయాంలో నిలిచిపోయిన పనులకు సంబంధించిన ఒప్పందాలను రద్దు చేసికొత్తగా టెండర్లు పిలిపి పనులు ప్రారంభించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. అమరావతి ప్రాంతంలో మధ్యతరగతి ఎగువ మధ్యతరగతి ప్రజల నివాసానికి అనుగుణంగా చేపట్టిన హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టును నాగార్జున కనస్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. సీనియర్ ఐఎఎస్ అధికారుల బంగ్లాలను పూర్తి చేసే బాధ్యతను కెఎంవి సంస్థకు, ఇతర అఖిల భారత సర్వీసు అధికారుల అపార్ట్‌మెంట్లు, గెజిటెడ్ అధికారుల నివాసాలను పూర్తి చేసే >>2




## తమిళనాడు, ఏపిలో
# భారీ వర్షాలు!
### వాతావరణశాఖ హెచ్చరిక

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంపై మరోసారి తీవ్రస్థాయిలో వర్షాలు ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈనెల 11, 12 తేదీల్లో తమిళనాడులో, 12న దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అల్పపీడనం వాయుగుండంగా మరే అవకాశం ఉందని, అల్పపీడనం ఏర్పడిన తరువాత దానిపై స్పష్టత వస్తుందని, ఒకవేళ అలప్పీడనం వాయుగుండంగా మారితే ఏపీలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. బంగాళాఖాతంలో వరుసగా ఏర్పడుతున్న వాయుగుండాల కారణంగా గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు నెలల క్రితం భారీ వర్షాల కారణంగా ఎపిలోని లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత నెలలోనూ భారీవర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలతోపాటు.. రైతుల తీవ్రంగా నష్టపోతున్నారు. పంటలు చేతికొచ్చే సమయంలో కురిసిన వర్షాలతో రైతులకు భారీగా నష్టం వాటిల్లుతుంది. తాజాగా మరోసారి బంగాళా ఖాతంలో వాయుగుండం ఏర్పడే అవకాశం ఉండటం, ఎపిలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉండటంతో ప్రజలు హడలిపోతున్నారు. ఎపి, తమిళనాడు రాష్ట్రాల్లో గత వారంరోజుల క్రితం >>2

## టిటిడి 'కల్తీ' నెయ్యి కేసులో
# సిబిఐ నివేదిక సిద్ధం!

### ఈ వారంలో కీలక వ్యక్తుల విచారణ?

**తిరుమల,డిసెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల వెంకన్న లడ్డూల తయారీలో కల్తీనెయ్యి పాపానికి కారకులను గుర్తించిన సిబిఐ సిట్ అధికారులు చర్యలకు సిద్ధమవుతోంది. గత వారంలో సిబిఐ సిట్ అధికారులు అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తుచేపట్టి నివేదికలు సిద్ధం చేశారు. ఈ నివేదికలను సిబిఐ చీఫ్‌కు అందజేసినట్లు సమాచారం. ఇప్పుడు చీఫ్ తీసుకునే నిర్ణయం బట్టి తదుపరి సిట్ ముందుకు అడుగు లేయనుందనేది తెలుస్తోంది. కల్తీనెయ్యి పాపంలో దోషులెవరనేది తేల్చేపనిలో రెండు వారాల క్రిందట ఢిల్లీనుండి, విశాఖపట్నం నుండి వచ్చిన నలుగురు డిఎస్పీ స్థాయి అధికారులు, తిరుపతిలో జిల్లా అదనపు ఎస్పీతో కలసి అలిపిరి భూదేవి కాంప్లెక్స్ లోని కార్యాలయం కేంద్రంగా సిట్ బృందం నిమగ్నమై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించిన విషయం విదితమే. లడ్డూల తయారీలో వినియోగిస్తున్న ఆవునెయ్యిలో పందికొవ్వు, గొడ్డుకొవ్వునూనెలతో బాటు శాఖాహార పదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు పాత్రపై నివేదికలు తయారుచేశారు.
పవిత్రమైన లడ్డూలను కలుషితంచేసిన పాపంలో రానున్న రోజుల్లో ఎవరిని విచారణ చేయనున్నారనేది ఇప్పుడు ఆసక్తికర చర్చగా మారింది. ఈ కేసులో క్లైమాక్స్‌లో శిక్ష ఎవరికి పడనుందనేది త్వరలోనే తేలిపోనుంది. నాణ్యమైన నెయ్యి కొనుగోలుకు సంబంధించి నలుగురు డైరీ నిపుణులతో గత మూడునెలల క్రిందటే టిటిడి అధికారులు ఓ కమిటీ ఏర్పాటుచేసిన టిటిడి, ఎన్‌డిఆర్ఎ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ సురేంద్రనాథ్, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, ఆచార్య స్వర్ణలత, బెంగుళూరుకు చెందిన >>2

## ఛాన్స్ వస్తే చేసి చూపిస్తా.. 5లో
### ఇండియా కూటమికి నేతృత్వంపై మమత



శనివారం బాపట్లలో విద్యార్థులు, తల్లిదండ్రులతో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ల సహపంక్తి భోజనం

# టీచర్ పోస్టుల భర్తీ

>> రణంలో నిర్వహించుకుంటున్నామన్నారు.

**కూటమి ప్రభుత్వానికి రంగుల పిచ్చిలేదు:**

చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వానికి రంగులు, ఫోటోల పిచ్చిలేదన్నారు.తను మంత్రి అయిన వెంటనే ఫోటోలు,రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేశానన్నారు.స్కూల్స్‌లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదు అని నిర్ణయం తీసుకున్నారు.రాజకీయ కార్యక్రమాలకు పిల్లల్ని తీసుకొని వెళ్లకూడదు అని స్ట్రిక్ట్‌గా చెప్పానన్నారు.విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను సంస్కృతిని గుర్తుచేసేలావిద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వపథకాలకు పెట్టి వాటిన సమర్ధవంతంగా ముందుకు తీసుకెళుతుందన్నారు.1నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్ధులకు రూ.944కోట్లతో ఉచితంగా సర్వేపల్లి రాధకృష్ణన్ విద్యార్ధి మిత్ర స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశామన్నారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం క్రింద లక్షలాది మంది విద్యార్ధులకు రుచికరమైన నాణ్యమైన ఆయా ప్రాంతాల ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.

**బోధనేతర పనిభారాన్ని తొలగించాం:**

ఉపాధ్యాయులు చదువు మాత్రమే చెపాలని,మరుగుదొడ్లు,భోజనం ఫోటోలు తీయడం వారి బాధ్యత కాదని దీనిపై ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు.రాష్ట్రంలో టీచర్లు చదువు మాత్రమే చెప్పాలన్నారు.ఇతర పనులు పనికి మాలిన యాప్స్ తొలగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.ఆంధ్రమోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందిస్తున్నామన్నారు.పిల్లలను పిడుగులను తయారు చేసే బాధ్యత నాది,కేజి టూ పిజీ కరికులం మారుస్తున్నామన్నారు.చదువుతోపాటు నైతిక విలువలు చాలా ముఖ్యమన్నారు.

# ప్రభుత్వ స్కూళ్లు

>> లల్లో విద్యార్ధులకు హెల్త్‌కార్డులు, ప్రోగ్రెస్ కార్డులతో పాటు విద్యార్ధుల అటెండెన్స్ సమాచారాన్ని ఫోన్ల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేస్తామన్నారు.తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిరంతరం పిల్లలను గమనిస్తూ ఉండాలి,తల్లిదండ్రులు పిల్లల చదువును పర్యవేక్షించాలి. మీ పనుల్లో మీరు ఉండి పిల్లల చదువును నిర్లక్ష్యం చేయొద్దు,పిల్లలు సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులే చూసుకోవాలి.అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.తెలియని వ్యక్తులకు సెల్ ఫోన్ల్‌లో ద్వారా సందేశాలు పంపడం ఫోన్లోలో అశ్లీల దృశ్యాలు చూడడం ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.సాంకేతికతను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు.

**డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాల నుంచే ప్రారంభం కావాలి:**

గంజాయిని కొంతమంది ఇంట్లోనే సాగు చేస్తున్నారు.పెరట్లో కూరగాయ మొక్కల్లా పండిస్తున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్,గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు.గంజాయి వినియోగాన్ని పూర్తిగా నియంత్రిస్తామన్నారు. మానవ సంబంధాలను నాశనం చేసే డ్రగ్స్ అనే మాట రాష్ట్రంలో వినబడకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

**దేశ గొప్ప సంపద కుటుంబ వ్యవస్థ:**

కుటుంబ వ్యవస్థ మన దేశానికి లభించిన అద్భుతమైన సంపద,జపాన్,అమెరికాలాంటి దేశాలలో ఇంటర్మీడియట్ అయిపోయిన తర్వాత పిల్లలు సంపాదించుకోనే చదువుకోవాలి, పిల్లలు బాగా చదువుకుని వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి చేరుకోవాలి.మాతృదేవోభవ పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని పెద్దలను మనం గౌరవిస్తామన్నారు.విద్యార్ధులు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.విద్యార్ధులు ఆటపాటలతో పాటు ఆనందంగా చదువుకోవాలన్నారు.విద్యార్ధులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనడం ద్వారా మానసిక దృఢత్వం, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు.గతంలో డిఎస్సీ నిర్వహించి 1.50లక్షల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.ఏటా డిఎస్సీ నిర్వహిస్తామని వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి భవనాలను పూర్తి చేస్తామన్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ లైబ్రరీలు,డిజిటల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు.వచ్చే ఏడాది జూనల్‌లో ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికే అన్ని పనులు పూర్తిచేస్తామన్నారు.

**విద్యార్ధులతో ముఖ్యమంత్రి ముఖాముఖి:**

బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు.క్లాస్ రూమ్‌లను సందర్శించి విద్యార్ధులతో ముచ్చటించారు. విద్యార్ధులు కష్టపడి చదువుకోవాలని చదువుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుందని సూచించారు.అనంతరం విద్యార్ధులతో కలిసి ముఖ్యమంత్రి భోజనం చేశారు.



శనివారం కడపలో నిర్వహించిన విద్యార్థులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో బాలికలతో కలిసి భోజనం చేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# భవితకు సమష్టి బాధ్యత

>> రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అందుకోసం పాఠశాల నిర్వహణ కమిటీలను పటిష్ఠంగా నిర్వహిస్తూ.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతోందన్నారు. పేరెంట్స్ కమిటీలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఇఒలు సమన్వయంతో పనిచేసి ఆదర్శవంతంగా ముందుకెళ్లాలన్నారు. పాఠశాలలకు సంబంధించి ఏ అభివృద్ధి కార్యక్రమం అయినా పేరెంట్స్ కమిటీల ద్వారా నిర్వహించడం జరుగుతోందని.ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ పాఠశాలల ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రధానంగా ఉపాధ్యాయుల మీదే ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచి అక్కడ విద్యార్థులకు కావలసిన అన్ని సదుపాయాల్లో ఆయా పాఠశాలను ఆధునిక దేవాలయాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉందన్నారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ స్కూలు కిచెన్‌కు సంబంధించి అభివృద్ధి పనుల కోసం నిధులను తన సొంత ట్రస్ట్ నుంచి అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే.. మున్సిపల్ హైస్కూలులో ఎలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు జరిగినా అందుకు బహుమతులు, జ్ఞాపికలు తదితర ఖర్చును కూడా తానే స్వయంగా భరిస్తానన్నారు. దూరంగా ఉండే పాఠశాలలకు ప్రత్యేకంగా విద్యార్థుల కోసం బస్సు సదుపాయాన్ని కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. కొంతమంది ప్రభుత్వ కార్యాలయాలను తమ సొంత ఆఫీసులుగా వాడుతున్నారని సమాచారం అందిందన్నారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలు, భవనాలు, ఆస్తులను ప్రయివేటు అవసరాల కోసం దుర్వినియోగం చేస్తే సహించేది లేదని, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఆడ బిడ్డలకు అన్యాయం జరుగుతున్నా, అమాయకులను మోసం చేస్తున్నా..నిర్భయంగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువస్తే న్యాయం చేస్తామన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని ఉపముఖ్యమంత్రి తిన్నారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కెఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, డిఈఓ మీనాక్షి, ఎంఇఓ నారాయణ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సూర్యనారాయణ, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ శైలజ, ప్రధానోపాధ్యాయులు నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎపి జ్యుడీషియల్ ప్రివ్యూ చట్టం రద్దు

## నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో జ్యుడీషియల్ ప్రివ్యూ చట్టంను ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. టెండర్ల విధానంలో పారదర్శకత ఉండాలంటూ వైఎస్ జగన్ ప్రభుత్వం 2019లో ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (జ్యుడీషియల్ ప్రివ్యూ పారదర్శకత) చట్టాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తిని జ్యుడీషియల్ ప్రివ్యూ జడ్జిగా నాడు ప్రభుత్వం నియమించింది.

వంద కోట్లు, అంతకంటే ఎక్కువ వ్యయం ఉన్న పనుల టెండర్ ముసాయిదా షెడ్యూల్‌ను ముందుగా జ్యుడీషియల్ ప్రివ్యూ న్యాయమూర్తి పరిశీలించాలని నాడు జగన్ సర్కార్ నిర్ణయించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జ్యుడీషియల్ ప్రివ్యూతో ఎలాంటి ప్రయోజనం లేదని రాష్ట్ర కేబినెట్ అభిప్రాయపడింది. టెండర్ల జారీలో కేంద్ర మార్గదర్శకాలు, విజిలెన్స్ కమిషన్ నిబంధనలు పాటిస్తున్నందున ఈ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు చేసిన ప్రతిపాదనలకు గవర్నర్ ఆమోదముద్ర వేయడంతో నోటిఫికేషన్ జారీ అయింది.

# బడా సంస్థల పోటీ

>> టెండర్‌ను ఎన్‌సిసి దక్కించుకుంది. నాన్‌గెజిటెడ్ అధికారుల ఆవాసాలను పూర్తి చేసే పనుల టెండర్ ఎల్అండ్‌టీకి వచ్చింది. మరోవైపు జడ్జిలు, మంత్రులు బంగ్లాల నిర్మాణాల ప్రాజెక్టు టెండర్ బిఎస్ఆర్ ఇన్‌ఫ్రాకు వచ్చింది. ఈ భవనాల నిర్మాణానికి అయ్యే వ్యయం రూ.1872 కోట్లుగా సిఆర్డీఏ తేల్చింది. దశలవారీగా భవన నిర్మాణాల పనుల్ని ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని నిర్ణయించారు. డిసెంబర్ 15 నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల, అఖిల భారత సర్వీసు అధికారులు, ఎన్జీవో హౌసింగ్, మంత్రులు జడ్జిల నివాస బంగ్లాల నిర్మాణ పనులు పునఃప్రారంభం కానున్నాయి. శాసనసభ్యులు, ఐఎఎస్‌ల కార్వర్టర్లను పూర్తిచేసేందుకు 6 నెలలు గడువు విధించారు. గెజిటెడ్ అధికారులు, న్యాయమూర్తులు, మంత్రులు బంగ్లాల నిర్మాణాలను 9 నెలల్లో పూర్తి చేయనున్నారు. వచ్చే ఏడాది జూన్- జూలై మధ్యలో కొన్ని భవనాలను పూర్తి చేసి,ఆయా కేటగిరిల వారిగా అప్పగించాలన్నది ప్రభుత్వ నిర్ణయం.

# తమిళనాడు, ఎపిలో భారీ వర్షాలు!

>> వరకు ఫెంగాల్ తుపాను కారణంగా భారీ వర్షాలు కురిశాయి. తుపాను కారణంగా దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాల నుంచి తేరుకోక ముందే మళ్లీ బంగాళాఖాతంలో వాయుగండం కారణంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలు హడలిపోతున్నారు.వాతావరణ శాఖ పేర్కొన్న వివరాల ప్రకారం.. హిందూ మహాసముద్రం, దానికి ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో శనివారం నాటికి దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ ఈనెల 12 నాటికి శ్రీలంక, తమిళనాడు తీరాలకు చేరువవుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# మార్చి 1వ తేది నుంచి ఇంటర్ పరీక్షలు !

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షను మార్చిలో నిర్వహించే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.ఇందుకు అవసరమైన కార్యచరణను రూపొందించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. సంబంధిత అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు.మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ తేదీల్లో ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం పరీక్షలు నిర్వహించాలని తమ ప్రతిపాదనల్లో పేర్కొన్నారు.మార్చి 10 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహించాలని నిర్ణయించారు. ఇక మానవ విలువలు, నైతికత పరీక్ష ఫిబ్రవరి 1, 3వ తేదీల్లో నిర్వహించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిన వెంటనే ఇంటర్ ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల కానుంది.

# సిబిఐ నివేదిక సిద్ధం!

>> డాక్టర్ మహదేవన్ అభిప్రాయాలు తీసుకున్నారు. నెయ్యిరుచిని పొందడానికి వెన్నను 120డిగ్రీల సెంటిగ్రేడ్‌లో 2-5నిమిషాలు వేడిచేస్తే నాణ్యత తెలిసిపోతుందని చెబుతున్నా అందుకు తగ్గట్లు టిటిడిలో ఎందుకు చర్యలు తీసుకోలేదనేది సిట్ ఆరా తీశారు. అన్ని ఆధారాలు , వివరాలు సేకరించిన సిట్ సిబిఐ చీఫ్‌కు సమర్పించారు. మరీ రానున్న రోజుల్లో ఇంకా ఎవరివైపు ఈ దర్యాప్తు సాగనుందనేది ఉత్కంఠగా మారింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 750594
2nd Prize Rs.7000/- 66443
3rd Prize Rs.3500/-
19266 33054 46108 56347 61168
61270 62330 69299 85017 99666
4th Prize Rs.200/-
0014 0621 0664 0962 2201
3154 7059 7503 8031 9774
5th Prize Rs.100/-
0631 0799 1838 2529 3546
3716 5315 6434 7299 8830
6th Prize Rs.50/-
0136 2153 3505 5742 7125 8414
0362 2214 3714 5839 7202 8470
0547 2271 3722 5848 7206 8648
0578 2303 3771 5885 7430 8658
0676 2379 3822 5926 7690 8794
0722 2397 3843 6215 7821 8804
0950 2406 4077 6295 7837 9043
1208 2488 4187 6341 7925 9151
1211 2569 4332 6418 7960 9370
1243 2753 4465 6654 7994 9374
1376 2789 4804 6715 8024 9411
1688 2851 4864 6731 8097 9543
1699 2885 5096 6751 8141 9773
1709 3005 5305 6837 8207 9862
1779 3090 5502 6928 8254 9933
1785 3305 5712 6954 8327
1911 3452 5713 7103 8350

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 014596
2nd Prize Rs.7000/- 35323
3rd Prize Rs.3500/-
06838 32691 34478 55205 55280
73051 76211 77810 85949 95340
4th Prize Rs.200/-
0377 1068 5214 5640 5930
6923 7136 7488 7618 8252
5th Prize Rs.100/-
2199 2343 2515 3285 4421
6644 7293 8779 9236 9858
6th Prize Rs.50/-
0047 1709 3086 4484 6307 8438
0083 1745 3136 4521 6514 8589
0118 1780 3148 4528 6664 8598
0253 1803 3173 4735 6665 8722
0490 1837 3197 4786 6728 8915
0540 1873 3518 4794 6800 9029
0593 1931 3580 4803 6984 9086
0646 1935 3647 5433 7097 9091
0768 1950 3873 5434 7124 9312
0836 1962 3919 5448 7311 9343
1067 1996 3925 5455 7638 9660
1276 2238 3987 5547 7651 9801
1413 2276 3988 5631 7704 9875
1474 2315 4175 5707 7830 9889
1571 2656 4343 5957 7919 9948
1666 2833 4405 6066 8173
1675 2913 4479 6071 8222

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 575024
2nd Prize Rs.7000/- 71728
3rd Prize Rs.3500/-
06579 10266 25923 29587 51189
54262 60912 61624 83680 92570
4th Prize Rs.200/-
2506 3475 3603 4009 5878
6138 6766 7669 8375 8878
5th Prize Rs.100/-
1320 2171 3208 3747 4104
4712 4831 6170 7528 8065
6th Prize Rs.50/-
0243 1691 2860 4485 5912 7964
0245 1736 2877 4590 5955 7989
0389 1745 2888 4679 6006 8025
0412 1910 2915 4816 6074 8051
0421 1927 3134 4986 6202 8199
0457 1976 3158 4996 6271 8217
0692 2017 3454 5036 6353 8534
0784 2091 3482 5070 6986 8724
0827 2112 3860 5205 7221 8766
0921 2123 3903 5304 7260 8791
0948 2141 3965 5451 7299 8857
0972 2146 3985 5466 7499 8937
1011 2308 4150 5611 7502 9112
1329 2493 4183 5670 7525 9458
1441 2619 4203 5743 7653 9653
1585 2840 4347 5758 7887
1651 2855 4367 5896 7949

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 543424
2nd Prize Rs.7000/- 56189
3rd Prize Rs.3500/-
06009 20768 28246 36604 40557
50938 51307 51871 71358 94306
4th Prize Rs.200/-
0261 1756 3653 6048 6338
6464 7255 7726 8043 8772
5th Prize Rs.100/-
0690 0796 3150 3414 3896
4032 4105 7797 8967 9005
6th Prize Rs.50/-
0066 2522 4083 5567 7292 8919
0367 2567 4193 5789 7460 8977
0462 2595 4270 5827 7479 8994
0612 2621 4292 5972 7594 9090
0735 2760 4650 6027 7755 9098
0760 2835 4654 6109 7855 9322
0915 2935 4661 6270 8011 9390
1211 3023 4818 6610 8141 9406
1215 3098 4832 6612 8365 9447
1244 3113 4851 6622 8375 9581
1319 3229 4874 6645 8405 9595
1479 3312 4902 6658 8468 9689
1582 3389 5108 6785 8571 9759
1731 3547 5190 6885 8594 9885
1915 3853 5279 7036 8624 9895
2200 3869 5367 7056 8797
2371 4037 5389 7120 8874

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 924422
2nd Prize Rs.7000/- 84740
3rd Prize Rs.3500/-
07417 12182 41332 50462 52821
64011 71488 77903 81034 84725
4th Prize Rs.200/-
0941 1443 1856 2442 5004
5823 6429 7771 8842 9548
5th Prize Rs.100/-
1383 2371 2451 5095 5199
7030 7047 7849 8626 9700
6th Prize Rs.50/-
0124 1787 3612 4706 5910 7774
0147 2032 3620 5119 5964 7899
0242 2147 3632 5164 6179 7967
0454 2159 3639 5167 6509 8123
0568 2326 3756 5339 6515 8453
0678 2376 3772 5356 6567 8931
0787 2450 3946 5389 6892 8969
0893 2510 4041 5526 6897 9268
1027 2629 4209 5542 6916 9284
1049 2703 4396 5572 7031 9498
1061 2749 4454 5582 7091 9559
1322 2758 4460 5603 7111 9652
1338 2903 4462 5634 7166 9657
1345 3220 4544 5652 7368 9849
1356 3229 4560 5784 7378 9947
1403 3252 4660 5791 7397
1600 3361 4671 5804 7420

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 235169
2nd Prize Rs.7000/- 47317
3rd Prize Rs.3500/-
01816 32912 63242 66006 67748
68132 80893 95113 96933 97435
4th Prize Rs.200/-
1767 2177 3440 3801 4534
4738 5199 5360 5506 5593
5th Prize Rs.100/-
1212 3667 3790 4940 6009
6016 6083 6612 9075 9359
6th Prize Rs.50/-
0044 2025 3952 5227 6910 8907
0065 2066 4010 5291 7175 8929
0151 2295 4027 5374 7274 8956
0189 2345 4376 5400 7323 9171
0260 2392 4377 5408 7338 9243
0294 2622 4418 5422 7501 9298
0418 2636 4523 5459 7543 9347
0456 2691 4688 5766 7647 9371
0655 2764 4689 5801 7665 9401
0947 2834 4758 5871 7876 9427
1055 2948 4771 5880 7973 9798
1257 3143 4778 6353 8089 9799
1321 3420 4817 6497 8102 9809
1441 3517 4909 6541 8516 9986
1612 3644 5041 6645 8597 9998
1834 3660 5128 6680 8624
1933 3877 5146 6816 8774

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 196596
2nd Prize Rs.7000/- 01848
3rd Prize Rs.3500/-
00481 09477 18195 19464 28956
38243 41191 55396 77113 85039
4th Prize Rs.200/-
0159 0691 3561 3592 4555
5068 6620 6973 9231 9762
5th Prize Rs.100/-
1521 1905 2381 2985 3770
6862 7059 7079 7710 9427
6th Prize Rs.50/-
0050 1968 3802 5508 6996 8313
0093 1980 3847 5539 7032 8728
0250 2014 3874 5580 7104 8950
0271 2016 4100 5597 7110 9091
0325 2391 4329 5791 7153 9118
0438 2497 4340 5811 7283 9128
0454 2721 4365 5847 7315 9142
0717 2739 4392 5872 7439 9278
0753 2879 4423 6043 7490 9287
0793 3258 4484 6058 7652 9329
0842 3492 4970 6363 7657 9407
1009 3509 5012 6387 7777 9463
1336 3600 5051 6458 7791 9574
1367 3609 5092 6759 7800 9668
1408 3663 5192 6853 7893 9689
1547 3718 5289 6934 7978
1631 3721 5367 6995 8116

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 757338
2nd Prize Rs.7000/- 10303
3rd Prize Rs.3500/-
03062 18224 25151 36618 42553
48882 60954 84854 91119 95542
4th Prize Rs.200/-
1619 3415 4288 4985 5236
6160 6564 7077 7489 8561
5th Prize Rs.100/-
0019 0727 1905 2560 5070
5649 5721 6398 8493 8707
6th Prize Rs.50/-
0191 2312 4213 5634 6664 8294
0294 2343 4227 5676 6710 8372
0346 2763 4285 5752 6716 8439
0513 2893 4477 5785 6845 8712
0554 2899 4495 5824 6928 8754
0807 2923 4509 5943 6954 8779
0829 3128 4781 6082 6990 8935
0932 3521 4896 6100 7167 8995
0996 3541 5004 6114 7168 9111
1129 3827 5056 6123 7262 9192
1144 3925 5071 6129 7327 9304
1382 3946 5084 6152 7337 9552
1385 3949 5107 6202 7575 9730
1475 3982 5161 6466 7645 9763
1779 3999 5378 6495 7769 9998
1802 4072 5505 6501 8059
2270 4207 5516 6553 8236

ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 637320
2nd Prize Rs.7000/- 91339
3rd Prize Rs.3500/-
19809 30214 31876 40112 52733
66363 71786 82156 90729 92820
4th Prize Rs.200/-
0400 0503 0820 1426 2370
6627 7486 7641 8535 9681
5th Prize Rs.100/-
0614 1679 1999 3160 3454
4267 4685 5206 7144 8719
6th Prize Rs.50/-
0003 1050 3034 5026 6647 7994
0039 1170 3066 5032 6735 8403
0059 1228 3406 5054 6808 8902
0182 1368 3512 5120 6853 8948
0203 1456 3535 5234 6881 8971
0213 1707 3873 5278 6900 8996
0234 1846 3884 5470 6957 9046
0370 2199 3898 5498 7159 9305
0422 2242 4102 5537 7237 9336
0529 2460 4219 5558 7238 9348
0577 2596 4325 5712 7248 9470
0662 2605 4336 5764 7519 9491
0679 2715 4368 5935 7616 9628
0687 2719 4502 6133 7691 9824
0739 2789 4606 6260 7746 9859
0799 2804 4692 6261 7841
0900 2929 4883 6588 7865

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 483314
2nd Prize Rs.7000/- 76169
3rd Prize Rs.3500/-
04509 19325 24516 28212 43326
53174 53936 66340 77511 79751
4th Prize Rs.200/-
0922 2406 4630 5522 5608
6399 6429 8140 8160 9473
5th Prize Rs.100/-
0272 0532 5367 6393 7717
8248 8684 9037 9360 9787
6th Prize Rs.50/-
0068 1621 3948 5429 6971 8545
0097 1768 3949 5527 7003 8639
0324 1880 3957 5589 7019 8744
0365 1954 4135 5636 7185 8848
0458 2003 4144 5829 7345 8902
0740 2182 4357 5831 7508 9040
0897 2264 4529 6042 7523 9145
0941 2289 4607 6082 7561 9193
0978 2295 4651 6108 7662 9322
1033 2335 4866 6200 7730 9357
1185 2419 4973 6347 7955 9435
1264 2786 5137 6420 7995 9555
1443 2789 5229 6464 8133 9708
1445 2955 5258 6474 8201 9826
1490 3004 5262 6824 8314 9969
1526 3525 5321 6830 8317
1603 3598 5350 6901 8450

SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 396208
2nd Prize Rs.7000/- 96837
3rd Prize Rs.3500/-
17532 28447 39748 41540 52277
52954 63276 63788 74396 85383
4th Prize Rs.200/-
0651 1914 1935 4130 4774
5200 5364 5719 8072 8449
5th Prize Rs.100/-
0031 1419 2330 2968 3055
7047 7676 7854 8971 9489
6th Prize Rs.50/-
0051 1672 4040 5441 7312 8813
0478 1891 4092 5690 7342 8948
0701 1943 4268 5791 7568 8951
0794 1976 4288 5796 7704 8994
0857 1977 4421 5842 7726 9042
0862 2057 4426 5927 7792 9119
0863 2085 4577 5973 7800 9197
0916 2090 4608 5987 7851 9274
0991 2413 4623 6001 7869 9475
1047 2480 4645 6004 7890 9655
1098 2918 4647 6267 8064 9730
1101 2925 4650 6439 8103 9785
1182 3223 5262 6615 8129 9904
1211 3473 5297 6765 8266 9990
1353 3516 5312 6915 8321 9995
1548 3856 5315 6931 8465
1645 3868 5341 7203 8740

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 795179
2nd Prize Rs.7000/- 73176
3rd Prize Rs.3500/-
16667 27352 38246 38758 49758
51630 72371 73926 84302 95568
4th Prize Rs.200/-
1532 3684 4731 5760 6885
7170 7762 8331 9002 9523
5th Prize Rs.100/-
0182 1048 1295 1668 5024
5059 6103 6286 6311 8089
6th Prize Rs.50/-
0003 1580 3269 4667 6575 8680
0084 1765 3339 4792 6769 8776
0322 1920 3384 4831 6926 8779
0505 1935 3560 4871 7140 8943
0544 1956 3569 4883 7312 8956
0600 1993 3793 4977 7401 9355
0633 2038 3798 5185 7417 9434
0707 2062 3917 5193 7483 9482
0758 2335 3919 5331 7596 9546
0781 2436 3956 5348 7955 9585
1060 2553 4016 5377 8010 9649
1208 2559 4133 5690 8130 9746
1257 2593 4184 5746 8241 9805
1319 2641 4309 6070 8399 9930
1356 2665 4612 6342 8474 9947
1427 2671 4635 6439 8497
1552 2778 4655 6485 8501

# మూడోవిడత 'నామినేటెడ్'

# కసరత్తు షురూ

## ప్రజలనుంచి ఫీడ్‌బ్యాక్‌తోనే నియామకాలు

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టిడిపి ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పెద్దలు మరోసారి నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు మొదలు పెట్టారు. సిఎం చంద్రబాబు ఈ పోస్టుల భర్తీపై ఎన్డీఏ కూటమిలోని జనసేన,భారతీయ జనతాపార్టీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. మరో 15 రోజులో ఈ పోస్టులు భర్తీ చేయాలనే సంకల్పంతో సిఎం చంద్రబాబు ఎన్డీఏ పక్షనాయకులతో సంప్రదింపులు సాగిస్తున్నారు.ఇప్పటికే రెండు విడతల్లో నామినేటెడ్ పోస్టులు ప్రభుత్వం పూర్తిచేసింది. ఈ రెండుసందర్భాల్లోను నామినేటెడ్‌పోస్టుల ఎంపిక సందర్భంలో చంద్రబాబు టిడిపి ప్రజాప్రతినిధులు,కీలకనాయకులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకున్నారు.అదే సమయంలో జనసేన పార్టీ, భారతీయ జనతాపార్టీల నేతలు తమ ప్రజాప్రతినిధులతో సమావేశమై ఎవ్వరికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలనే అంశంపై నిర్ణయానికి వచ్చారు.తరువాత ఎన్డీఏ కూటమి సమావేశంలో నామినేటెడ్ పోస్టులు ఎవ్వరికి ఇవ్వాలనే అంశంపై అంతా ఏకగ్రీవ అభిప్రాయానికి వచ్చారు. తొలి జాబితాలో 21 మంది, సెకండ్ లిస్ట్‌లో 59 మందితో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేశారు. అయితే ఆ రెండుసార్లుకూడా..కొందరికి అవకాశం దక్కలేదు. ఎన్నికల సమయంలో సీట్లు వదులుకుని..పార్టీ కోసం త్యాగం చేసినవారిలో చాలామంది నామినేటెడ్ పోస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు.మూడో విడత నామినేటెడ్ పోస్టుల జాబితాపై సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్..చర్చించినట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి.

గత రెండు జాబితాల్లో జనసేన, బిజెపిల కంటే..టిడిపి నేతలకే ఎక్కువగా పదవులు దక్కాయి. అయితే టిడిపి నుంచి ఇంకా న్యాయం జరగలేదంటూ..మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, నాగుల్ మీరా సహా..దేవినేని ఉమా, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటివారు అసంతృప్తిలో ఉన్నారట. వీరికితోడు నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కూడా..నామినేటెడ్ పోస్ట్ కోసం వెయిట్ చేస్తున్నారు. ఇక అనంతపురం జిల్లాకు చెందిన యామినీ బాల కుటుంబం కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.దాదాపుగా ఇంకా 60 కార్పొరేషన్ల పదవులను భర్తీ చేయాల్సి ఉంది. ఈసారి భర్తీ చేసే పోస్టుల్లో తెలుగు యువతలో కీలకంగా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మం చౌదరి పేరు ప్రధానంగా వినిపిస్తుంది. అలాగే గన్ని ఆంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, కనపర్తి శ్రీనివాసరావు, సాహెబ్, మాల్యాద్రి, దారపునేని నరేంద్ర, ఏవీ సుబ్బారెడ్డి, ప్రభాకర్ చౌదరి, సుగుణమ్మ, పరుచూరి కృష్ణ, బండారు హనుమంతరావు, గంటాగౌతమ్, పెందుర్తి వెంకటేశ్, నల్లపాటి రాము, చిరుమామిళ్ల మధు, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు పదవులు ఆశిస్తున్నారు. జనసేన నుంచి కూడా అమ్మిశెట్టి వాసు, రాయపాటి అరుణ, రామకృష్ణ, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నుంచి పాతూరు నాగ భూషణం, అన్నం సతీష్, బాజీ, కోలా ఆనంద్ నామినేటెడ్ పోస్టుల రేసులో ఉన్నారు.గుంటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కళ్లుకాయలు కాచేలా పదవి కోసం చూస్తున్నారు. ఈయన గత ఎన్నికల్లో టికెట్‌ను త్యాగం చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత..నామినేటెడ్ పదవి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అదేవిధంగా పిఠాపురం సీటును త్యాగం చేసిన వర్మ కూడా ఈ జాబితాలోనే ఉన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా చాలామంది చంద్రబాబు చల్లటి చూపు కోసం ఎదురు చూస్తున్నారు. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు. ఎమ్మెల్యేలు, మంత్రులకు ఫస్ట్ సెమిస్టర్ ఎగ్జామ్స్ పెడుతున్నారట. మంత్రులు సెల్ఫ్ అసెస్మెంట్ ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారట. దాని ఆధారంగా ఆరు నెలల పాలనపై ఎమ్మెల్యేలు, మంత్రులకు సీఎం ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వనున్నారు.

**పాలనపై ప్రజలు హ్యాపీగా ఉన్నారా? లేదా?**

పవర్ దక్కింది ఎంజాయ్ చేసేందుకు కాదు..పబ్లిక్ సేవ చేసేందుకు. ప్రతీ విషయంలో అలర్ట్‌గా ఉండాలి. తప్పులు ఉంటే మనల్ని మనం సరి చేసుకోవాలని సూచిస్తున్నారట చంద్రబాబు. ప్రభుత్వం ఏర్పడిన తొలి ఆరు నెలల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిందేంటి? ప్రభుత్వ పథకాలు, పాలసీలు ప్రజలకు ఎంతవరకు ఉపయోగకరంగా ఉన్నాయనే దానిపై ఫీడ్‌బ్యాక్ తీసుకోబోతున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ నెల 12వ తేదీతో 6 నెలలు పూర్తి చేసుకుంటోంది. మరి ఈ పాలనపై ప్రజలు హ్యాపీగా ఉన్నారా? జనాల్లో ఎలాంటి అభిప్రాయం ఉంది? ప్రభుత్వ పథకాలపై ఎలాంటి చర్చ జరుగుతోంది? ఎమ్మెల్యేలు, మంత్రుల పని తీరు బాగుందా? లేదా? అనే అంశాలపై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారు. ఇందుకోసం నేరుగా లబ్ధిదారులకే కాల్స్ చేసి ఫీడ్ బ్యాక్..ఈ ఆరు నెలల్లో ఎవరు ఏం చేశారు? ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టారో.. సెల్ఫ్ అసెస్మెంట్ ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారట. ప్రజా ప్రతినిధులు ఇచ్చే వర్క్ షీటే కాకుండా గ్రౌండ్ రియాల్టీపై ప్రజాభిప్రాయం తెలుసుకుంటున్నారు. ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా మార్పులు చేర్పులు చేస్తామంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 08-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
సప్తమి ఉ.9.44
శతభిష సా.4.02
వర్జ్యం : రా.10.08-11.40
దు.సా.4.08-4.53
శుభసమయం : ఉ.6.00-7.00
సా.5.50-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** తరచూ చికాకులు కలిగించే పనులను సానుకూల పరచుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు.

**వృషభం :** క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యత నిస్తారు. నూతన పరిచయాలు మరింత బలపడతాయి.

**మిథునం:** శత్రువర్గంపై విరుచుకు పడతారు. కాలంతో సమానంగా పరుగు పెట్టవలసి వస్తుంది.

**కర్కాటకం:** జీవితాన్ని ఒక కొత్తకోణంలో చూస్తారు. ముక్కు మీద కోపం తంటాలు తెచ్చిపెడుతుంది.

**సింహం:** స్వయం ఉపాధి పథకాలు కామధేనువు వలె ఉపకరిస్తాయి. పిల్లలకు నూతన అవకాశాలుంటాయి.

**కన్య :** అవగాహనా రాహిత్యం వలన కొన్ని సందర్భాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు.

**తుల :** సంతానం కళాసాహిత్యా రంగాలలో రాణించే సూచనలు గోచరిస్తున్నాయి. ఆర్థిక లాభాలు కలుగుతాయి.

**వృశ్చికం:** కొత్త మిత్రుల ద్వారా సహాయ సహకారాలు అందుకుంటారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమవుతాయి. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** ఆస్తి వ్యవహారాలలో ఏర్పడిన వివాదాలు తొలగి ఊరట చెందుతారు. వాహన యోగం కలుగుతుంది.

**కుంభం:** అప్రయత్న కార్యసిద్ధి. దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**మీనం :** కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. విదేశీ వర్యటనా అవకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

8-12Pg3exHMNWJQE.qxd OK:8-12Pg3exHMNWJQE.qxd 1/1/02 6:12 AM Page 1



## రాష్ట్రంలో కొత్తగా 8 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం

**విజయవాడ డిసెంబర్ 07 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలను తీసుకుంది. దేశంలో నూతనంగా 85 కేంద్రీయ విద్యాలయాలు, 28 నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.5872 కోట్లతో 8 ఏళ్ల కాలంలో పాఠశాలలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తెలంగాణలో కొత్తగా 7 నవోదయ విద్యాలయాలు. ఏపీలో కొత్తగా 8 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తెలంగాణలోని జగిత్యాల, నిజామాబాద్, భద్రాద్రి, మేడ్చల్, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఏపీలోని చిత్తూరు, అనకాపల్లి, శ్రీసత్యసాయి, గుంటూరు , కృష్ణ , ఏలూరు, నంద్యాల జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. దేశంలో ప్రస్తుతం 1256 కేంద్రీయ విద్యాలయాలు ఉండగా ఏపీలో కొత్త మరో ఎనిమిది కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాడు కానున్నాయి.

## విక్రాంత్‌రెడ్డి ముందస్తు బెయిలుపై అత్యవసర విచారణకు హైకోర్టు నిరాకరణ

**విజయవాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడు సీపోర్ట్స్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లో కేవీరావుకు చెందిన రూ.36096 కోట్ల వాటాను బలవంతంగా లాక్కున్నారంటూ సీఐడీ నమోదుచేసిన కేసులో ముందస్తు బెయిలు కోసం వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంపై అత్యవసర విచారణకు హైకోర్టు నిరాకరించింది. సాధారణ విక్రాంత్‌రెడ్డి దాకలు చేసిన వ్యాజ్యంపై అత్యవసర విచారణకు హైకోర్టు నిరాకరించింది. సాధారణ పద్ధతిలో వచ్చినరోజే పిటిషన్‌ను విచారిస్తామని చెప్పింది. వివరాలు సమర్పించాలని సీఐడీని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 13 కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. కేసులో మొదటి నిందితుడైన విక్రాంత్‌రెడ్డి వేసిన ముందస్తు బెయిలు పిటిషన్ కోర్టు విచారణ చేపట్టగాఅత్యవసర విచారణ జరపాలని పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది టి.నిరంజన్ రెడ్డి కోరారు. లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారని, అరెస్ట్ చేసే అవకాశం ఉందన్నారు. అత్యవసర విచారణకు న్యాయమూర్తి నిరాకరించారు. కనీసం సోమ, మంగళ వారాల్లోనైనా విచారించాలని న్యాయవాది మరోసారి అభ్యర్థించారు. ఆ అభ్యర్థననూ న్యాయమూర్తి తోసిపుచ్చారు.

## రేషన్ బియ్యం అక్రమాలపై విచారణకు ఎపి ప్రభుత్వం స్పెషల్ సిట్ వేయడం సంతోషకరం

### -ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్త ప్రతినిధి:** రేషన్ బియ్యం అక్రమాలపై విచారణకు ఏపీ ప్రభుత్వం స్పెషల్ సిట్ వేయడం సంతోషకరమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మరి సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన రూ.1750 కోట్ల ముడుపులపై విచారణ ఎక్కడ అని ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ.. అదానీ అక్రమ డీల్‌పై ఎందుకు పెట్టలేక పోతున్నారని నిలదీశారు. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా అని వైఎస్ షర్మిల అడిగారు. గుజరాత్‌లో రూ 1.99 పైసలు దొరికే సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూ.2.49 పైసలకు ఎలా కొన్నారని ఉద్యమాలు చేశారు. 25 ఏళ్ల పాటు డీల్ అంటే రాష్ట్ర ప్రజల నెత్తిన లక్ష కోట్ల అదనపు భారం పడిందని చెప్పారు. ఇది ప్రజలను అదానీ కోసం నిలువునా దోచి పెట్టడం అని చెప్పారు. ఈ డీల్ రద్దు చేయాలని ఇప్పటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా హైకోర్టులో కేసు కూడా వేయించారు. జగన్ అదానీకి అమ్ముడు పోయారని.. దీనిపై విచారణ చేయించాలని చంద్రబాబుని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. వెంటనే ఏసీబీతో విచారణ చేయించాలని కోరారు. రూ.1750 కోట్ల ముడుపుల వ్యవహారంపై ఫాస్ట్రాక్ విచారణ జరిపించండి. తక్షణం అదానీతో చేసుకున్న సోలార్ పవర్ డీల్‌ను రద్దు చేయండ్డి అని షర్మిల డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వయంగా లంచాలు తీసుకున్నారని నివేదిక ఇస్తే , నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. తీగ లాగితే మాజీ ముఖ్యమంత్రితో పాటు, అదానీని సైతం అరెస్టు చేయాల్సి వస్తోంది కదా అని అన్నారు. నోరు విప్పకుండా, విచారణ చేయకుండా మోనంగా ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండగా.. శీనిది॥తో చేసుకున్న ఒప్పందంలో భారీ అవినీతి ఉందని అనలేదా అని నిలదీశారు. టెండర్లు లేకుండా అదానీకి కట్టబెట్టడం అంటే పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారని గతంలో ఆరోపణలు చేయలేదా అంటూ ప్రశ్నించారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### విద్యాప్రమాణాలకే ప్రాధాన్యత



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 7 ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుటకు ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యాప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తిరుపతిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరన్ అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మెగా పేరెంట్స్ సమావేశాలను తిరుపతిజిల్లాలో శ్రీకాళహస్తి మండలంలోని తొండమనాడు గ్రామంలో ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి కలెక్టర్ అతిధిగా హాజరై కార్యక్రమాలలో మమేకమయ్యారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు నిర్వహణకు విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ప్రణాళిక రూపొందించటం విద్యావ్యవస్థ పట్ల ప్రభుత్వ బడుల పట్ల ఆయనకు గల గుర్తింపుకు నిదర్శనం అని కలెక్టర్ అన్నారు. పిల్లల పురోగతికి బంగారు బాటలు వేయటానికి రూపొందించిన కార్యక్రమం ఇది అని అభివర్ణించారు. శ్రీకాళహస్తి ఎంపిడిఓ రఫీక్ ఖాన్ పర్యవేక్షణలో కార్యక్రమాలను విద్యాకమిటి చైర్మెన్ అచ్చుత రావు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డిలు హాజరయ్యారు. అంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటి సారి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పెరెంట్స్, ఉపాధ్యాయుల సమావేశాలను నిర్వహించటం చరిత్ర అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. శనివారం శ్రీ కా ళ హ స్తి నియోజక వర్గం లోని ప్రతి గ్రామ పాఠశాలలో సమావేశాలు పండగ వాతావరణంలో నిర్వహించటం అభినందనీయం

**- పండగ వాతావరణంలో పేరెంట్స్ డే**
**- కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

అన్నారు. విద్యార్థులకు చదువు పట్ల, ఆరోగ్యం, అసక్తుల పట్ల అవగాహన కల్పించుటకు ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థుల విద్యా పురోగతిని వారి చర్యలు, వివరాలు తల్లిదండ్రులతో గురువులు విద్యార్థుల యాక్టివిటి ముఖ్యమన్నారు. గతంలో మనం ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలు జరిపే వారని ఆ వాతావరణం ప్రభుత్వ పాఠశాలలో కల్పించి ప్రభుత్వ బడులపట్ల తల్లిదండ్రుల్లో ఆసక్తి కల్పించుటకు యున మంత్రి నారాలోకేష్ ప్రణాళికలు అభినందనీయం అని కలెక్టర్ ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని వారి అభిరుచి మేరకు తీర్చి దిద్దుటకు అవ కాశం ఉం టుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు వారి పిల్లలో ఉన్న ఆసక్తి మేరకు చదివించాలన్నారు. చదువుల్లోనే కాకుండా క్రీడల్లో వారి పురోగతిని బాటలు వేయాలని కోరారు.

తల్లిదండ్రులతో ముఖాముఖిలో కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు నిర్వహించటం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు? వారి ఆసక్తి ఏమిటి? ఆటపాటల పట్ల ఆసక్తిని తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు.

శ్రీకాళహస్తి మండలం తొండమనాడులో జరిగిన మెగా పెరెంట్స్ సమావేశాల్లో కలెక్టర్ ఓ సామాన్యునిలా ప్రజలతోమమేకమయ్యారు. ఓ మంచి స్నేహితులా వ్యవహారించారు. కలెక్టర్ విద్యార్థులతో కలసి డొక్కాసీమ్మ భోజనం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు భోజనం చేసారు.

# తిరుమల సమాచారం

## శ్రావ్యమైన సంగీతంతో వేంకటేశ్వరస్తోత్రం ఆడియో అద్భుతం

### - ఆవిష్కరించిన టిటిడి చైర్మన్ నాయుడు



**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** చిన్న వయసు లోనే భక్తిభావం, ఆధ్యాత్మికత అందిపుచ్చుకుని శ్రీవేంకటేశ్వర స్వామి స్తోత్రం అద్భుతంగా ఆలపించిన బాల గాయని నియాగ నాగసుంకరనేని భవిష్యత్తులో మంచి గాయని కావాలని టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు ఆశీర్వదించారు. చిన్నారి ఆలపించిన వేంకటేశ్వరస్తోత్రం ఆడియోను శనివారం సాయంత్రం తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. నియార నాగసుంకరనేని ఆలపించిన శ్రీవేంకటేశ్వరస్వామి స్తోత్రంకు నిటార నాగసుంకరనేని వాద్య సహకారం అందించింది. ఈ ఆల్బమ్‌కు డాక్టర్ కె.స్వరూప సంగీత సమర్పకులుగా వ్యవహరించారు. శ్రావ్యమైన సంగీతంతో పాటను మధురంగా గానంచేశారని చిన్నారులను బిఆర్‌నాయుడు అభినందించారు. మరిన్ని పాటలతో గానామృతాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని రవీంద్రనాథ్, గాయని తల్లిదండ్రులు డాక్టర్ నిష్మాసుంకరనేని, డాక్టర్ నిఖిల్ సుంకరనేని పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి - కన్నడ సినీనటులు



**తిరుమల,డిసెంబర్ 7ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటే శ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని కన్నడ సినీనటులు వేడుకున్నారు. శనివారం వేకువజామున సుప్రభాతసేవలో కన్నడ సినీ నటుడు, నిర్మాత శివరాజ్ కుమార్ కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామివారిని సుప్రభాతసేవలో దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో సందడిగా సినీనటి చాందినీతో దర్శకుడు సందీప్ వివాహం

### - దేవుని పాదాలచెంత నూతన దంపతులు



**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలర్‌ఫోటో చిత్రం దర్శకుడు సందీప్‌రాజ్ సినీనటి చాందినీని వివాహం చేసుకుని ఓ ఇంటివాడయ్యారు. తిరుమలలోని వ్యాసరాజమఠంలో వేడుకగా సినీప్రముఖుల సందడితో వివాహం శనివారం ఉదయం జరిగింది. ఇద్దరూ మూడుముళ్ళు బంధంలోకి అడుగుపెట్టారు. దేవదేవుని చెంత నూతన దంపతులు కావాలని మొక్కుకున్న మేరకు తిరుమల వేదికగా మారింది. సినీనటుడు సుహాస్, వైవాహర్ష, శ్రీపాద, ప్రియ, హార్షచాముండు, రోషన్ పలువురు ప్రముఖులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. శుభముహూర్తసమయానికి హాజరై దంపతులను ఆశీర్వదించారు.

# అమలుకు నోచుకోని 'రోప్‌వే' ప్రతిపాదనలు

## - తిరుపతి ఎంపి మాటకు స్పందన కరువు!



**తిరుపతి,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ పెరుగుతున్న యాత్రికుల సంఖ్య...నగర జనాభాను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు అవసరాల కోసం ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో "రోప్ వే"ఏర్పాటు చేయడానికి గత ఏడాది డిసెంబర్‌లో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందుకు కేంద్రప్రభుత్వం కార్యాచరణతో కూడిన సహకారం అందిస్తుందని తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి ఆర్భాటంగా వెల్లడించారు. అయితే ఇప్పటివరకు ఈ రోప్‌వే అతీగతీలేదు. కాగితాలపైనే ఆగిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తిరుపతి నగరంలో నాలుగుకిలోమీటర్లు వరకు ఈరోప్‌వే తీసుకురావాలనే ఉద్దేశ్యంతో తిరుపతి ఎంపి గత ఏడాది డిసెంబర్‌నెలలో జాతీయ రహదారుల లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ముఖ్య నిర్వహణాధికారి ప్రకాష్‌గౌర్‌తో చర్చించారు. ఈ ప్రాజెక్ట తీసుకువచ్చేశామని ఆదిలోనే ఆర్భాటం చేశారు. పర్వతమాల పరియోజన కార్యక్రమం క్రింద తిరుపతి నగరంలో 'రోప్ వే' ఏర్పాటు చేసే విషయం ఎంతవరకు సాధ్యమనే అంశంపై కూడా రానున్న రోజుల్లో కేంద్ర బృందం పరిశీలించే అవకాశం లేకపోలేదనేది అప్పట్లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. తిరుపతి యాత్రాస్థలంగానేగాక పుణ్యక్షేత్రంగా భాసిల్లుతుండటం, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిచెందడంతో పలు ప్రైవేటు, కార్పోరేట్ సంస్థలు తమతమ కంపెనీలను ఏర్పాటుచేశాయి. ఐఐటి, ఐఐఎస్ఇఆర్, ఐదు ప్రధాన విశ్వవిద్యాలయాలు, ముఖ్యంగా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య రెట్టింపవుతుండం వంటివి ఇక్కడ రోప్‌వే అవసరాన్ని గుర్తించారు. నగరజనాభా దాదాపు 5లక్షలపైగా చేరింది. రోజుకు సరాసరి లక్షమందికిపైగా యాత్రికులు దేశ విదేశాల నుంచి తిరుపతికి వస్తున్నారు. తిరుపతికి సమీపంలోని రేణిగుంట విమానాశ్రయం అంతర్జాతీయంగా రూపుదిద్దుకోవడంతో విమానాల సంఖ్య, ప్రయాణీకుల రాకపోకలు పెరుగుతున్నాయి. ఈ నేపధ్యంలో తిరుపతి నగరం మీదుగా తిరుమలకు వెళ్ళే భక్తులు కూడా రెట్టింపవుతున్నారు. అటు యాత్రికులు ఇటు నగరవాసులు సాఫీగా ప్రయాణానికి నూతన మార్గాలను అన్వేషించాల్సి న అవసరం కూడా ఏర్పడుతోంది. విస్తరిస్తున్న తిరుపతి నగరంతోబాటు పెరిగిపోతున్న నగరజనాభా, యాత్రికుల సంఖ్యకు తగ్గట్లు రానున్న రోజుల్లో తిరుపతిలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ఇప్పటికే 600కోట్ల రూపాయల అంచనాతో తిరుచానూరు మార్గం నుంచి కపిలతీర్థం కూడలి సమీపం వరకు శ్రీనివాససేతు వారధి వినియోగంలో ఉంది. ఇప్పుడు తిరుపతికి రోప్‌వే తీసుకువచ్చే దిశగా ఎంపి డాక్టర్ గురుమూర్తి కృషి ఎంతవరకు ఫలిస్తుందనేది ఆశ్చర్యమే.

# అక్రమ కేసులతో వైఎస్సార్సీ నేతలకు వేధింపులు

### - పార్టీ లీగల్‌సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి




విజయవాడ, డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:వైఫల్యాలు ప్రశ్నించడం నేరం అన్నట్లుగా చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ఆ దిశలోనే కేసులు నమోదు చేయడంతో పాటు, అక్రమ అరెస్టులు చేస్తూ, వేధింపుల పర్వం కొనసాగిస్తోందని వైయస్సార్‌సీపీ లీగల్‌సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి వెల్లడించారు. ఈ ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకుని, తప్పు చేయని వారిని దోషులుగా చిత్రీకరిస్తూ.. తప్పు చేసిన వారిని దొరలుగా.. తన అనుకూల మీడియా ద్వారా ప్రచారం చేస్తోందని ఆయన ఆక్షేపించారు. అధికార పార్టీ చేసే తప్పులను ఒప్పులుగానూ, ప్రతిపక్షాలు చేసే మంచిని కూడా చెడుగా ఎల్లో మీడియా చిత్రీకరించి ప్రజలను వంచన చేస్తోందని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మనోహర్‌రెడ్డి చెప్పారు. ఈ దుష్ట సాంప్రదాయాన్ని రూపుమాపకపోతే నిజాయితీగా బతికే వారికి సమాజంలో స్థానం ఉండదు. అందుకే నిజాయితీగా ఉండే వారికి సీఎం, డిప్యూటీ సీఎం, హోం మంత్రి, డీజీపీతో పాటు, సమాజంలో ఉన్న మేథావులు, న్యాయవాద సంఘాలు, పార్టీల్లో ఉన్న ఉన్నతమైన వ్యక్తులు, పౌర హక్కులు, మానవ హక్కులు, ప్రజా సంఘాలు అండగా ఉండాలి. ఇంటూరి రవికిరణ్ పోస్టుల్లో వ్యంగ్యమే తప్ప అశ్లీలత లేదు. ఆయన తన పోస్టుల్లో వ్యంగ్యమైన భాష, చిత్రాలతో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటారు. అలా ప్రశ్నించినందుకు ఆయనపై రాష్ట్ర వ్యాప్తంగా 20 కేసులు పెట్టి వేధిస్తున్నారు. తను హృద్రోగి అని తెలిసినా, కాలికి ఆపరేషన్ జరిగి ఉన్నా, వైద్యులు విశ్రాంతి అవసరం అని చెబుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. కౌంటింగ్ రోజున ఈవీఎం బ్యాటరీ 99 శాతం ఎలా ఉందని ప్రశ్నిస్తూ ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చని ఎలన్ మస్క్ చేసిన పోస్టింగ్‌కు ముడిపెడుతూ ఇంటూరి చేసిన వ్యంగ్య పోస్టులో ఏం తప్పు ఉందో మేథావులు ఆలోచించాలి. రాజకీయ అక్రమ సంబంధాలు అంటూ చంద్రబాబు పొత్తులపై విమర్శించిన పోస్టు, డైవర్షన్ పాలిటిక్స్‌పై మరో పోస్టు.. ఇలా ప్రభుత్వాన్ని వ్యంగ్యమైన భాషతో చంద్రబాబు ఫొటోలతోనే ప్రశ్నించడమే రవికిరణ్ చేసిన తప్పా? తిరుమల ప్రసాదంపై, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోవడంపై, కల్తీ మద్యం సరఫరాపై, చంద్ర మండలాన్ని దాటిన చంద్రబాబు దోపిడీ అంటూ విజయవాడ వరద బాధితులకు పరిహారం పంపిణీలో జరిగిన అవినీతిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరమా?. ఇంటూరి రవికిరణ్ పోస్టులను సమావేశంలో మనోహర్‌రెడ్డి చూపించారు. నిజానికి టీడీపీ అధికారిక ఎక్స్ అకౌంట్ లో, బుడమేరు బుడ్డోడు, శివుడు, మిస్టర్ యష్, అనే అకౌంట్ల నుంచి టీడీపీ, జనసేన కార్యకర్తలు అత్యంత అసభ్యకరంగా వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌పై, పార్టీ మహిళా నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలపై పెట్టిన మార్ఫింగ్ పోస్టులు ప్రదర్శించారు. సీఎంగా ఉన్నప్పుడు ఎన్నికల ప్రచారంలో ఉన్న వైఎస్ జగన్‌పై దాడి జరిగితే దానిని కూడా వదలకుండా ఏకంగా టీడీపీ ఎక్స్ ఖాతా నుంచి అసభ్యకరమైన మార్ఫింగ్ పోస్టులు పెట్టారు. వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కూటమి గుండాలు దాడులు చేసి హతమారిస్తే వారిని పరామర్శించడానికి ప్రతిపక్ష నాయకుడు వెల్లకూడదా.

## పెరిగిన కోడిగుడ్డు ధరలు.. తెలుగు రాష్ట్రాల్లోనే టాప్!

**విజయవాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో కోడి గుడ్లల ధరలు భారీగా పెరిగాయి. కోడి మాంసం ధరలు స్థిరంగా ఉంటే గుడ్ల ధరలు అధికంగా ఉన్నాయి. ఒక్క గుడ్డు చిల్లర ధర ఏకంగా రూ.7.20 నుంచి రూ.8 వరకు పలుకుతుంది.. సాధారణంగా కార్తీకమాసంలో కోడి గుడ్ల ధరలు తక్కువగా ఉంటాయి. అయితే ఈ పర్యాయం అందుకు భిన్నంగా గుడ్ల ధరలు అధికంగానే పలికాయి. కార్తీక మాసం దాటిన తరువాత తగ్గుతాయనుకున్న కోడి గుడ్డు ధరలు భారీగా పెంచేసారు, నేషనల్ ఎగ్ కో - ఆర్డినేషన్ కమిటీ ఒక గుడ్డు ధరను రూ.6.20 గా నిర్ణయించగా 30 గుడ్ల ట్రే ధర 186 రూపాయలుగా ఉంది. ఇక , వెన్‌కాబ్ లాంటి కొన్ని చికెన్ విక్రయ సంస్థలు 12 గుడ్లను 38 రూపాయలకు అమ్ముతున్నాయి. అంటే ఒక్కో గుడ్డు ధర 7.08 రూపాయలుగా ఉంది. ఇక , హైపర్ మార్కెట్లు ఆన్‌లైన్‌లో ప్రొటీన్ గుడ్లు నౌరిష్ గుడ్లు, విటమిన్-డి, విట్రిచ్, హై ప్రొటీన్, బ్రౌన్ ఎగ్స్‌గా ప్యాక్ చేసి అమ్మకాలు చేసి ఒక్కో గుడ్డు ధర 10 నుంచి 20 రూపాయల వరకు సేల్ చేస్తున్నారు. హెర్బల్ గుడ్ల పేరిట ఓ కంపెనీ ఆన్‌లైన్ మార్కెట్లో కేవలం 6 గుడ్లను ఏకంగా 112 రూపాయలకు విక్రయిస్తోంది. ఇవి ఎమ్మార్పీలుగా ప్రకటించినా గుడ్ల ధరలు అధికంగానే ఉంటున్నాయి, స్పాట్ మార్కెట్ రేటు అంటూ వ్యాపారులు వీటిని అమ్ముతున్నారు. సాధారణ పచారీ దుకాణాలో రిటైల్‌గా కొనుగోలు చేసే గుడ్లను ఏడు రూపాయలకే అమ్ముతున్నారు. దేశవ్యాప్తంగా ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. దీంతో గుడ్డు ధరలు భారీగా పెరిగాయని తెలంగాణ పౌల్ట్రీ పరిశ్రమ పేర్కొనింది. కోళ్లకు ప్రధాన దానా అయిన మొక్కజొన్న ధర పెరగటంతోనే గుడ్డు ధర పెంచాల్సి వచ్చిందని చెప్పుకొచ్చారు. ఇక , దేశంలో సౌత్ ఇండియా రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోనే పౌల్ట్రీ పరిశ్రమ ప్రధానంగా కేంద్రీకృతమై ఉంది. నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు ప్రతి రోజు 32 కోట్ల వరకు గుడ్లు ఉత్పత్తి జరుగుతుంది. అయితే, ఈ మూడు రాష్ట్రాల్లోనే 15 కోట్ల వరకు గుడ్ల ఉత్పత్తి అవుతుందన్నారు. రోజూ 5 కోట్లకు పైగా గుడ్ల ఉత్పత్తితో ఏపీ, తెలంగాణ తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

## ఆనందనిలయం అనంతస్వర్ణమయం దాతలకు విఐపి బ్రేక్ దర్శనం

### - ఏడాదిలో 3రోజులు జనరల్ బ్రేక్, 20 చిన్నలడ్డూలు

**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి నిలయమైన ఆనంద నిలయం అనంతస్వర్ణమయం చేసే పనులకు గతంలో విరివిగా విరాళాలిచ్చిన దాతలకు ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం సౌకర్యాలు సవరించింది. దీంతో గతంలో ఆనందనిలయం అనంతస్వర్ణ మయంకు విరాళాలిచ్చిన దాతలకు ఏడాదిలో ఐదుమందికి మూడుసార్లు విఐపి బ్రేక్ జనరల్ దర్శనం ఇవ్వాలని ఇటీవల నూతన ధర్మకర్తలమండలి నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. 2008వ సంవత్సరంలో టిటిడి సంకల్పించిన ఈ పథకాన్ని కొన్ని అనివార్యకారణాల వల్ల నిలిపివేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు అర్చనానంతరం దర్శనం కల్పించాలని నిర్ణయించారు. అయితే ఇప్పుడు గత కొంతకాలంగా అర్చనానంతరం దర్శన సేవ లేకపోవడంతో ప్రస్తుతం తాజాగా టిటిడి ధర్మకర్తలమండలి ఈ పథకం దాతలకు ప్రత్యామ్నాయంగా విఐపి బ్రేక్ జనరల్ కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దాతలకు సవరించిన సౌకర్యాలను వెల్లడించింది. అర్చనానంతరం దర్శనానికి బదులుగా ఏడాదిలో గరిష్టంగా 5మంది కుటుంబసభ్యులకు విఐపి బ్రేక్ జనరల్ దర్శనాలకు అనుమతిచ్చారు. 2,500 రూపాయలు టారిఫ్‌లో అద్దెగది సంవత్సరానికి మూడురోజులు వసతి కల్పిస్తారు. సంవత్సరానికి 20 చిన్నలడ్డూలు ప్రసాదంగా అందిస్తారు. దాతల దర్శన సమయంలో 5గ్రాముల బంగారుడాలర్, 50గ్రాముల వెండి నాణెం బహుమానంగా ఇవ్వనున్నారు. సంవత్సరానికి ఒకసారి 10మహాప్రసాదం ప్యాకెట్లు అందిస్తారు. విరాళం పాస్‌బుక్ జారీచేసిన తేదీనుండి 25సంవత్సరాలు చెల్లుబాటులో ఉంటుంది.

## ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్ 2025 కోసం విజయవాడలో రోడ్‌షో




మీడియాతో మాట్లాడుతున్న ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కేశవ్‌ప్రసాద్ మౌర్య

**విజయవాడ, డిసెంబర్ 7, ప్రభాత'వార్త' :** దైవిక, అద్భుత, డిజిటల్ మహాకుంబ్ నిర్వహించడానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి వుందని ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య వెల్లడించారు. ఆయన నేతృత్వంలో ప్రయాగ్‌రాజ్ మహాకుంబ్ 2025 కోసం విజయవాడలో శనివారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాద్ దాస్ నేతృత్వంలో జరిగే ఈ మహాకుంబ్ ఉత్సవాల్లో పాల్గొనే యాత్రికులకు స్వచ్ఛమైన తాగునీరు, ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ కమాండ్ సెంటర్‌ఏర్పాటు, రివర్ ఫ్రంట్ సహా 44 ఘాట్లలో ఫ్లవర్‌షవర్‌లతో పాటు అధునాతన సాంకేతికతతో కూడిన సౌకర్యాలందిస్తున్నామన్నారు. ఈ మహాకుంబ్ భారతదేశ సాంస్కృతిక ఆధ్యాత్మిక స్ఫూర్తిని కలిగివుందని, ఏక్‌భారత్ శ్రేష్టభారత్ సంవేశి భారత్ ను సృశించే దైవిక శక్తివంత రూపమన్నారు.

सेन्ट बैंक होम फायनेन्स लिमिटेड
Cent Bank Home Finance Limited
सेन्ट्रल बैंक ऑफ इण्डिया की अनुषंगी Subsidiary of Central Bank of India
కార్యాలయ ప్రాంగణం అవసరమై ఉన్నది
సెంట్ బ్యాంక్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ దాని శాఖకు విశాఖపట్నం వద్ద సుమారు 600 చ.అ. నుండి 800 చ.అ. కార్పెట్ ఏరియా విస్తీర్ణం గల భవన ప్రాంగణం అద్దె ప్రాతిపదికన వెంటనే స్వాధీనానికి లేదా ఒక నెలలో పూర్తి అవసరం ... www.cbhfl.com పై 'టెండర్' సెక్షన్ దర్శించండి.
గమనిక: టెండర్ దాఖలుకు చివరి తేదీ: 26.12.2024 సా.5.00 గం. ... 7024267166
తదుపరి చేర్పు మరియు లేదా సవరణ, ఏవైనా వెబ్‌సైట్‌పై మాత్రమే ప్రచురింపబడతాయి

# అరెస్టులు సరే,ఆధారాలేవీ : హైకోర్టు

### మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద నమోదయిన కేసులపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అసహనం

**విజయవాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి:** మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద నమోదయిన కేసుల దర్యాప్తులో పురోగతి ఉండటం లేదని పోలీసుల తీరుపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సహ నిందితుల వాంగ్మూలం ఆధారంగా అరెస్టులు చేస్తున్నారని, నెలలు గడుస్తున్నా వారికి వ్యతిరేకంగా ఆధారాలు సేకరించడం లేదని ఆక్షేపించింది. దర్యాప్తులో పురోగతి లేకుండా నిందితులను జైళ్లలో రోజుల తరబడి ఉంచుతూ వారి బెయిలు పిటిషన్లను తోసిపుచ్చాలని పోలీసులు కోరడం సబబు కాదని పేర్కొంది. పోలీసుల తీరుతో బెయిలు పిటిషన్లు కుప్పలుగా పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితులు వందల కి.మీ నుంచి వచ్చి సరదా కోసం బెయిలు పిటిషన్లు వేయరు కదా అని ప్రశ్నించింది. ఎన్‌డీపీఎస్ కేసులో ఓ నిందితుడికి షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది.

# పరస్పర సహకార నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేయటం అత్యంత కీలకం: రాపిడో వ్యవస్థాపకుడు రిషికేష్

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్త ప్రతినిధి:** రిషికేష్ తో సమావేశమైన యంగ్ ఇండియన్స్ ప్రతినిధి బృందం వ్యక్తుల ప్రయోజనాన్ని విస్తరించేలా పరస్పర సహకార నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేయటం ప్రస్తుతం అత్యంత చాలా కీలకంగా మారిందన్నారు. ఉన్నత లక్ష్యాలతో ప్రతి సంవత్సరం యార్లగడ్డ శ్రీరాములు ధార్మిక ఉపన్యాసాన్ని విజయవాడలో నిర్వహిస్తూ కొత్తతరం పారిశ్రామిక దిగ్గజాల ప్రసంగాలతో యువతకు ప్రేరణ కలిగితస్తున్నామన్నారు. మా లక్ష్మి గ్రూపు, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ సంయుక్త నిర్వహణలో ద పవర్ ఆఫ్ పర్పస్ హౌ ఇంపాక్ట్ ఈజ్ డ్రైవింగ్ ప్రమ్ ద ప్రంట్ సీట్ అంశంపై నిర్వహించిన యార్లగడ్డ శ్రీరాములు 21వ ధార్మిక ఉపన్యాస కార్యక్రమానికి రిషికేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.




తెలుగు మూలాలు కలిగిన రిషికేష్ మరో ఇద్దరు తెలుగు వారితో కలిసి రాపిడో పేరిట టూవీలర్ టాక్సీలను ప్రవేశపెట్టి ప్రపంచ వ్యాప్తంగా తనదైన ప్రత్యేకతను అపాదించుకున్నారు. రిషికేష్ మాట్లాడుతూ రాపిడో ఉన్నతి వెనుక ఎన్నో అటు పోట్లు ఉన్నాయని, ప్రతి సంక్షోభాన్ని అధిగమించడంలో ఎంతో నేర్చుకున్నామని వివరించారు. చేపలు పట్టలేని మత్స్యకారుడు వలలను చక్కదిద్దినట్లు ప్రపంచాన్ని విభిన్నంగా చూడటానికి ప్రయత్నించటంతోనే, విజయం చేరువ అయ్యిందన్నారు. సమస్యలను ప్రతి కూలంగా కాకుండా అవకాశంగా తీసుకున్నామని, ఆర్ధిక వ్యవస్థ కుప్పకూలిన ప్రతిసారీ కొత్త తరం కంపెనీలు పుట్టుకొచ్చిన చరిత్ర నుండి తమ పయనం సాగిందని తెలిపారు. యువత భిన్నంగా అలోచించటం నేర్చుకోవాలని, అచరణలో అసాధ్యం అంటూ ఏదీ లేదని పేర్కొన్నారు. కొత్తదనాన్ని స్వాగతించవలసి వచ్చినప్పుడు ఆటంకాలు అనివార్యమని, ఇబ్బందులు రావని భావించటమే తప్పని రిషికేష్ తెలిపారు. తాను ప్రతి ఒక్కరికీ ఒక్క విషయం నిర్దేశిస్తానని, తొలుత లక్ష్యాన్ని గుర్తించి, చర్య, ప్రతి చర్యలను సమన్వయం చేసుకోగలిగితే విజయం తప్పక సిద్దిస్తుందన్నారు.

మాలక్ష్మి గ్రూపు వ్యవస్థాపకులు, ధర్మవంత నేచర్ ఆర్క్ సహ వ్యవస్థాపకులు యార్లగడ్డ హరిశ్చంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నూతన మార్గాన్ని ఎంచుకుని విజయం సాధిచటం వెనుక రిషికేష్ సమర్ధత ఎంచదగినదన్నారు. ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ అధ్యక్షుడు అచార్య ఎంఎల్ ఎస్ దేవకుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, గౌరవ కార్యదర్శి అచార్య ఎవి నరేష్ కుమార్ , డాక్టర్ వి పాండురంగారావు, మాలక్ష్మి సంస్థల డైరెక్టర్ డాక్టర్ తేజస్విని యార్లగడ్డ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, నగర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# హాంద్రీ నీవా ఆఫీస్ ఎదుట సిపిఐ నిరసన

## హాంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు వెంటనే ఆపాలి

## కాలువ సామర్థ్యం పదివేల క్యూసెక్కులకు పెంచాలి

**అనంతపురం , డిసెంబర్ 07: (ప్రభాతవార్త బ్యూరో)** హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ప్రధాన కాలువ లైనింగ్ పనులను వెంటనే ఆపాలని, కాలువ సామర్ధ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచాలని పెంచాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురంలోని హంద్రీ నీవా కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి సమస్యను అధికారం దృష్టికి తీసుకెళ్లారు. రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడిపల్లి నుండి లైనింగ్ చేయడం అంటే జిల్లాను ప్రజానీకానికి రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసినట్లని, జిల్లాకు వరప్రదాయినిగా ప్రాజెక్టు ఉందని, కరువుతో అల్లాడుతున్న జిల్లాకు హంద్రీనీవా ద్వారా తాగునీరు సాగునీరు అందించేందుకు జిల్లా యంత్రాంగం డిజైన్ చేశారన్నారు. ప్రస్తుతం వస్తున్న నీరు వల్ల త్రాగునీరుతో పాటు భూగర్భ జలాలు పెరిగి బోరుబావులకు క్రింద ఆయకట్టుకు నీరు వస్తుంది అన్నారు ప్రస్తుతం వస్తున్న 40 టి ఎం సి లకు ఉన్న కాలువను కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో పదివేల క్యూసెక్కులకు కాలువను పెంచుతామని హామీ ఇచ్చారన్నారు ఈ హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీని పక్కన పెట్టి హంద్రీనీవా కాలువను కేవలం లైనింగ్ చేయడం వల్ల జిల్లా రైతులు, ప్రజలు తీవ్ర ఆందోళన గురవుతున్నారు అన్నారు. ఇప్పటికీ ఇంకా ఆయకట్టు నీరు ఇవ్వకుండా కేవలం కాలువకు మాత్రమే నీరు ఇస్తున్నారు అన్నారు . హంద్రీనీవా ప్రధాన కాలువసామర్థ్యము పదివేల క్యూసెక్కుల కి పెంచాలన్నారు.

ఇప్పటికైనా ప్రజాపతినిధులు జోక్యం చేసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ శ్రీకాంత్,సనప రామకృష్ణ, దుర్గాప్రసాద్, మన్నిల వెంకటరాముడు , నగేష్ ,వేణు , రసూల్ రఫీ ఆంజనేయులు, రాజు, తదితరులు పాల్గొన్నారు .

# ప్రియుడితో కలసి భర్తను హాతమార్చిన భార్య

## - మృతదేహాన్ని అటవీ ప్రాంతంలో పడేసిన వైనం !!

**శాంతిపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త** కట్టుకున్న భర్తను ఓ భార్య తన ప్రియుడితో కలసి హాతమార్చిన సంఘటన శనివారం వెలుగు చూసింది. ఈసంఘటనకు సంబంధించి రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని సోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన గోవిందప్ప (38), మీనా భార్యభర్తలు. వీరి కాపురం అన్యోన్యంగా సాగుతుండేది. అయితే మీనా రాళ్లబూదుగూరుకు చెందిన ఆనంద్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి ఉండేదన్నారు. ఈ నేపథ్యంలో తన అక్రమ సంబంధానికి భర్త అడ్డు తగులుతాడని భావించిన మీనా ప్రియుడితో కలసి పథకం వేసింది. గోవిందప్పను పొలాల వద్దకు తీసుకెళ్లి హతమార్చేశారు. అనంతరం గోవిందప్ప మృతదేహాన్ని ఆనంద్ అతని మిత్రుడు మతాల్‌లు గుడుపల్లె మండలం బిసానత్తం వద్దగల అటవీ ప్రాంతంలో పడేశారన్నారు. అయితే ఈ వ్యవహారం తనకు ఏమీ పట్టనట్లు మీనా ఇటీవల తన భర్త కన్పించడం లేదని తమకు ఫిర్యాదు చేసిందన్నారు. శనివారం బిసానత్తం వద్ద గోవిందప్ప మృతదేహం లభ్యమైందన్నారు. మీనా, మరో ఇద్దర్ని విచారించగా వారే హత్యచేశారని దర్యాప్తులో తేలడంతో ముగ్గుర్ని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# గిరిజన గురుకులాల్లో టీచర్లు లేకుండానే మెగా పేరంట్స్, టీచర్స్ మీటింగ్


ఆందోళన చేస్తున్న గిరిజన గురుకుల దృశ్యం

**విజయవాడ, డిసెంబర్ 7, ప్రభాత'వార్త' :** మా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో మానవహారం గా ఏర్పడి 250 మందితో నిరసన తెలియచేస్తున్నామని, ఏపిటిడబ్ల్యుఆర్ఇఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కె లక్ష్మి నాయక్ తెలిపారు. గత 23 రోజులుగా తమకు న్యాయం చేయాలని కోరుతు నిరసనలు చేస్తుండగా, ఏపి గిరిజన గురుకులాల్లో టీచర్స్ లేకుండానే మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. తమ బిడ్డలకు పాఠాలు బోధించే ఉపాధ్యాయులు లేరంటూ ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు తమకు మద్దతుగా నిరసన చేస్తున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లు నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.

# ఇక బెజవాడ గ్రేటర్ విజయవాడ!

**విజయవాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి:** బెజవాడను గ్రేటర్ విజయవాడగా తీర్చిదిద్దే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పుర,నగర పాలనా మంత్రిత్వశాఖ వర్గాల ద్వారా అందిన సమాచారాన్ని అనుసరించి విజయవాడ నగర పాలక సంస్థ పరిధిని విస్తరించి అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతోంది. నగరం చుట్టుపక్కల ప్రాంతాలు గ్రేటర్ వీఎంసీ లో విలీనం కానున్నాయి. ఫలితంగా నిధుల కేటాయింపు పెరిగి గ్రామ పంచాయతీలు , మేజర్ పంచాయతీల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవకాశం లభిస్తుంది. రాష్ట్రంలో రెండో పెద్ద నగరంగా ఉన్న విజయవాడను గ్రేటర్ మున్సిపల్ కార్పోరేషన్ చేసేందుకు ప్రభుత్వం అడుగుల వేస్తోంది. నిజానిక చుట్టుపక్కలున్న గ్రామాలు మేజర్ పంచాయతీలు వీఎంసీలో భాగం కాకపోవడంతో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. జక్కంపూడి కాలనీ, గొల్లపూడి కానూరులో తాగునీరు , రోడ్లు డ్రైనేజీల సమస్య అధికంగా ఉంది. ఈ సమస్యలన్నీ తొలగి అభివృద్ధి చెందాలంటే విజయవాడ మహా నగరపాలక సంస్థగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. విజయవాడను గ్రేటర్‌గా మార్చేందుకు తన వంతు కృషి చేస్తానని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ గ్రేటర్‌గా మారితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విజయవాడ పరిధిలో ప్రస్తుత జనాభా 13 లక్షలు కాగా గ్రేటర్ నగరపాలక సంస్థలో ఈ ప్రాంతాలన్నీ కలిస్తే జనాభా 25 లక్షలకు చేరుకుంటుంది. విజయవాడ పరిధిలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయి. గ్రేటర్‌గా మార్పు చెందితే నియోజకవర్గాల సంఖ్యా పెరిగే అవకాశముంది. అంతేకాదు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు సైతం పెరుగుతాయి. దీంతో ఆయా పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అవకాశం లభిస్తుంది. విజయవాడ నగరం రాజధాని అమరావతికి కూతవేటు దూరంలో ఉంది. భవిష్యత్తులో విజయవాడ, అమరావతి జంట నగరాలుగా అభివృద్ధి చెందే వెసులుబాటు ఉంది. విజయవాడ నగరం గ్రేటర్ అయితే చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ భూముల రేట్లు పెరిగి స్థిరాస్తి వ్యాపారం పుంజుకుంటుంది. దీంతో నగరం మరింత విస్తరించి ప్రగతి పరుగులు పెడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యం !

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, డిసెంబర్ 7 ప్రభాతవార్త** వచ్చే ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రక ృతి వ్యవసాయం రైతులు చేపట్టేలా అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి విజయ్‌కుమార్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌లతో కలసి కుప్పం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ప్రకృతి వ్యవసాయం విస్తరణపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల మాట్లాడుతూ రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన పెంచాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వారికి తెలియజేయాలన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఖర్చు తగ్గి ప్రజలు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకునేలా అలవాటు చేయాలన్నారు. ఇందుకు క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

# కుప్పం ప్రజల ఆరోగ్యంపై నారాభువనేశ్వరి ప్రత్యేక శ్రద్ధ

## - హైదరాబాద్ ఐఐటి వారిచే ఆధునాతన నీటి నాణ్యత పరిశీలన యంత్రం అందజేత !!

**కుప్పం, డిసెంబర్ 7 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కుప్పం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నారా భువనమ్మ చొరవతో కుప్పానికి ఆధునాతన నీటి నాణ్యత పరిశీలన యంత్రం చేరుకుంది. హైదరాబాద్ ఐఐటికి చెందిన అభిలాష్ ఈ ఆధునాతన యంత్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్‌కు అందజేశారు. గతంలో కుప్పంలో నారా భువనమ్మ పర్యటన సందర్భంగా ఈ ప్రాంత ప్రజలు అధికంగా ఫ్లోరైడ్, కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు ఆమె దృష్టికి వచ్చింది. ముఖ్యంగా తాగునీటి కాలుష్యంతో ఈ సమస్య తలెత్తుతోందని భావించి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఆధునాతన రీతిలో తాగునీటిని పరీక్షించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ఐఐటి వారిని ఆమె సంప్రదించి ఆధునాతన నీటి నాణ్యత పరిశీలన యంత్రాన్ని కుప్పంకు అందించారు. త్వరలోనే సిబ్బందికి ఈ యంత్రం వాడకంపై శిక్షణ కల్పించి గ్రామాల్లో నీటి నాణ్యతను పరీక్షించనున్నట్లు ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ఈసందర్భంగా నారా భువనమ్మ, హైదరాబాద్ ఐఐటి వారికి కుప్పం ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సలహాదారు నరేష్ చారి పాల్గొన్నారు.


ప్రభుత్వ విప్ డా॥ కంచర్లశ్రీకాంత్‌కు నీటి నాణ్యత యంత్రం అందిస్తున్న ఐఐటి ప్రతినిధి

# 13న అనంతకు వైఎస్ జగన్ ?

## రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వం వైఖరి నిరసిస్తూ వైసిపి ర్యాలీ కి కార్యాచరణ

**అనంతపురం, డిసెంబర్ 07 ప్రభాతవార్త బ్యూరో** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 13 తేదీన అనంతపురం కు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉద్యమాలకు పుట్టినిల్లు అయిన అనంతపురం నుంచి సమర శంకారం పూరించేందుకు వైయస్ జగన్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలియ వచ్చింది. రైతులు సమస్యలపై నిర్వహించే అనంతపురంలో నిర్వహించే భారీ ప్రదర్శనలో పాల్గొని రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వం స్పందించే విధంగా ఒత్తిడి తేవాలనే ఆలోచనలో ఉన్నారు. అయితే వైసిపి అధినేత వైఎస్ జగన్ జిల్లా పర్యటన సంబంధించి అధికారికంగా ఎవరు ప్రకటించలేదు.. వైసీపీ జిల్లా నేతలు శనివారం ఇక్కడ విలేకర్ల సమావేశం నిర్వహించినప్పటికీ ఆ సమావేశంలో వైయస్ జగన్ జిల్లా పర్యటన సంబంధించి ఎవరు ప్రకటించలేదు.. ఇదిలా ఉండగా ఈనెల 13వ తేదీన రైతుల సమస్యలపై రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వైసిపి ప్రదర్శన నిర్వహించి ఆయా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని ఆ పార్టీ నిర్ణయించిన విషయం తెలిసిందే. రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర, రైతుకు 20,000 పెట్టుబడి సాయం, పంటల బీమా పునరుద్ధరణ తదితర డిమాండ్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైసీపీ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. గత బుధవారం తాడేపల్లిలో వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల వైసీపీ అధ్యక్షులు, ఇతర పార్టీ నేతలతో సమావేశము నిర్వహించి భవిష్యత్తులో చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించారు. అందులో భాగంగా ఈనెల 13వ తేదీన రైతు సమస్యలపై జిల్లా కేంద్రాల్లో ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని, డిసెంబర్ 27 తేదీన రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు, జనవరి 3న ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవన బకాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు వైసీపీ సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో కార్యక్రమాలు నిరసన కార్యక్రమాలు



నిర్వహించేందుకు వైసిపి నేతలు, కార్యకర్తలు సమావేశం చేస్తున్నారు. కాగా అనంతపురం జిల్లా వైసీపీ కార్యాలయంలో శనివారం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి , వైసిపి కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 13న రైతు సమస్యలపై నిర్వహించే ర్యాలీలో రాష్ట్రంలో కూటమి భాగస్వామ్య పార్టీలు కాకుండా అన్ని పక్షాలు, మేధావులు, రైతు సంఘాలు పాల్గొనాలి విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది అన్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో కిసాన్ రైలును పునరుద్ధరించాలి. వైసీపీ హయాంలో కిసాన్ రైలు 50 శాతం సబ్సిడీతో వస్తే.. ఇప్పుడా పరిస్థితి లేదు అని చెప్పారు. అనంతపురం జిల్లాలో పండ్ల తోటలు అధికం. గిట్టుబాటు ధరతో పాటు మార్కెట్ సౌకర్యం కల్పించాలి. కిసాన్ ఉడాన్ కింద విమానాల ద్వారా సరుకు తరలించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

# యువగళం పాదయాత్ర హామీని నెరవేర్చిన మంత్రి నారా లోకేష్

## -కొవిడ్‌తో తండ్రిని, ఆస్తిని కోల్పోయిన అక్కాచెల్లెళ్ల చదువులకు సాయం



**మంగళగిరి,డిసెంబర్ 7,ప్రభాతవార్త :** ప్రజాజీవితం అంటే కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉండి, వారి కన్నీరు తుడవడమే అని నిరూపిస్తున్నారు. విద్యఐటి శాఖలమంత్రి నారా లోకేష్. కోవిడ్ మహమ్మారితో తండ్రిని, ఉన్న ఆస్తిని కోల్పోయిన అకాచెల్లెళ్ళకు అన్నగా అండగా ఉంటానని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని విద్య,.ఐటి శాఖలమంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారు. నంధ్యాల యువగళం సభలో పురంధేశ్వరీ అనే బిటెక్ విద్యార్థిని కన్నీటీపర్యంతం అవుతూ యువనేతకు తమ కష్టాలు చెప్పుకున్నారు. కరోనాతో తండ్రి చనిపోగా ఉన్న ఆస్తిని వైద్యానికి ఖర్చు చేశామని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో తాను, తన సోదరి స్నేహలత మధ్యలోనే చదువును ఆపేయాల్సి వచ్చిందన్నారు. వారి కష్టాలను విని చలించిపోయిన యువనేత.. అన్నగా అండగా ఉంటానని, ఇద్దర్ని చదివించే బాద్యత అన్నగా తాను తీసుకుంటానని సభలో హామీ ఇచ్చారు. దీంతో ఆమె సోదరి స్నేహలతకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ఉచితంగా విద్య అందిస్తున్నారు. పురంధేశ్వరీ ఇంజనీరింగ్‌కు అయ్యేఫీజును భరిస్తున్నారు. ఈ మేరకు డిసెంబర్ 6వ తేదిన కాలేజీ ఫీజు రూ.1,45,000లను చెల్లించారు. మానవత్వంతో స్పందించి తమకు అన్నగా అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌కు పురంధేశ్వరీ, స్నేహలత కృతజ్ఞతలు తెలిపారు.

# ఆద్యంతం రసభరితం కృష్ణవేణి సంగీత నీరాజనం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 7, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కేంద్ర పర్యాటక శాఖ సంయుక్తంగా 2 రోజులపాటు నిర్వహించే కృష్ణవేణి సంగీత నీరాజనం శనివారం ప్రారంభమైంది. పవిత్ర దుర్గాఘాట్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ గాత్రసంగీత కళాకారులు పాల్గొన్నారు. విజయవాడ కళాకారుల త్యాగజార పంచరత్న కీర్తనల ఆలాపన, కర్నాటక సంగీత గానామృతం ఈ ఉత్సవంలో భక్తులను మైమరపించింది. ప్రముఖ వాగ్గేయకారుల కీర్తనలను సంగీత విద్వాంసులు మల్లాది సూరిబాబు, మల్లాది శ్రీరామ్ ప్రసాద్, మల్లాది రవికుమార్, మల్లాది మోదుమూడి సుధాకర్, పోవూరి గౌరీనాథ్, పోవూరి గాయత్రి, విష్ణుబొట్ల కృష్ణవేణి, మల్లాది కార్తిక త్రివేణి, నరసమ్మ బృందం కీర్తనలను ఆలపిస్తు భక్తులను రంజింపచేశారు. ఆంధ్రప్రదేశ్ సంగీత సంపదను ఈ కార్యక్రమం ద్వారా మరోమారు భక్తులకు అందిస్తున్నట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. ఈ కార్యక్రమం ఆదివారం 8వ తేదీ ఉదయం 8 నుండి 10.30 వరకు మహామండపంలోని 7వ అంతస్తులోని కళావేదికపై జరుగుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ సంగీత నీరాజనంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. దుర్గమ్మఆలయంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామివార్లకు శనివారం షష్టి సందర్భంగా నేత్రపర్వంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణోత్సవం నిర్వహించిన అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. దుర్గమ్మను శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె సురేష్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



శ్రీవల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణోత్సవం

# విద్యుత్ రంగంలో వినూత్న సంస్కరణలు: సిఎం చంద్రబాబు

## ఇంధన సామర్థ్య ఊర్జావీర్ కార్యక్రమాన్ని కేంద్ర ఇంధన శాఖ మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్‌తో కలిసి ప్రారంభించిన ముఖ్యమంత్రి

**విజయవాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు రంగంలో వినూతన్న సంస్కరణలు తీసుకుని వస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. సరికొత్త నైపుణ్యాలు నేర్చుకుంటేనే ప్రపంచంతో పోటీ పడగల మన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్తు రంగంలో పనిచేసే వారికి మంచి నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు. నూతన నిపుణతలు మన దగ్గర ఉన్నప్పుడే ప్రపంచంతో పోటీ పడగలమన్నారు. ఇంధన సామర్థ్యం , సుస్థిరతను పెంపొందించే ప్రయత్నాలలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వ పిఎస్‌యుల క్రింద ఒక జెవి అయిన ఎనర్జీ ఎఫిషియోన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సహకారంతో, వ్యక్తులకు సాధికారత కల్పించే లక్ష్యంతో ఉర్జవీర్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంధన సమర్థవంతమైన ఉపకరణాలను ప్రోత్సహించ డానికి, విక్రయించడానికి, ఆర్థికాభివృద్ధితో పాటు శక్తి, పర్యావరణ పరిరక్షణ రెండింటికీ ఇది దోహదపడుతుంది.ఎ. ఉర్జవీర్‌లో భాగంగా ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌లకు ఎలక్ట్రికల్ ఉపకరణాల్లో ఇంధన సామర్థ్యంపై శిక్షణ ఇస్తారు కృష్ణా జిల్లా పోరంకిలో శనివారం ఉర్జవీర్ కార్యక్రమాన్ని కేంద్ర ఇందన శాఖ మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు, తొలుత విద్యుత్‌ను ఆదాచేసే ఉపకరణాలను ప్రదర్శించి అధికారులు వివరించారు. ఇంధన సామర్థ్య పెంపు విధానాల ఫలితాలను వివరించారు.

అనంతరం జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.


అంగన్‌వాడీ మహిళకు ఇండక్షన్‌స్టౌవ్,కుక్కరు అందిస్తున్న కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్

# రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భారీ సమావేశాలు

విజయవాడ డిసెంబర్7 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా శనివారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల భారీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. 45094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. కడప మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యార్హతలు గల ఉపాధ్యాయులు ఉన్నారని మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరు జిల్లా నవాబుపేటలోని బీవీఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి హాజరైనారు.

8-12Pg5exN.qxd:8-12Pg5exN.qxd 1/1/02 5:57 AM Page 1





# హోంశాఖను పట్టుబడుతున్న ఏక్‌నాథ్‌షిండే

**ముంబయి, డిసెంబరు 7:** మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటుపై ఉన్న అనిశ్చితి తొలగిపోతే ఇపుడు కేబినెట్‌కూర్పుపైనే సర్వత్రా ఉత్కంఠ నడుస్తోంది. అజిత్‌పవార్, ఏక్‌నాథ్‌షిండేలకు డిప్యూటీ సీఎంహోదా కల్పించారు. మహాయుతిలో ఇపుడు మంత్రిత్వశాఖల కేటాయింపులపైనే చర్చలు కొనసాగుతున్నాయి. షిండేకు సన్నిహితునిగా పేరున్న ఎన్సీపీ ఎమ్మెల్యే భరత్ కేబినెట్‌కూర్పుపై కీలక వ్యాఖ్యలుచేసారు. తనకు హోంశాఖను అప్పగించాలని మాజీ సీఎం ఏక్‌నాథ్‌షిండే డిమాండ్ చేసారని శివసేన ఎమ్మెల్యే భరత్ గోగవాలే అన్నారు. ఏక్‌నాథ్ షిండే సీఎంగా ఉన్న సమయంలోప్రస్తుత సీఎం దేవేంద్రఫడ్నవిస్‌కు హోంశాఖ అప్పగించిన అంశం గుర్తుచేసారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు ముందే డిసెంబరు 11-16 మధ్యలో కేబినెట్ విస్తరణ ఉంటుందని తెలిపారు. నాగ్‌పూర్‌లో డిసెంబరు 16నశాసనసభ శీతకాల సమావేశాలుప్రారంభం అవుతున్నాయి. మహాయుతి ప్రభుత్వంలో శివసేనకు ఉన్న శాఖలు మార్చేందుకు కూటమిలోప్రయత్నాలు జరుగుతున్నాయని శివసేన ఎమ్మెల్యే ఆరోపించారు. షిండే నేతృత్వంలోని గత ప్రభుత్వంలో మాదిరిగానే ఎన్సీపీ తమదగ్గరున్న ఆర్థికశాఖను, బిజెపి హోంశాఖను నిలబెట్టుకునే అవకాశాలున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. శివసేనకు పట్టణాభివృద్ధి, రెవెన్యూ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఢిల్లీని నియంత్రిస్తున్న గ్యాంగ్‌స్టర్లు

## ఆరోపించిన ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** దేశ రాజధానిలో జరుగుతున్న వరుస హత్యలపై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఒకే రోజు మూడు వేర్వేరు ప్రాంతాల్లో చోటుచేసుకున్న హత్య ఘటనల గురించి మాట్లాడుతూ ఢిల్లీని గ్యాంగ్‌స్టర్లు నియంత్రిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ శాంతి భద్రతలు దెబ్బతింటున్నా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో వరుస హత్యలు జరుగుతుంటే అమిత్ షా మాత్రం ఎన్నికల బిజీలో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. దేశరాజధానిలో శాంతి భద్రతల పూర్తి బాధ్యత ఆయనదేనని అన్నారు. ఘటనలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ నేరస్తులు ఇంత నిర్భయంగా ఎలా హత్యలకు పాల్పడుతున్నారని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఢిల్లీలో జరుగుతున్న హత్య కేసు నిందితులను పోలీసులు అరెస్ట్ చేస్తున్నప్పటికీ దాని వెనుక ఉన్న సూత్రధారులను మాత్రం పట్టుకోలేకపోతున్నారని దుయ్యబట్టారు. గత కొద్దిరోజులుగా ఢిల్లీలోని వ్యాపారస్థులకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని దీని వల్ల వారు దేశ రాజధానిని వదిలి, ఇతర ప్రాంతాలకు తరలి వెళుతున్నారనని అన్నారు. ఢిల్లీలో వ్యాపారులకు, మహిళలకు, ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీసు వ్యవస్థ కూడా విఫలమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడి ఓటర్లు పాఠశాలలు, ఆసుపత్రులను చక్కదిద్దే బాధ్యతను మాకు అప్పగించారు. బిజెపికి వారు ఇచ్చిన ఏకైక బాధ్యత శాంతి భద్రతల పరిరక్షణ మాత్రమే. వీటిని కూడా కేంద్ర ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతోంది అని కేజ్రీవాల్ అసహనం వ్యక్తం చేశారు. శనివారం ఈశాన్య ఢిల్లీలోని షహదారాలో మార్నింగ్ వాక్‌కు వెళ్లిన సునీల్ జైన్ అనే వ్యాపారిని బైక్‌పై వచ్చిన దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. మరో ఘటనలో దక్షిణ ఢిల్లీలోని గోవింద్‌పురిలో మరుగుదొడ్డి పరిశుభ్రతపై ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి కత్తిపోట్లకు గురై ప్రాణాలో కోల్పోయాడు. మరోవైపు ఓ కుమారుడు తన తల్లిని దారుణంగా హత్య చేసన ఘటన చోటుచేసుకుంది.

# అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయం



## ఇవిఎంలపై అనుమానాలున్నాయి

## నిరసన వ్యక్తం చేసిన మహారాష్ట్ర ప్రతిపక్ష నేత ఆదిత్యథాకరే

**ముంబయి, డిసెంబరు 7:** మహారాష్ట్రలో మహాయుతి కూటమి నేతృత్వంలోని ప్రభుత్వం కొలువుతీరిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. నేడు జరగాల్సిన ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రతిపక్ష కూటమి మహావికాస్ అఘాడీ ఎమ్మెల్యేలు బహిష్కరించనున్నారు. ఈ విషయాన్ని శివసేన, మాజీ మంనరతి ఆదిత్యథాకరే వెల్లడించారు. ఎంవిఎలో భాగమైన శివసేన ఎమ్మెల్యేలు నేడు మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేయడం లేదు. ఇవిఎంలపై మాకు అనేక అనుమానాలు ఉన్నాయి. అందుకు నిరసనగా నేడు ప్రమాణస్వీకారం చేయడంలేదు. ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఫలితాలపై ప్రజలు సంతృప్తిగా లేరు. ఇవిఎంల విషయంలోను తప్పు జరిగింది. ప్రజలిచ్చిన తీర్పు అయితే వారంతా సంతోషంగా ఉండేవారు. అలా జరగలేదు కాబట్టే ఎక్కడా విజయోత్సవాలు కనిపించడంలేదు అని ఆదిత్య థాకరే తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదిత్య చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సిఎం, ఎన్సీపి అధినేత అజిత్ పవార్ స్పందించారు. ఆయన చేసిన ఆరోపణలను ఖండించారు. ప్రతిపక్ష కూటమి నేత చేస్తున్న ఆరోపణలకు తావులేదు. అవసరమయితే న్యాయ స్థానాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలి అని సూచించారు. నేడు ఎమ్మెల్యేలుగా దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్‌తో సహా పలువురు ప్రమాణం చేశారు.

కాగా 288 స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 230 సీట్లను సొంతం చేసుకున్న మహాయుతి కూటమి దేవేంద్ర ఫడ్నవీస్‌కు సిఎం బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రంలో ప్రస్తుతం శాసనసభ ప్రత్యేక సమావేశాలు జరుగుతున్నాయి. స్పీకర్‌గా బాధ్యతలు ఎవరు స్వీకరించనున్నారనే అంశంపై చర్చలు జరుగుతున్నాయి. మరో రెండు రోజుల్లో నూతన స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. అప్పటివరకు ప్రొటెం స్పీకర్‌గా కాళీదాస్ కొలంబ్కర్‌ను గవర్నర్ సిపి రాధాకృష్ణన్ నియమించారు.



# పార్క్‌లో ఫ్రీ పాల్ టవర్ నుంచి పడి బాలుడి మృతి

## రూ.2,624 కోట్ల నష్టపరిహారం ఇవ్వాలంటూ ఆదేశించిన ఫ్లోరిడా కోర్టు

**వాషింగ్టన్, డిసెంబరు 7:** అమెరికాలోని ఓర్లాండ్‌లోని ఓ పార్క్‌లో ఫ్రీ పాల్ టవర్ నుంచి పడి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ కేసుకు సంబంధించి ఫ్లోరిడాలోని న్యాయస్థానం సంచలనమైన తీర్పు ఇచ్చింది. మృతుడి కుటుంబానికి రూ.2,624 కోట్లు ఇవ్వాలని ఆదేశించింది. టైర్ సాంప్సన్ (14) అనే బాలుడు 2022లో తన ఫుట్‌బాల్ టీమ్‌తోకలిసి ఐకాన్ పార్క్‌కు వెళ్లాడు. ఆ సమయంలో ఫ్రీ పాల్ టవర్ ఎక్కాడు. ఒక రైడ్‌లో ఒక రైడ్‌లో 129 కిలో గ్రాములు బరువు మాత్రమే టవర్ మోయగలదు. అయితే సాంప్సన్ బరువు 173 కిలో గ్రాములు. బరువు ఎక్కువగా ఉన్నప్పటికీ సిబ్బంది ఆ బాలుడిని రైడ్‌కు వెళ్లేందుకు అనుమతించారు. అయితే రైడ్ సమయంలో సాంప్సన్ పెట్టుకున్న సీటుబెల్టు ఊడిపోవడంతో అతడు 70 అడుగుల దూరంలో ఎగిరిపడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ క్రమంలో బాధితులు ఫ్లోరిడాలోని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కార్పొరేషన్ నిర్లక్ష్యం వల్లే సాంప్సన్ మృతి చెందారు. రైడ్‌కు సంబంధించిన తయారీదారులు ప్రయాణికుల భద్రత కంటే లాభాల మీదనే దృష్టి సారించారు. అందువల్లే బాలుడు మృతి చెందాడు. దీనికి తగిన పరిణామాలు వారు ఎదుర్కోవాలి అని బాధితుల తరఫు న్యాయవాదులు వాదించారు. విచారణ జరిపిన న్యాయస్థానం తాజాగా తీర్పును వెలువరించింది. మృతుడి కుటుంబసభ్యులకు 310 మిలియన్ డాలర్లు పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. కార్పొరేషన్లు భద్రత విషయంలో జవాబుదారీతనం తీసుకురావాలనే ఈ తీర్పునిస్తున్నట్లు అందులో వెల్లడించింది. దీంతో రైడ్ తయారీ, నిర్వాహక సిబ్బంది మృతుడి తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి 155 మిలియన్ డాలర్లు చొప్పున అందించనున్నారు.

# బాలికపై హత్యాచార దోషికి మరణశిక్ష

## 61 రోజుల్లోనే విచారణపూర్తి చేసిన బెంగాల్ కోర్టు

**కోల్‌కత్తా, డిసెంబరు 7:** తొమ్మిదేళ్ల బాలికపై అత్యాచారంచేసి హత్యకు పాల్పడిన 19 ఏళ్ల వ్యక్తికి పశ్చిమబెంగాల్‌కోర్టు మరణశిక్ష విధించింది. నేరం చోటుచేసుకున్న నాటినుంచి కేవలం 61 రోజుల్లోనే విచారణపూర్తిచేసి శిక్ష విధించడం రికార్డు సృష్టించింది. దక్షిణ 24 పరగణాల జిల్లా జయనగర్‌లో అక్టోబరు 4న ట్యూషన్‌నుంచి వస్తున్న తొమ్మిదేళ్ల బాలికను ముస్తాకిన్ షర్దార్ నిర్బంధించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆపై చంపేశాడు. అప్పటికే ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యురాలి హత్యచార ఘటనతో రాష్ట్రం అట్టుడికిపోతోంది. దీనితో ఈ బాలిక కేసులో పోలీసులు సిసిపుటేజి ఆధారంతో నిందితుడిని కేవలం రెండున్నర గంటల్లోనే అరెస్టుచేసారు. అతడిచ్చిన వివరాలతో బాలిక మృతదేహాన్ని అదేరోజు రాత్రి స్వాధీనంచేసుకున్నారుజ. మిగతా ఆధారాలతో 25 రోజుల్లో దర్యాప్తుపూర్తి చేసి బారుయిపూర్ పోక్సోకోర్టులో గత అక్టోబరు 30న ఛార్జిషీట్ వేసారు. దోషి ముస్తాకిన్ సర్దార్‌కు మరణశిక్ష విధిస్తూ న్యాయమూర్తి సుబ్రతా ఛటర్జీ తీర్పు చెప్పారు. రాష్ట్రచరిత్రలోనే ఇదొక రికార్డని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. పోలీసులు, న్యాయాధికారుల కృషిని ఆమె ప్రశంసించారు.

## దేశ ప్రజలకు దక్షిణ కొరియా అధ్యక్షుడు బహిరంగ క్షమాపణ

# మళ్లీ ఆ తప్పు చేయను.. క్షమించండి

**సియోల్, డిసెంబరు 7:** 'ఎమర్జెన్సీ మార్షల్ లా' ప్రకటనతో చిక్కుల్లో పడిన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు పదవీ గండం ముంచుకొస్తోంది. ఆయనపై విపక్షాలు తీసుకొచ్చిన అభిశంసన తీర్మానంపై మరికొన్ని గంటల్లో పార్లమెంట్‌లో ఓటింగ్ జరగనుంది. ఈ పరిణామాల నేపథ్యంలో యూన్ ఓ టెలివిజన్ ఛానల్‌లో మాట్లాడుతూ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ తెలిపారు. ఇంకోసారి ఇలాంటి తప్పు చేయనని వెల్లడించారు. 'ఆ ప్రకటన కోసం నా రాజకీయ, చట్టపరమైన బాధ్యతను తప్పించుకోలేను. మార్షల్ లా కారణంగా ఆందోళనకు, తీవ్ర అసౌకర్యానికి గురిచేసినందుకు గానూ క్షమాపణలు తెలియజేస్తున్నా. ఇంకోసారి ఎమర్జెన్సీ విధించే ప్రయత్నం చేయబోనని హామీ ఇస్తున్నా' అని అధ్యక్షుడు యూన్ వెల్లడించారు. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ.. యూన్ సుక్ యోల్ ఇటీవల 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో పార్లమెంట్‌లో ఓటింగ్ పెట్టి అత్యవసర స్థితికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించారు. గంటల వ్యవధిలోనే ఎమర్జెన్సీని ఎత్తివేశారు. చేసేదేం లేక వెనక్కి తగ్గిన అధ్యక్షుడు తన ప్రకటనను విరమించుకున్నట్లు తెలిపారు.



ఈ పరిణామాలతో దేశవ్యాప్తంగా ఆయనకు వ్యతిరేకత ఎదురైంది. అధ్యక్షుడు పదవి నుంచి దిగిపోవాలని పట్టుబట్టిన విపక్షాలు పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన తీర్మానం తీసుకొచ్చారు. అటు సొంత పార్టీ నుంచి కూడా ఆయనకు మద్దతు కరవైంది. శనివారం సాయంత్రం 5 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) దక్షిణ కొరియా పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమై అభిశంసన తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నది. దీని నుంచి గట్టేక్కాలంటే 300 మంది సభ్యులు ఉన్న దేశ పార్లమెంట్‌లో 200 మంది యూన్‌కు అనుకూలంగా ఓటేయాలి. ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ, ఇతర చిన్న విపక్ష పార్టీలంతా కలిపి 192 మంది ఉన్నారు. ఇటీవల అధ్యక్షుడి ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తీసుకొచ్చిన తీర్మానం 190-0తో నెగ్గింది. దీంతో ఆయనను పదవి నుంచి తొలగించడం ఖాయంగానే కనిపిస్తోంది.

# బంగ్లాలో మరో ఇస్కాన్ మందిరంపై దాడులు



**ఢాకా, డిసెంబరు 7:** బంగ్లాదేశ్‌లోమరో ఇస్కాన్ మందిరంపై యూనస్ మద్దతుదారులు దాడులు చేసారు. ఇస్కాన్ కోల్‌కత్తాప్రతినిధి రాధారమణ్ దాస్ మాట్లాడుతూ మరో కేంద్రంపై దుండగులు దాడిచేసారని ఆరోపించారు. బంగ్లా రాజధాని ఢాకాలో ఉన్న ఇస్కాన్‌కేంద్రంతోపాటు మరో ఆలయంపై దుండగులు దాడిచేసి నిప్పు పెట్టారు. ఈ దాడిలో కేంద్రం పూర్తిగా ధ్వంసం అయింది. ఈ దాడులు ఇకనైనా ఆగేలా అక్కడి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సోషల్‌మీడియా పోస్టులో విజ్ఞప్తి చేసారు. బంగ్లాదేశ్‌లో ఇస్కాన్‌ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్‌కృష్ణ దాస్ గతనెలలో అక్కడ జరిగిన ఒక ర్యాలీలో పాల్గొన్న సమయంలో ఆదేశ జెండాను ఉద్దేశించి పలు వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. దీనితో ఢాకా విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అరెస్టుచేసారు. ఈ ఘర్షణల్లో ఒక న్యాయవాదిప్రాణాలుక ఓల్పోయాడు. దీనితో అంతర్జాతీయ శ్రీకృష్ణసమాజం కార్యకలాపాలపై నిషేధం విధించాలని ఒక న్యాయవాది పిటిషన్ వేయగా బంగ్లాదేశ్ హైకోర్టు కొట్టివేసింది. కృష్ణదాస్ తరపున వాదించేందుకు వచ్చిన ఒక న్యాయవాదిని ఆందోళన కారులు తీవ్రంగా కొట్టగా ఆయన ప్రాణాలు కోల్పోయారు. మరో న్యాయవాదిని స్థానికులు కోర్టుప్రాంగణంలోకి అనుమతించలేదు. ఈ నేపథ్యంలో కోర్టు బెయిల్ పిటిషన్ నెలరోజులపాటు వాయిదా వేసింది. బంగ్లాలోజరుగుతున్న అల్లర్లపై బ్రిటన్ స్పందిస్తూ ఆదేశంలో ఉగ్రదాడులుజరిగే అవకా శం ఉన్నట్లు తమకు సమాచారం వచ్చిందని వెల్లడించింది. రద్దీప్రాంతాలు, మతపరమైన భవనాలు రాజకీయ ర్యాలీలు పర్యాటక ప్రాంతాల్లో తీవ్రవాదులు పెద్ద ఎత్తున దాడులు చేయడానికి కుట్రలు చేస్తున్నారని హెచ్చరించింది.

# ఇష్టపడిన అమ్మాయితో పెళ్లికి ఒప్పుకోని తల్లి అంతమొందించిన కన్నకొడుకు!



**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** నచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకునేందుకు తల్లి ససేమిరా అనడంతోపాటు ఒప్పుకోలేదు. దీంతో అసంతృప్తి చెందిన కొడుకు తనను కనిపెంచిన మమకారాన్ని సైతం మరిచిపోయి కన్నతల్లిని కడతేర్చాడు. ఆ తర్వాత ఆ హత్యను దోపిడీదొంగల పనిగా నమ్మించేందుకు ప్రయత్నించాడు. అయతే దర్యాప్తు చేసిన పోలీసులు చివరకు అతడిని అరెస్టు చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం రాత్రి శావన్ (22) పోలీసులకు ఫోన్ చేశాడు. తన ఇంట్లో దోపిడీ జరిగిందని, తల్లి సులోచన చెవి పోగులు చోరీ చేసిన దొంగలు ఆమెను హత్య చేశారని ఆరోపించాడు. కాగా, పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. ఆ ఇంట్లోని మిగతా వస్తువులు అలాగే ఉండటంతో దోపిడీ జరగలేదని భావించారు. సులోచన హత్యపై అనుమానం వ్యక్తం చేశారు. ఆమె చిన్న కుమారుడు శావన్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. దీంతో అసలు విషయాన్ని బయటపెట్టాడు. మరోవైపు సులోచన పెద్ద కుమారుడైన కపిల్ (27)కు పెళ్లి సంబంధం కుదిరిందని పోలీసులు తెలిపారు. దీంతో చాలాకాలంగా తెలిసిన అమ్మాయిని తాను కూడా పెళ్లి చేసుకుంటానని శావన్ తల్లితో అన్నట్లు చెప్పారు. దీనికి ఆమె నిరాకరించిందని, ఆ అమ్మాయిని పెళ్లి చేసుకుంటే ఆస్తిలో వాటా ఇవ్వనని తెగేసి చెప్పిందన్నారు. ఈ నేపథ్యంలో శావన్ పథకం ప్రకారం తల్లిని హత్య చేశాడని పోలీసు అధికారి తెలిపారు. ఆ తర్వాత చెవి పోగులు తొలగించి దొంగల పనిగా నమ్మించేందుకు ప్రయత్నించాడని చెప్పారు. శావన్‌ను అరెస్టు చేసినట్లు వెల్లడించారు.


# ఛాన్స్‌వస్తే చేసి చూపిస్తా..ఇండియా కూటమికి నేతృత్వంపై మమతా బెనర్జీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** కేంద్రంలోని ఎన్డీయే కూటమికి వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియా కూటమిలో లుకలుకలు బయటపడుతున్నాయి. ఇపుడు నాయకత్వ బాధ్యతల్లో మార్పురావాలని కూటమి పార్టీలు భావిస్తున్నాయి. ప్రతిపక్ష కూటమికి అవకాశం వస్తే తాను సమర్థంగా నాయకత్వం వహిస్తానని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించడంపై విపక్షంలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. దీదీకి ఆ బాధ్యతలు అప్పగించడంపై కాంగ్రెస్‌నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. మరోవైపు ఆమెకు సమాజ్‌వాదిపార్టీ, థాకరే శివసేనలు మద్దతిస్తున్నారు. దీనితో కూటమిలో గందరగోళ వాతావరణం నెలకొంది. సీఎం మమతకు కూటమి బాధ్యతలు అప్పగించేందుకు మేం పూరినత మద్దతు చెపుతున్నామని ఎందుకంటే ఆమె నేతృత్వంలోని టిఎంసి బెంగాల్‌లో బిజెపికి గట్టిపోటీ ఇస్తోందని, ఆపార్టీని నిలువరించడంలో సమర్థంగా పనిచేస్తోందని అన్నారు. ఈ అంశాలను పరిశీలించే నేతలంతా సమగ్ర చర్చలు జరపాలని, ఆమెకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు సమాజ్‌వాది పార్టీప్రతినిధి ఉదయ్‌వీర్‌సింగ్ అన్నారు. హర్యాన, మహారాష్ట్ర ఎన్నికల్లో కూటమి విజయం సాధించకపోవడానికి కారణం కాంగ్రెస్సేనని ఆరాష్ట్రాల్లో ఆశించిన ఫలితాలు సాధించలేకపోయిందని అన్నారు. ఆ తప్పిదాలకు బాధ్యతకూడా వారిదేనని ఆయన అన్నారు. ఆర్జేడి స్పందిస్తూ ఇండియా కూటమికి బీహార్ మాజీ సీఎం లాలూప్రసాద్‌యాదవ్ సరైన రూపశిల్పి అవుతారనివెల్లడించింది. కాంగ్రెస్ ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని, రెండు రాష్ట్రాల ఎన్నికల్లో కూటమి భాగస్వాములకు చోటివ్వలేదని, లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలవేళ ఆ పార్టీ మిత్రపక్షాలమాట విని ఉంటే ఫలితాలు భిన్నంగా ఉండేవని, సిపిఐ జనరల్ సెక్రటరీ డి.రాజా మండిపడ్డారు. మమతకు బాధ్యతలు ఇవ్వడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించిందని, మమత చెప్పినట్లు ఆమె పార్టీనడుస్తుందని అదేవిధంగా మేం కూడా మా పార్టీనిర్ణయాలనే పాటిస్తామని తన మనసులోని మాట బయట పెట్టింది. ఈపరిణామాలపై థాకరే శివసేననేత సంజయ్‌రౌత్ కూడా స్పందించారు. ఇండియా కూటమిలో టిఎంసి అధినేత్రి ప్రధాన భాగస్వామి కావాలని కోరుకుంటున్నామని, ఆస్థానంలో ఆమె కానీ అరవింద్ కేజ్రీవాల్, శివసేన ఎవరున్నా మేమంతా కలిసే ఉంటామని ఈ విషయమై మమతా దీదీతో చర్చలు జరిపేందుకు త్వరలో కోల్‌కత్తా వెళతామని అన్నారు.

# డిసెంబరు 21 ప్రపంచ ధ్యాన దినోత్సవం

## ఐక్యరాజ్యసమితి ఏకగ్రీవ ఆమోదం



**న్యూయార్క్, డిసెంబరు 7:** ఈ ఆధునిక యుగంలో నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే వారికి మానసిన ప్రశాంతత కోసం యోగా, ధ్యానం వంటివి అవసరమని చాలామంది నిపుణులు చెబు తుంటారు. ఈ క్రమంలోనే యోగాను విశ్వవ్యాప్తం చేసేందుకు పదేళ్ల కిందట భారత్ చేసిన ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితి ఆమోదించి యేటా యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. తాజాగా ధ్యాన దినోత్సవం కూడా నిర్వహించేందుకు భారత్ సహా కొన్ని దేశాలు తీర్మానం తీసుకొచ్చాయి. దీనికి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. డిసెంబరు 21 తేదీని 'ప్రపంచ ధ్యాన దినోత్సవం'గా నిర్ణయించింది.

ఈ విషయాన్ని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'సమగ్ర శ్రేయస్సు, అంతర్గత పరివర్తన కోసం ఒక రోజు..! యేటా డిసెంబరు 21న ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించుకునేందుకు భారత్ సహా ఇతర దేశాలు తీసుకొచ్చిన తీర్మానాన్ని ఐరాస ఆమోదించింది. వసుధైక కుటుంబం అనే సూత్రాన్ని బలంగా విశ్వసించే భారత్.. ప్రపంచ శ్రేయస్సు కోసం పాటుపడుతోంది. డిసెంబరు 21వ తేదీకి ఓ ప్రత్యేకత ఉంది. భారత సంప్రదాయం ప్రకారం శీతాకాల అయనాంతం అంటే ఉత్తరాయనంలో అడుగు పెట్టే రోజు ఇది. చాలా పవిత్రమైన రోజు' అని ఆయన రాసుకొచ్చారు.

ఈ సందర్భంగా పదేళ్ల క్రితం ఐరాసలో యోగాపై భారత్ చేసిన ప్రతిపాదనను గుర్తు చేసుకున్నారు. వేసవి అయనాంతం అంటే దక్షిణా యంలోకి ప్రవేశించేరోజు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని చేసిన ప్రతిపాదనకు 2014లో ఐరాస ఆమోదం తెలిపిందన్నారు. గత దశాబ్దకాలంలో ఇది ఉద్యమంలా మారిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది యోగాను తమ రోజువారీ జీవితంలో భాగం చేసుకున్నారన్నారు. ధ్యాన దినోత్సవ నిర్వహణ కోసం లిచిటెన్‌స్టీన్ తీర్మానం తీసుకురాగా భారత్‌తోపాటు శ్రీలంక, నేపాల్, మెక్సికో, ఆండోరా, బంగ్లాదేశ్, లగ్జెంబర్గ్, పోర్చుగల్, బల్గేరియా వంటి దేశాలు కో-స్పాన్సరర్‌గా ఉన్నాయి. 193 మంది సభ్యులున్న ఐరాస జనరల్ అసెంబ్లీ శుక్రవారం (స్థానిక కాలమానం ప్రకారం) సమావేశమై దీన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

# ఎంవిఎలో విభేదాలు షురూ: కూటమికి సమాజ్‌వాది గుడ్‌బై



**ముంబయి, డిసెంబరు 7:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయిన మహావికాస్ అఘాడిలో పార్టీల మధ్య విభేదాలు షురూ అయ్యాయి. బాబ్రీ మసీదు కూల్చివేతకు సంబంధించి థాకరే శివసేననేత ఒకరు చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఆ వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డ సమాజ్‌వాదిపార్టీ కూటమి నుంచి వైదొలగాలని నిర్ణయించుకుంది. బాబ్రీ మసీదు కూల్చివేతపై శివసేనయుబిటి ఎమ్మెల్సీ మిలింద్ నర్వేకర్ సామాజికమాధ్యమాల్లో ఈపనిచేసినవారిపట్లనేను గర్వంగా ఉన్నా అని పోస్టుచేసారు. శివసేన వ్యవస్థాపకుడు బాల్‌ఠాక్రే వ్యాఖ్యలుగా ఆయన గుర్తుచేసారు. ఈపరిణామాలపై సమాజ్‌వాదిపార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటిచర్యలకు పాల్పడితే బిజెపికి వారికి తేడా ఏముందని మేం ఇంకా ఎందుకు వారితో కలిసి ఉండాలి అని మహావికాస్ అగాఢినుంచి మేం వైదొలుగుతున్నాం. ఇదే విషయం పార్టీ అధినేతఅఖిలేష్‌యాదవ్‌దృష్టికి తీసుకెళ్లామని ఎస్పీ చీఫ్ అబు అజ్మీ తెలిపారు. ఈ ఎన్నికల్లో ఈ పార్టీ ఎంవికె కూటమితో కలిసి పోటీచేసింది. రెండు అసెంబ్లీస్థానాలు దక్కాయి. ఎస్పీ ప్రకటనపై థాకరే శివసేన ఇంకా స్పందించలేదు. హర్యాన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి ఓటమి నేపథ్యంలోకూటమిలోని లుకలుకలుబయటికి వస్తున్నాయి. కూటమి పనితీరుపై పశ్చిమ బెంగాల్ అధినేత్రి మమతా బెనర్జీ పెదవి విరుస్తున్నారు. ఛాన్స్‌వస్తే ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధమేనని ఆ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించగలనని ఆమె అన్నారు. దీదీ వ్యాఖ్యలపై కూటమిలో భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. సమాజ్‌వాది ఆమెకు మద్దతు ప్రకటించగా కాంగ్రెస్ వ్యతిరేకించింది.



# ఉత్తరగాజాలో ఇజ్రాయెల్ వైమానిక దాడులు

**గాజా, డిసెంబరు 7:** గాజా ప్రాంతంలో ఇజ్రాయెల్ దాడులు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఉత్తరగాజాలోని అద్వాన్ ఆసుపత్రి పరిసరాల్లో ఇజ్రాయెల్ వైమానికి దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో నలుగురు వైద్యసిబ్బంది సహా 29మంది పాలస్తీనా వాసులు మృతిచెందినట్లు అక్కడి అధికారులు తెలిపారు. శిథిలాలకింద చిక్కుకుని చాలామంది గాయపడనట్లు తెలిపారు. ఇజ్రాయెల్ దాడులతో సుమారు లక్షమంది పాలస్తీనియన్లు సరైన ఆహారం వైద్యసదుపాయాలులేక అలమటిస్తున్నారని పాలస్తీనియన్ సివిల్ ఎమర్జెన్సీ సర్వీసెస్ పేర్కొంది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకూ



44,600 మంది పాలస్తీనియన్లు మరణించారని, అందులో మహిళలు పిల్లలు అధికంగా ఉన్నారని ఆవేదన వ్యక్తంచేసింది. ఓవైపు ఒప్పందదిశగా అడుగులు పడుతున్నా దాడులు మాత్రం తగ్గకపోవడం ఆందోళనకరంగా ఉంది.

# పెళ్లికి ముందు వధువు అదృశ్యం.. షాక్ అయిన వరుడు, పోలీసులకు ఫిర్యాదు

**చండీగఢ్, డిసెంబరు 7:** పెళ్లికి ముందు వధువు అదృశ్యమైంది. పైగా పెళ్లి ఏర్పాట్లు కూడా ఎక్కడా కానరాలేదు. దాంతో కుటుంబం, బంధువులతో కలిసి ఊరేగింపుగా చేరుకున్న వరుడు షాక్ అయ్యాడు. వధువు హ్యాండ్ ఇచ్చినట్లు తెలుసుకున్న అతడు చివరకు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. పంజాబ్‌లోని మోగాలో ఈ సంఘటన జరిగింది. జలంధర్‌లోని మాండి యాలీ గ్రామానికి చెందిన 24 యేళ్ల దీపక్ కుమార్ దుబాయ్‌లో పనిచేస్తున్నాడు. మోగాకు చెందిన మనప్రీత్ కౌర్ ఇన్‌స్టాగ్రామ్‌లో అతడికి పరిచయమైంది. అయితే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. కాగా, దీపక్‌కుమార్ నెల రోజుల కిందట దుబాయ్ నుంచి సొంత గ్రామానికి తిరిగొచ్చాడు. మన్‌ప్రీత్‌కౌర్, ఆమె కుటుంబంతో అతడి తండ్రి ప్రేమ్‌చంద్ మాట్లాడి పెళ్లి ఖాయం చేశాడు. అయితే వివాహ వేదిక వద్దకు తీసుకెళ్లేందుకు తమ వారిని పంపిస్తామని చెప్పి నవధువు, ఆమె కుటుంబసభ్యులు కనిపించకుండాపోయారు. వారి ఫోన్లు స్విచ్చాఫ్‌లో ఉన్నాయి. వధువు కుటుంబం పేర్కొన్న పెళ్లి వేదిక 'రోజ్ గార్డెన్ ప్యాలెస్' గురించి స్థానికులను ఆరా తీయగా ఆ పేరుతో ఎలాంటి ఫంక్షన్ హాల్ లేదని తెలుసుకుని షాక్‌అయ్యారు. దీంతో దీపక్ కుమార్ స్థానిక పోలీ సుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. పెళ్లిఖర్చుల కోసం రూ.50,000 మన్‌ప్రీత్ కౌర్‌కు పంపినట్లు ఆరోపించాడు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

## కేడిపిఎం ఉన్నత పాఠశాలలో మెగా పెరెంట్ టీచర్స్ మీట్

7వ పేజీ తరువాయి..

కలిసి పనిచేయాలన్నారు. నిజంగా చెప్పాలంటే ఒక వ్యక్తికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు రెండు కళ్ళ లాంటివారిని సమాజ భాగస్వామ్యంతోనే ఏ రంగమైనా అభివృద్ధి చెందుతుంది అన్నది నిజమని అన్నారు. దీనిని బలంగా విశ్వసిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంతోనే ఏ రంగమైనా అభివృద్ధి చెందుతుంది అన్నది నిజమని అన్నారు. దీనిని బలంగా విశ్వవిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి మోగా పేరెంట్స్ టీచర్ స్ మీటింగ్ ను నిర్వహిస్తోందని అన్నారు. ఈపేరెంట్ టీచర్ మీటింగ్‌లో తల్లిదండ్రులను కూడా భాగంచేయడం స్వయంగా పాల్గొనడం వలన తమ చిన్నారుల విద్యాపరంగా సామాజికంగా ఏ స్థాయిలో ఉన్నారు. అనేది తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి యువ నాయకుడు నారా లోకేష్ పాఠశాల స్థాయి నుంచి విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా పనిచేస్తున్నారని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకంలో ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈకార్యక్రమం విద్యార్ది వ్యక్తిగత అభ్యున్నతితో పాటు పాఠశాల అభివృద్ధి కూడా ఎంతో ఉపయోగింగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదన్నారు. కార్పొరేటర్ లక్ష్మి, టిడిపి నాయకులు పోతున్న రెడ్డి కాళ్ళ శంకర్ తెడ్డు రాజు ప్రధాన ఉపాధ్యాయురాలు సుమతి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పలు వార్డులలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

మేరీ హైస్కూల్ ఎంవీడీఎం స్కూల్ జ్ఞానాపురం 31వ వార్డులో రమాదేవి బానోజి స్కూల్ 32వ వార్డులో రైల్వే స్కూల్ 34వ వార్డ అచియ్యమ్మ పేట స్కూల్ 41జ్ఞానా పురం స్కూల్‌లో జరిగిన తల్లిదం డ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమా వేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తులో తల్లిదండ్రులు ప్రముఖ పాత్ర బవహిస్తారని అదేవిధంగా ఉపాద్యాయులకు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. దక్షిణ నియోజకవర్గం లో ఉన్న ప్రతి స్కూల్లో ఆదర్శంగా తీర్చిద్ది మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ వుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుపై సూచనలు సలహాలను ఎప్పటికప్పుడు అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు, ఉపాద్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మెగా పిటీఎంతో విద్యా ప్రమాణాల మెరుగు..

**మధురవాడ, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

మంచి సమాజాన్ని నిర్మించే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం నర్దేశించిన పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రయోగాన్ని విజయవంతం చెయ్యాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. మధురవాడ చంద్రపాలెం హైస్కూల్‌లో శనివారం జరిగిన మీటింగ్‌కు ముఖ్యఅతిధిగా హాజరై ఆయన మాట్లాడారు. విద్యావ్యవస్థకు పునాదులైన విద్యార్థులు అధాపకులు తల్లి దండ్రులు సమన్వయంతో ముందుకు వెళ్తే అద్భుతమైన ఫలితా లను సాధించవచ్చుని అభిప్రాయపడ్డారు విద్యారంగం పటిష్టానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అందులో భాగంగానే ఉత్తమ విద్యను అందించడానికి 16, 347 టీచర్ పోస్టులతో ప్రకటించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ పై ముఖ్యమంత్రి చం ద్రబాబు మొదటి సంతకం చేశారని వివరించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చంద్రపాలెం స్కూల్ సందర్శించిన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. స్కూల్ కోసం హైవే దాటడానికి విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని రూ.3.28 కోట్లతో ఫుట్ ఒవర్ బ్రిడ్జి నిర్మించనున్నామని ప్రకటించారు. నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చే ప్రభుత్వం కావడం వల్లే చాగంటి కోటేశ్వరరావును ఆ రంగానికి సలహాదారుగా నియమించామని చెప్పారు. 3,200మందికి పైగా విద్యార్థులున్న చంద్రపాలెం స్కూల్‌లో జరిగిన పేరెంట్ టీచర్ మీటింగ్‌కు ఆస్థాయిలో హాజరు లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గంజాయివంటిమత్తు పదార్థాల అలవాట్లపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. స్కూల్ అభివృద్ధి కి పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలు తీసుకోవాలని సూచించారు. ఆంధ్రా యూనివర్సిటీలో 3లక్షల మంది పూర్వ విద్యార్థుల సమాచారాన్ని పొందగలిగారని తెలిపారు. ఈనెల 28, 29 తేదీల్లో భీమిలి హైస్కూల్ వందేళ్ల పండుగ నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమానికి సహకారం అందిస్తామంటూ ఆ స్కూల్ పూర్వ విద్యార్ది హైదరాబాద్ ఇన్‌కమ్‌టాక్స్ కమిషనర్ తనకు ఫోన్ చేయడం ఆనందం కలిగించిం దన్నారు. ఏ రంగాన్ని ఎంచుకున్నా అందులో బెస్ట్‌గా నిలిచి తల్లిదండ్రులకు సొంత ఊరుకు అధ్యాపకు లకు మంచి పేరు తీసుకురావలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రుల అభిప్రాయాలు పిల్లలపై రుద్దకుండా వారి ఆసక్తిగా గమనించి ఆయా రంగాల్లో ప్రోత్సహించాలని గంటా కోరారు. పదో తరగతి ఇంగ్లీషు లో ఫెయిలైన సచిన్ టెండూలర్క్ ఆ తర్వాత అదే పదో తరగతి ఇంగ్లీష్ పాఠ్యాంశంగా మారిన విషయాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎంపీ శ్రీభరత్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మలు మాట్లాడు తూ విద్యా ప్రమాణాలు పెంచుడానికి ప్రభుత్వం రూపొందించిన ఈ కార్యక్రమానికి మద్దతు తెలపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన కళాకృతులను ప్రదర్శించారు. వివిద రంగాల్లో ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన విద్యార్థులను గంటా అభినందించారు స్కూల్ హెచ్ ఎం రవి, వాండ్రాసి అప్పలరాజు శ్రీధర్, కార్పొరేటర్లు మొల్లి హేమలత నొడగల అప్పారావు టీడీపీ నాయకులు మొల్లి లక్ష్మణరావు మన్యాల సోంబాబు, దాసరి శ్రీనివాస్ నాగోతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జోష్నికకు మెడికల్ సీట్ ఇప్పిస్తా : స్పీకర్ అయ్యన్న

7వ పేజీ తరువాయి..

విద్యార్థి తల్లి మంత్రముగ్ధులై తన కుమార్తెను పూర్తి బాధ్యతతో చదివిస్తానంటూ చెమ్మగిల్లిన కళ్ళతో అయ్యన్నవైపు సమాధానంగా చూడటం అనిపించింది. మాకవరపాలెం జిల్లా పరిషత్ హై స్కూలుకు స్పోర్ట్స్ సంబంధించి వాలీబాల్ షటిల్ ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయులు రామయ్యను ఆదేశించారు. దీనికి అవసరమైన ఖర్చును మన సొంత నిధులు ఇస్తానని అయ్యన్న పాత్రుడు తెలిపారు. కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీ ఒ. బీవీ రమణ జిల్లా పరిషత్ రామారావు ఎంపీడీ వో సీతామహాలక్ష్మి ప్రజా ప్రతినిధులు ఆర్ వై పాత్రుడు అల్లు రామునాయుడు ఆర్. శేఖకుమార్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో కేంద్రీయ విద్యాలయం హామీని నిలబెట్టుకున్నందుకు..

**విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

ఆంధ్ర యూనివర్సిటీలో జరిగే కార్యక్రమానికి నగరానికి వచ్చిన రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ని కలిసి 2020లో విశాఖ విమానాశ్రయంలో చంద్రబాబును వైసిపి నాయకులు కేకే రాజు నాయకత్వంలో నిర్బంధించిన నేపథ్యంలో నాడు ఎయిర్పోర్ట్ పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ లో దానికి నాయకత్వం వహించిన కేకే రాజు అతని అనుచరులు ఆళ్ళ శివ గణేష్, సేనాపతి అప్పారావు వైసీపీ నాయకులు కోలా గురువులు తదితరులు పేర్లను చేర్చకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేశారని నాలుగు సంవత్సరాలు అయినా కూడా కేసు పురోగతి లేదని తెలియజేస్తూ తిరిగి కేసును దర్యాప్తు జరిపించి నాటి ఘటనలో ఉన్న అందరి పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ఒక వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఆయన సానుకూలించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## ఆక్వా రైతులు సాధికారతకై వాటర్‌బేస్ ఆధ్వర్యంలో ఆక్వామీట్స్

**విశాఖపట్నం, డిసెంబర్ 7,ప్రభాతవార్త**



ఆక్వా రైతులలో అవగాహన పెంపొందించడానికి సుస్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడానికి వాటర్‌బేస్ దేశవ్యాప్తంగా ఆక్వామీట్స్ నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి దుర్గాప్రసాద్ చెప్పారు. కలిదిండి గుడివాడలో నిర్వహించిన ఆక్వామీట్‌లో ఆయన మాట్లాడుతూ భారతదేశ ఆక్వాకల్చర్ రంగం ముఖ్యంగా రొయ్య పెంపకం ఐదేళ్ళలో సంవత్సరాలలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించిందన్నారు. వీటన్నింటికి ఆధారమైన పర్యావరణ వనరుల సమాజం పట్ల ఆక్వా రైతులు శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొనటానికి వాటర్‌బేస్ ఆక్వామీట్ అనేవి రొయ్యల రైతులకు మంచి యాజమాన్య పద్ధతులు సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించినవన్నారు. ఈకార్యక్రమాలు రైతులకు రొయ్యల వ్యాధి నివారణ చర్యలు పాటించి దిగుబడిని పెంచడం పర్యావరణాన్ని కాపాడుతూ ఆక్వాకల్చర్ పెరుగుదల సుస్థిరత్వం మధ్య సమతుల్యతను పెంపొందించే పద్ధతులను వివరిస్తున్నాయన్నారు. ఆక్వామీట్‌లో రైతులు వారి ఆలోచనలను పంచుకోవడమే కాకుండా నిపుణుల సలహాలను పొందవచ్చునని సరికొత్త సాంకేతిక పద్ధతులను తెలుసుకోవచ్చున్నారు. ఆక్వామీట్ చెరువు తయారీ నీటి నాణ్యతను కాపాడటం ఉపయోగకరమైన బ్యాక్టీరియా పెంపొందించడం వంటి మెరుగైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా సుస్థిరమైన ఆక్వాకల్చర్ కు పునాది వేస్తుందన్నారు.

## విద్య ఐటీ శాఖ మంత్రి లోకేష్‌కి ఘన స్వాగతం పలికిన బుద్ద నాగజగదీష్

**విశాఖపట్నం, డిసెంబర్ 7,ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విశాఖపట్నం పర్యటనకు శనివారం సాయంత్రం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న లోకేష్‌కి మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. ఈ క్రమంలో రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ ప్రగడ నాగేశ్వరరావు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ భీమిలి ఇన్చార్జి కోరాడ రాజబాబు పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వీవి నారాయణరావు రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ అనకాపల్లి పార్లమెంట్ అధికార ప్రతినిధి కడిమిశెట్టి నరసింగరావు తదితరులు పాల్గొని లోకేష్ కు స్వాగతం సత్కారాలు చేశారు.

# అల్యూమిని సహకారంతో..



7వ పేజీ తరువాయి..

ఆద్యాపకులు విద్యావేత్తలు ప్రత్యేకించి పూర్వ విద్యార్థులు పారిశ్రామిక వేత్తల సమిష్టి కృషితో భవిష్యత్తులో ఏయు ప్రపంచ స్థాయి విద్యాసంస్థగా ఆవిర్భవించడం సాధ్యమే నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విభిన్న రంగాల్లో ఎయు పూర్వ విద్యార్థులు సాధించిన విజయాలు ఆంధ్ర విశ్వవిద్యాలయం వేసిన బలమైన పునాదికి నిదర్శనం ఇప్పుడు మీరంతా మాతృసంస్థ రుణం తీర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

### ఎయు నుంచి ఎందరో ప్రముఖులు

ప్రస్తుత విద్యార్థుల ఉన్నతికి మీ మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడుతుంది. ప్రముఖ గణిత శాస్త్రవేత్త సిఆర్‌రావు ఆరత మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు జిఎంఆర్ గ్రూపు సంస్థల అధినేత గ్రంధి మల్లికార్జునరావు ప్రముఖ పారిశ్రామికవేత్తలు నీలి బెండపూడి బివిఆర్ మోహన్‌రెడ్డి, రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్ బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్ పూర్ణ సగ్గుర్తి వంటి ప్రముఖులు సాధించిన విజయాలు ఆంధ్ర విశ్వవిద్యాలయం వారసత్వానికి నిదర్శనం ఖండాంతర ఖ్యాతి సాధించిన ఎయు అల్యూమిని ప్రముఖులను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను దాదాపు ఒక శతాబ్ద కాలంగా విజ్ఞాన దీవిగా అధునాతన ఆవిష్కరణల నిలయంగా అసంఖ్యాకమైన మేధావుల కలల వారధిగా ఎయు కొలువై ఉంది.

### మెరుగైన ఎకోసిస్టమ్ కోసం ప్రత్యేక వేదిక..

అల్యూమిని ప్రముఖుల వృత్తిపరమైన, వ్యక్తిగత అనుభవాలు మార్గదర్శకత్వం, ప్రగతి శీల ఆలోచనలు ప్రస్తుత విద్యార్థులు యువత కెరీర్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపయోగపడతాయి. సలహాదారులుగా మారడం ద్వారా ప్రస్తుత విద్యార్థుల భాగస్వామ్యంతో ప్రత్యేక వేదిక ఏర్పాటుచేస్తాం నేడు అంతర్జాతీయంగా ట్రెడింగ్ లో ఉన్న కృత్రిమ మేధ అందిపుచ్చుకోవడంలో ఇండస్ట్రీ కనెక్ట్ కీలక పాత్ర వహిస్తుంది.

### మెరుగైన ఎకోసిస్టమ్ కోసం ప్రత్యేక వేదిక..

అల్యూమిని ప్రముఖుల వృత్తిపరమైన వ్యక్తిగత అనుభవాలు మార్దదర్శకత్వం, ప్రగతిశీల ఆలోచనలు ప్రస్తుత విద్యార్థులు యువత కెరీర్‌ను ఉన్నతంగా తీర్చిద్దిడంలో ఉపయోగపడతాయి. మీరంతా సలహా దారులుగా మారడం ద్వారా ప్రస్తుత విద్యార్థుల కలలు సాకారానికి అలంబనగా నిలివాలి ఉన్నతవిద్యలో మెరుగైన ఎకోసిస్టమ్ నిర్మించడానికి పూర్వవిద్యార్థుల భాగస్వామ్యంతో ప్రత్యేక వేదిక ఏర్పాటుచేస్తాం నేడు అంతర్జాతీయంగా ట్రెండింగ్ లో ఉన్న కృత్రిమ మేధ ని అందిపచ్చుకోవడంలో ఇండస్ట్రీ కనెక్ట్ కీలకపాత్ర వహిస్తుంది వివిద కీలక స్థానాల్లో ఉన్న విద్యార్థుల భాగస్వామ్యంతో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తాం నేడు అంతర్జాతీయంగా ట్రేండింగ్‌లో ఉన్న కృత్రిమ మేధని అందిపుచ్చుకోవడంలో ఇండస్ట్రీ కనెక్ట్ కీలక పాత్ర వహిస్తుంది. వివిధ కీలక స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు అకడమిక్ పరిశ్రమ అవస రాలకు మద్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని కోరుతున్నాను. లైవ్ ప్రాజెక్ట్ లు వాస్తవ ప్రపంచ అవసరాలను గుర్తించడానికి మార్గం సుగమం చేస్తుంది. దీనిద్వారా ఇక్కడ విదనభ్యసించిన గ్రాడ్యుయేట్ల ఉపాధిని పెంపొందించడమే కాకుండా యూనివర్సిటీ ప్రమాణాలు మెరుగవుతాయి.

### అల్యూమిని ప్రముఖులు ముందుకురావాలి...

ఒకప్పుడు ఏయు విద్యా ప్రపంచానికి ఎనలేని సేవలను అందించినప్పటికీ వివిద కారణాల వల్ల ఇటీవల సంవత్సరాల్లో ప్రమాణాలు దెబ్బతిన్నాయన్నది కాదనలేని సత్యం ఎన్ఐఆర్ఎఫ్ యూనివర్సిటీ ర్యాంకింగ్ 2019 లో 16గా ఉండగా 2024 లో 25కి క్షిణించింది.అదేవిధంగా ఓవరాల్ కేటగిరిలో ఇది 29వ స్థానం నుంచి 41వ స్థానానికి పడిపోయింది. ఈ చేదునిజాన్ని అందరూ గమనించాల్సి ఉంది. యూనివర్సిటీ కి గత వైభవాన్ని పునర్నిర్మించడానికి నేటి సమావేశం కీలకమైన అడుగుగా నేను గట్టిగా విశ్వసిస్తున్నాను,

## దేవం గర్వపడే విధంగా ఎదగాలి

### ఆదివాసీ యువతకు స్టీల్ డైరెక్టర్ పిలుపు


**విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



భారతదేశ పౌరులుగా గర్వపడే విధంగా ఆదివాసి యువత ఎదగాలని రాష్ట్రీయ ఇస్పాత్ నిఘం లిమిటెడ్ డైరెక్టర్ అరుణ్‌కాంతి బక్షి పిలుపునిచ్చారు. భారతీమయ పౌరులుగా మనం ఎంతో అదృష్టవతులమని ఆ దిశగా దేశాన్ని ప్రగతి పదంవైపు తీసుకు వెళ్ళేందుకు యువత సంకల్పంతో కృషి చేయాలని ఆయన కోరారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో 16వ జాతీయ గిరిజన యువ సమ్మేళనాన్ని ప్రారంబించినఅనంతరం ఆయన ఆదివాసీ యువతను ఉద్దేశించి ప్రసంగించారు. గీతం యూనివర్సిటీలో శనివారం ప్రారంభమైన ఈ సమ్మేళనంలో అరుణ్‌కాంతిబాగ్చి మాట్లాడుతూ ఆత్మ విశ్వాసంతో యువత ముందడుగు వేసినప్పుడే దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని అన్నారు. విభిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన భారతదేశంలో ఆదివాసిలు కూడా ఒక భాగమని ఆయన పేర్కొన్నారు. దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆదివాసీలు నేరుగా తిలకించేందుకు భారత ప్రభుత్వం గృహ మంత్రిత్వ శాఖ ఆధ్వర యలో యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వ శాఖ క్రీడల విభాగం ద్వారా ఈ కార్యక్రమాన్ని నెహ్రూ కేంద్ర సంఘటన్ నిర్వహిస్తుందని ఆయన వివరించారు. ఈకార్యక్రమానికి ఆత్మీ అతిధిగా హాజరైన సిఆర్పిఎఫ్ 198వ బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ పాముల కిషోర్ మాట్లాడుతూ దేశ రక్షణలో ఆదివాసీ యువత భాగస్వామ్యమం కావాలని పిలుపునిచ్చారు విభిన్న రంగాలలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని యువత అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. నెహ్రూ యువ కేంద్రం ఏపి సంచాలకులు ఆన్సు మన్ ప్రసాద్‌దాస్ మాట్లాడుతూ భారతప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని ఆదివాసి యువత వినియోగించుకోవాలని చెప్పారు చదువు పోరాడు ముందుకు వెళ్ళు అనే నినాదంతో యువత కృషి చేయాలని అన్నారు. ఎన్వైకే ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అధికారి గొర్లె మహేశ్వరరావు తన ప్రసంగంలో వారం రోజుల కార్యక్రమాలను వివరించారు. క్రమశిక్షణతో ఈ యువ సమ్మేళన విజయవంతం చేయాలని కోరారు. జిల్లా వినియోగదారుల న్యాయస్థానం సభ్యురాలు రహమున్నిషా బేగం ఎన్‌యుజెఐ స్కూల్ ఆఫ్ జర్నలిజం వైస్ చైర్మన్ ఎన్ నాగేశ్వరరావు ప్రసంగించారు. రాష్ట్ర విద్యుత్ క్రమబద్ధీకరణ కమిషన్ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ ఎన్ వై ఏ ఓ పృధ్వి ఎన్ఎస్ఎస్ ప్రెసిడెంట్ అవార్డు గ్రహీత ఆర్ లీల ప్రసాద్ అల్లం రాంప్రసాద్ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాకుళం విజయనగరం, ఎన్వైకే యువ అధికారి కె వెంకట్ ఉజ్వల్ వందన సమర్పణ చేశారు. ప్రారంభోత్సంలో ఛత్తీస్‌గడ్‌లోని బస్తార్ మొహల్లా మాన్పుర్ జిల్లాలు ఒడిశాలోని కలహండి కంధమాల్ జిల్లాలకు చెందిన యువత ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఏపీ నుంచి భారతనాట్యం కూచిపూడి కోలాటం నృత్యాలను ప్రదర్శించి కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చారు. వారం రోజుల పాటు జరిగే 16వ జాతీయ గిరిజన యువ సమ్మేళనంలో ఛత్తీస్గడ్ ఒడిశా రాష్ట్రాల నుంచి 200మంది ఆదివాసి యువతీ యువకులు, 20మంది సీఆర్పిఎఫ్ బీఎస్ఎఫ్, ఐటీబీపీ సిబ్బంది సహాయకారి అధికారులుగా పాల్గొన్నారు.

## అగనంపూడి హైస్కూల్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా

**అగనంపూడి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



అగనంపూడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గాజువాక ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు అనంతరం ఆయన ప్రసంగిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత దేశంలో అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా రాజ్యాంగం నిర్మించిన మహానుభావుడు బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని డొక్క రమేష్ భావితరాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన అంబేద్కర్ విగ్రహాన్ని తన సొంత నిధులతో ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. 85వ వార్డు కార్పొరేటర్ ఎల్లపు వరలక్ష్మి ఏడిసి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ 85వ వార్డు జనసేన అధ్యక్షులు విజయ్, సీనియర్ టిడిపి నాయకులు సత్యారావు 85వ వార్డు టిడిపి ఇన్చార్జి గంతకోరు అప్పారావు, పాఠశాల పేరెంట్‌స కమిటీ చైర్మన్ అట్ట శ్రీనివాస్, టిడిపి బండారు చందు రమేష్, పలక అచ్యుతు కసిపల్లి శ్రీనివాసులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఎయు పూర్వవైభవానికి కట్టుబడి ఉన్నాం...



ఏయు విశ్వవిద్యాలయానికి గత వైభవాన్ని చేకూర్చేందుకు ఏపీప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. విద్యాప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం పాఠ్యాంశాలను ఆధునీకరించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నాం అత్తుతమ ప్రతిభను ఆకర్షించడానికి ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లు జరుగుతున్నాయి. దీనిద్వారా ఇక్కడి విద్యార్థులు అగ్రశేణి అధ్యాపకులచే మార్గ దర్శకత్వం పొందుతారు విద్యాశాఖ మంత్రిగా కేజీ నుంచి పిజీ వరకు సమూల ప్రక్షాళనకు నేను కట్టుబడి ఉన్నాను. యూనివర్సీటీలో దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న ఫ్యాకల్టీ భర్తీకిచర్యలు చేపడుతున్నాం. ఉన్నత విద్యాసంస్థల అభివృద్ధికి అందుబాటులో ఉన్న నిధులను వినియోగిస్తున్నాం ప్రపంచ స్థాయి ఫ్యాకల్టీతో ఎయు గ్లోబల్ ఇంక్యుబేషన్ హబ్‌గా మార్చడానికి ఏయూ లో ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.



### నైపుణ్యాల మెరుగుదలకు స్కిల్ సెన్సస్..

ఇప్పటివరకు ఉన్నత విద్యా వ్యవస్థలో లోపాల కారణంగా గ్రాడ్యుయేషన్ కోర్సులు చదివిన విద్యా ర్థులను ఉద్యోగానికి సిద్ధం చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిన మాట వాస్తవం అమీర్‌పేటలోని ఇతర చోట్ల శిక్షణా కేంద్రాల్లో కోచింగ్ తీసుకున్న విద్యార్థులు 3-4 నెలల్లో ఉద్యోగాలకు సిద్ధమవు తున్నారు. నాలుగేళ్ళు ఉన్నత విద్య అభ్యసించిన వారు ఎందుకు ఆవిదంగా తయారుకాలేక పోతు న్నారు. యుద్ధ ప్రాతిపదికన ఈ సమస్యను పరిష్క రించాల్సి ఉంది. ఈసమస్యను పరిష్కరించేందుకు ఏపి ప్రభుత్వం స్కిల్ సెన్సస్ అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేపట్టింది. ఇందులో పౌరులందరికి నైపుణ్యాలతో కూడిన ప్రొఫైల్‌సను క్రోడికరించి, నైపుణ్యఅంతరాలను గుర్తిస్తారు. ఆయా ఉద్యోగాల కు అవసరమైన నైపుణ్యం రీస్కిల్లింగ్ కోసం నైపుణ్య శిక్షణ ఇవ్వబోతున్నాం అదే విధంగా విశ్వ విద్యాలయంలోని విద్యార్థులందరి ప్రొఫైల్‌లు వారి అభిరుచి ఆకాంక్షలకు అనుగుణంగా రూపపొందిస్తాం వారికి అవసరమైన శిక్షణ కోసం మెంటార్ పరిశ్రమకు కనెక్ట్ చేసి ఉద్యోగానికి సిద్ధం చేస్తాం

### ఎపి మోడల్ ఎడ్యుకేషన్‌కు కృషి...

ఎఐ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న ఆవకాశాలను అందిపుచ్చుకునేలా పాఠ్యప్రణాళికలను రూపొందించి మెరుగైన సామర్థ్యాలతో గ్రాడ్యుయేట్ల ను తయారుచేయ డమే మా లక్ష్యం ఇందుకోసం కేజీ నుంచి పిజి పాఠ్యాం శాలను ప్రక్షాళన చేసి ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తెచ్చే దిశగా ప్రణాళికా బద్దమైన కృషిచేస్తూన్నాం ఇదే సమయంలో మానవత్వం నైతికత మహిళలపై గౌరవం వంటి అంశాలను కూడా జోడించి సరికొత్త విద్యాబోదనకు శ్రీకారం చుట్టబోతున్నాం భవిష్యత్తు పారి శ్రామికవేత్తలు సాంకేతిక నిపుణులు, కళాకారులు సామాజిక శాస్త్రవేత్తలు పబ్లిక్ అడ్మినిస్ట్రేటర్‌లను ఉత్తమ రాజకీయ వేత్తలను తయారుచేసి కర్మాగారంగా ఆంధ్రా యూనివర్సిటీ ని తీర్చిదిద్దాలన్న మా సంకల్పానికి మీ వంతు సహకారం అందించడండి, అందరం కలిసి ఆంధ్రా యూనివర్సిటీ ని ప్రపంచ స్దాయి ప్రమాణా లకు అనుగుణంగా తీర్చిదిద్దుదాం ఈ మహోన్నత లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించా ల్సిందిగా కోరుతున్నాను, ఆంధ్రా వర్సిటీ కీర్తిప్రతిష్టలను పునరుద్దరించే యజ్ఞంలోమేము సైతం అంటూ ముందుకు రావాలని మంత్రి లోకేష్ అల్యూమిని ప్రముఖులకు పిలుపునిచ్చారు.

## విద్యార్థులు ఉన్నత స్దానాలకు ఎదిగేటట్లు ఉండాలి : గాజువాక ఎమ్మెల్యే పల్లా

**అగనంపూడి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



విద్యార్థులు ఉన్నత స్దానాలకు ఎదిగేటట్టుగా ఉండాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు శనివారం అగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి లోకేష్ పిల్లల భవిష్యత్తు కోసం వారు చెడు మార్గంలో ఉండకూడదని ఉద్ధేశంతోనే విద్యార్థులుతల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు స్నేహపూర్వకమైన వాతావరణం ఉండాలని చెడు మార్గం కి వెల్లకుండా ఉండేలాగా తల్లిదండ్రులకు కృషి చేయాలని అన్నారు. స్కూల్ కి అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణరావు స్కూల్ కమిటీ చైర్మన్ అట్టా శ్రీనివాసరావు గాజువాక తాసిల్దారు శ్రీవల్లి వార్డు కార్పొరేటర్ వరలక్ష్మీ ప్రసాదు జనసేన టిడిపి వార్డు అధ్యక్షులు దసేంద్ర సోమశేఖర్ విజయ్ నాయకులు కర్ణం సత్యారావు, సత్యనారాయణ చందు రమేష్, పలక అచ్చుతూ, మేడిశెట్టి వెంకటేశ్వరరావు కసిపల్లి శ్రీనివాసరావు అనేక మంది గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కొండగుడి మేరీమాత ఉత్సవం


**జగదాంబ, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

ప్రతి ఏటా నిర్వహించే మాదిరిగా నగరంలోని వన్‌టౌన్ ప్రాంతంలో గల ప్రఖ్యాత కొండగుడి మేరీమాత ఉత్సవంను నిర్వహించడానికి కొండగుడిని అత్యంత వైభవంగా విద్యుత్‌ద్దీపాలతో అలంకరించారు. అంగరంగ వైభవంగా రంగు రంగుల సున్నాలు వేయించి, సీరియల్ సెట్లతో అలంకరించారు. భక్తులు నడిచే మార్గం అంతా యేసుక్రీస్తు ప్రభువు జన్మం నుండి ఆయన సిలువ మరణం, తిరిగి లేచిన దృశ్యాలతో అతి సుందరంగా తయారుచేసారు. దీంతోపాటు కొండగుడి వెనుకభాగాన గల మేరీమాత గుహను మరింత సుందరంగా అలంకరించారు. ఈ స్థలంలోనే నవదిన ప్రార్థనలను బిషప్‌లు, బ్రదర్‌లు, కన్యకలు నిర్వహిస్తారు. కొండగుడి గుహకు మరిన్ని హంగులతో ఏర్పాట్లుచేసారు. ఒకపక్కన సెయింట్ పీటర్స్ చర్చి బ్రదర్‌లు క్వయర్‌ను మధురంగా ఆలపించడానికి ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేసారు. ఏడో తేదీ తెల్లవారుజామునుంచే వివిధ ప్రాంతాల నుంచి మేరీమాత భక్తులు వందలాదిగా తరలివస్తున్నారు. 8వ తేదీ ప్రొవిన్సియల్ సుపీరియర్ విశాఖపట్నం ప్రోవిన్స్ సమక్షంలో ప్రతిరోజు సాయంత్రం 4.15 గంటలకు జపమాల, దివ్యపూజ, నవదిన ప్రార్థనలు, స్వస థతాప్రార్థనలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ పండుగకు విశాఖ ప్రజలు మాత్రమే కాకుండా వివిధ ప్రాంతాల నుండి మొక్కుబడులు తీర్చుకునేందుకు వేలాదిగా భక్తులు విచ్చేసి వారి మొక్కులు తీర్చుకుంటారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ ఆధ్వర్యంలో వందలాదిగా పోలీసులు గస్తీ ఏర్పాటు చేసారు. అంతేకాకుండా భక్తుల రద్దీని తగ్గించడానికి వివిధ మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను మళ్ళిస్తున్నారు.

### హోంమంత్రి వంగలపూడి అనిత చేతులు మీదుగా

## నేడు ఆరిలోవ నూతన పోలీస్‌స్టేషన్ భవనం ప్రారంభోత్సవం

**ఆరిలోవ, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



ఆరిలోవ హనుమంతవాక ప్రాంతంలో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ఆదివారం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత చేతులు మీదుగా ప్రారంభోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు పలు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆరిలోవలో ఇరు కిరుకుగా ఉన్న పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నానా అవస్థలు పడి విధులు నిర్వహించేవారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో 2019లో హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప చేతులు మీదుగా ఎకరం స్థలంలో భూమిపూజ చేశారు. అయితే ప్రభుత్వం మారడంతో వైసీపీ ప్రభుత్వంలో భవన నిర్మాణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి అనే చెప్పవచ్చు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పనులు వేగవంతం చేసి ఎకరం స్థలంలో సుమారు రూ.2.75 కోట్ల వ్యయంతో 17 గదులతో కొత్త పోలీస్ స్టేషన్ భవనాన్ని రూపొందించారు. నూతన భవనం పూర్తి కావడంతో ఆరిలోవ పోలీస్ సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



నగర పర్యటనలో భాగంగా విశాఖ విమానాశ్రాయానికి వచ్చిన ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి స్వాగతం పలికిన వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ పెన్నులతో కూడిన పుష్పగుచ్ఛం పుస్తకాలు అందజేసి స్వాగతం పలికారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)



విశాఖపట్నం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర విశాఖ విమానాశ్రమలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## అల్యూమిని సహకారంతో
# ఏయూకి అంతర్జాతీయ ఖ్యాతి!

**మాతృ సంస్థ రుణం తీర్చుకునేందుకు కదలిరండి.. -అకడమిక్ పరిశ్రమ అవసరాల అంతరాన్ని తొలగించాలి -స్కిల్ సెన్సస్‌తో నైపుణ్యాభివృద్ధి ఉపాధి అవకాశాలకు కృషి -ఎఐ అవకాశాలను అందిపుచ్చుకునేలా పాఠ్యాంశాల రూపకల్పన -ఆంధ్రా యూనివర్సిటీ పూర్వవైభవానికి సహకరించండి -ఏయూ అల్యుమిని మీట్‌లో రాష్ట్ర విద్య ఐటీ శాఖల మంత్రి లోకేష్**



విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

రాబోయే రోజుల్లో ఆంధ్రా యూనివర్సిటీ గత వైభవాన్ని తిరిగి పొందడమే కాకుండా భారతదేశంలో టాప్ 3, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్ 100లో ఒకటిగా నిలిపేందుకు తాము కృషి చేస్తున్నట్లు రాష్ట్ర విద్య ఐటీ3 ఎలక్ట్రానిక్స శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ మాన్యువల్ అల్యూమిని మీట్‌ను ఎయు కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. ఆంధ్రా యూనివర్సిటీ అంతర్జాతీయ స్ధాయిలో మేటిగా నిలపాలన న్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు. ఈకార్యక్రమానికి మంత్రి లోకేష్ గౌరవ అతిధిగా హాజరుకాగా ఎల్ అండ్ టి చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ జిఎంఆర్ గ్రూప్ సంస్ధల అధినేత గ్రంధి మల్లిఖార్జునరావు, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు పద్మశ్రీ డాక్టర్ ఎస్‌వి ఆదినారాయణరావు తరపున ఆయన సతీమణి శశిప్రభ హాజరయ్యారు. మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీ అంతర్జాతీయ స్ధాయి విద్యా సంస్ధగా ఆవిర్భవించాలన్న తన కోరిక జోక్ లేదా మ్యాజిక్ కాదు ప్రభుత్వ విశ్వవిద్యాలయ మిగతా 6లో

# జోష్నికకు మెడికల్ సీట్ ఇప్పిస్తా : స్పీకర్ అయ్యన్న

మాకవరపాలెం డిసెంబర్ 7 ప్రభాతవార్త

మాకవరపాలెం జిల్లా పరిషత్ స్కూల్లో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమావేశానికి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరయ్యారు. ఈ మేరకు శనివారం సమావేశానికి హాజరైన అయ్యన్నపాత్రుడు తన ప్రసంగానికి ముందు పాఠశాల విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. పాఠశాల చెందిన ఐదుగురు విద్యార్థిని విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించిన అయ్యన్న పాత్రుడు జోష్నిక అనే 6వ తరగతి విద్యార్థి పోగ్రాస్ కార్డు చూస్తూ విద్యార్థితో మాట్లాడారు. అప్పటికే విద్యార్థి భరతనాట్యం దుస్తులతో ఆకర్షణీగా ఉండటమే కాకుండా పోగ్రస్ కార్డులో చూసిన మార్కులు ఆధారంగా తెలివైన విద్యార్థిగా అయ్యన్న గుర్తించారు. దీంతో విద్యార్థితో ముచ్చటిస్తూ భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నావో అని ప్రశ్నించగా డాక్టర్ అవుతారని విద్యార్థి బదులు చెప్పింది. ప్రస్తుతం ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి ఇంటర్మీడియట్ పూర్తి చేసి మెడికల్ విద్యకు అర్హతకు ఆరు సంవత్సరాలు పడుతుందన్నారు. అయ్యన్న విద్యార్థితో మాట్లాడుతూ మరో ఆరు సంవత్సరాల తరువాత తాను ఎమ్మెల్యేగా లేకపోయినా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చెప్పి మెడికల్ సీటు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అంతవరకు శ్రద్ధగా చదివే బాధ్యత నీది, మెడికల్ సీటు ఇప్పించే బాధ్యత నాది అంటూ హామీ ఇచ్చారు. విద్యార్థితో అయ్యన్న మాట్లాడుతున్న తీరుకు సభలో ఒక్కసారిగా హర్షధ్వానాలు వినిపించాయి. అయ్యన్నపాత్రుడు మాటలు పట్ల మిగతా 6లో



## అనకాపల్లిలో కేంద్రీయ విద్యాలయం హామీని నిలబెట్టుకున్నందుకు
# ఎంపీ సీఎం రమేష్‌కు కృతజ్ఞతలు

అనకాపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లో కొత్త విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఏపీలోకొత్తగా 8కేంద్రీయ విద్యాలయాల ఏర ్పాటుకు కేంద్రం ఆమోదించడం హర్షణీయమని రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా కేంద్రీయ పాఠశాలకు అనుమతి లభించడం గొప్ప విషయమని అన్నారు. అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ తన ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్రీయ పాఠశాల స్థాపనకు అనుమతి తీసుకువచ్చినందకు సీఎంరమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన హాయాంలో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందన్న ఆశాభావాన్ని శ్రీరామమూర్తి ఆ ప్రకటనలో వ్యక్తం చేశారు.



## వృద్ధ రెడ్డికి కూటమి భయం
# నషాళానికి ఎక్కినట్టుంది

**ఎక్స్ వేదికగా ఘాటుగా సమాధానం : వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్**

విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

వృద్ధ రెడ్డికి కూటమి భయం నషాళానికి ఎక్కినట్టుంది అని విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ పవిత్రమైన పార్ల మెంట్ సభ్యుడు అయ్యి ఉండి అసత్యపు అశుద్ధపు ప్రేలా పన పేలుతున్నారు. తెలుగుప్రజల వెలుగు సూర్యచం ద్రులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నిచూసి అక్కసుతో మాట్లాడుతున్నార న్నారు. వైసిపి కండ కావరం వదిలి కనీసం మనుషుల్లా ఆలోచిస్తే మంచిదే, లేకపోతే వైచీపు పార్టీ అని ప్రజలు చీపురులు విసిరే రోజు దగ్గర్లోఉంది జాగ్రత్త వృద్ధ విజయసాయిరెడ్డి అని అన్నారు.



# మెగా పిటిఎంతో విద్యా ప్రమాణాల మెరుగు..

**మంచి సమాజ నిర్మాణానికే ప్రభుత్వ ప్రయత్నం -స్కూళ్ళ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేతులు కలపాలి -భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపు**



6లో

## విశాఖలో చంద్రబాబుపై జరిగిన నాటి దాడి కేసు
# లోకేష్ దృష్టికి తీసుకెళ్లిన టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ గోపాల్ రెడ్డి



6లో

# పలు వార్డులలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు అమోఘం -పిల్లలను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ అవసరం : సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**



6లో

# కేడిపిఎం ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీట్

**తూర్పు ఎమ్మెల్యే రామకృష్ణబాబు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్**

విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

వ్యక్తి జీవితాన్ని ప్రభావితం చేసి ఉన్నతంగా తీర్చిద్ది వ్యక్తులు ఇద్దరినీ వారిలో మొదటిది జన్మనిచ్చిన తల్లిదండ్రులైతే రెండవది విద్యాబుద్ధులు ఇచ్చిన ఉపాధ్యాయులు అని విఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ అన్నారు. శనివారం కేడీపీఎం ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ మీట్‌ను తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుతో కలిసి ప్రణవ్‌గోపాల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రెండు చేతుల కలిస్తేనే శబ్ధం వస్తుందని అదే విధంగా ఒక వ్యక్తి పరిపూర్ణ వ్యక్తిత్వంతో ఉన్నతంగా ఎదగాలంటే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయంతో మిగతా 6లో



## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న హోం మంత్రి వంగలపూడి అనిత



నక్కపల్లి, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితమ్మ ఎస్.రాయవరంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ ధర్మకర్త బొలిశెట్టి గోవింద, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినోద్ రాజు, అమలకంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ, కోన అప్పలరాజు, నాగరాజు తదితరులు ఉన్నారు.

## హోం మంత్రి అనితమ్మను సత్కరించిన ఉపాధ్యాయులు



నక్కపల్లి, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశం సందర్భంగా పాల్గొన్న ఆమెను ఎస్. రాయవరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

## ఘనంగా మెగా తల్లిదండ్రుల సమావేశం



నక్కపల్లి, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)

మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంపాడు నందు మెగా తల్లిదండ్రుల సమావేశం ఘనంగా శనివారం నిర్వహించారు. పాఠశాలలో 350 మంది విద్యార్థులతల్లిదండ్రులు హాజరు కాగా వారి పిల్లల విద్యా ప్రగతి విషయాలను ఉపాధ్యాయులు వివరించారు. వారందరికీ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు ద్వారా ప్రగతిని వివరించి అభివృద్ధికి తీసుకోవలసిన మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిపిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు ఎంపీటీసీ కుంచే మధు పంచాయతీ సర్పంచ్ ఏడిది నూకరత్నం ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు గ్రామ పెద్దలు పాల్గొని పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని మాట్లాడారు గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కమిడి బాబూరావు అధ్యక్షతన నిర్వహించినఈ కార్యక్రమంలో విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, నాటికలు ప్రదర్శించారు.

## రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన

ఎలమంచిలి డిసెంబర్ 7, (ప్రభాతవార్త)



జాతీయ రహదారి రేగుపాలెం జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ. ఈ సందర్భంగా వాహనదారులకు తో తప్పకుండా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేయరాదని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. వాహనానికి సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో ప్రయాణించేటప్పుడు దగ్గర ఉంచుకోవాలని వాహనదారులకు తెలియజేశారు. కారులో ప్రయాణించేవారు తప్పకుండా సీటు బెల్టును ధరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మెగా తల్లిదండ్రుల సమావేశం..



నక్కపల్లి, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశం మండలంలోని ఉన్నత ఎలిమెంటరీ పాఠశాలలతో పాటు అంబేద్కర్ గురుకుల పాఠశాల కస్తూరిబా గాంధీ పాఠశాలలలో ఇన్చార్జి ఎండిఓ వర్మ, ఎంఈవోలు వి.నూకరాజు, నరేష్‌లతోపాటు ప్రిన్సిపాల్ సలీం బేగం, సువర్ణలతోపాటు ఆయా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో స్కూల్ కమిటీ చైర్మన్ల పర్యవేక్షణలో పండగ వాతావరణం లాగా కార్యక్రమం జరిగింది. ఈ మెగా తల్లిదండ్రుల సమావేశం ఆ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాలల ముఖద్వారాల వద్ద నిలబడిని తల్లిదండ్రులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలల అభివృద్ధి భవిష్యత్తులో చేయాల్సిన అభివృద్ధి పైన చర్చించిన అనంతరం ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణ,చైర్మన్ విజయలక్ష్మి కళాశాలకు సంబంధించిన ప్రతిభను వివరించగా తల్లిదండ్రులు సంతోష వ్యక్తం చేశారు. కేజీబీవీ పాఠశాలలో ఎంపీపీ ఏనుగుపల్లి లక్ష్మి, ఎంపీటీసీ వీసం దేవి, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌లు మాట్లాడుతూ అదే విశ్వంధరా మాట్లాడుతూ బాగా చదివి జిల్లాలోనే పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నక్కపల్లి బాలుర బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు ఉద్దండ పురం, గుడివాడ, జానకయ్యపేట, దేవవరం, పెద్ద బోధిగల్లం, రాజయ్యపేట ఉన్నత పాఠశాలలో మెగా తల్లిదండ్రుల సమావేశాలు ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి అందజేశారు. ఈ మెగా తల్లిదండ్రుల సమావేశం సందర్భంగా కస్తూరిబా గాంధీ పాఠశాలతో పాటు ఏపీ రెసిడెన్షియల్ విగ్రహం పాఠశాలలో జనసేన పార్టీ నాయకులు వేసిన స్వాగతం ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. ఈ విధంగా మధ్యాహ్న భోజనం ఉండడం పట్ల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతల ఉమ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, చైర్మన్లు బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి రమేష్, అద్దూరి శ్రీనివాసరావు, పిక్కి దుర్గ తో పాటు పలువురు రాజకీయ నాయకులు లోవరాజు, కక్కిరాల సురేష్,,అల్లాడ తాతారావు, ,నవ్వసారావు, మీసాల ఉమామహేశ్వరరావు, కర్రీ వెంకట సత్యనారాయణ (కెవి) ,నల్ల నరేష్, లతోపాటు ఆయా పాఠశాల చైర్మన్లు సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రధాన ఉపాధ్యాయులు సుందర రావు ల తో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## శేష లింగేశ్వర ఆలయంలో హోం మంత్రి అనితమ్మ ప్రత్యేక పూజలు..



నక్కపల్లి, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)

నక్కపల్లి మండలం గొడిచెర్ల గ్రామంలో శ్రీ శేషలింగేశ్వర స్వామిని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆమెకు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణతో పాటు టిడిపి నాయకులు స్వాగతం పలికారు. అనంతరం శేషలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన మంత్రి మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి,స్వామివారి తీర్థప్రసాదాలను ఆలయ పూజారులు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. ఆమెతో పాటు దర్శించుకున్న వారిలో జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్,పెద్దిరెడ్డి శ్రీను తదితరులు ఉన్నారు. అనంతరం వైబోయిన రమణ ఆధ్వర్యంలో హోం మంత్రిని ఘనంగా గొడిచెర్ల గ్రామస్తులు సత్కరించారు.

## పండగలా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

కెంకోట, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)



మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం శనివారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించారు. అలాగే మహిళలకు ముగ్గుల పోటీలు, మగవారికి కుర్చీ ఆటలు నిర్వహించారు. బయ్యవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవీ రమణ, చైర్మన్ ఆరిపాక వీరబ్రహ్మం ఆధ్వర్యంలో అలాగే దయగడ కేజీ బీవీ పాఠశాలలో ఎస్ఓ చంద్రకళ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

## పాఠశాలల అభివృద్ధికి పాటుపడతా

అనంతగిరి, డిసెంబర్7, (ప్రభాతవార్త)



ప్రతి పాఠశాలకు సౌకర్యాలు మెరుగుపరిచేలా కృషి చేస్తానని, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.. మండలంలోని చిలకలగెడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో శనివారం జరిగిన మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వికసిత ఆంధ్రప్రదేశ్ రూపకల్పన కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగా 2047 భావి తరాలకు భవిష్యత్ కోసం పునాదులు వేస్తున్నారని కొనియాడారు.. దీనికి విద్యార్థులతో పాటుగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం అందించాలని పిలుపునిచ్చారు.. అనంతరం పాఠశాలలోని పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ మితులు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జిబాబు, ప్రధాన కార్యదర్శి టి. ఆనంద్ రావు, బిడ్డ లక్ష్మణరావు శివ, నరేంద్ర, సుశీల, నిర్మల, తదితరులు పాల్గొన్నారు..

## మద్యం షాపు దారులు నిబంధనలను తప్పకుండా పాటించాలి..



ఎలమంచిలి డిసెంబర్ 7, (ప్రభాతవార్త)

ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఎలమంచిలి పరిధిలో గల మూడు మండలాలైన ఎలమంచిలి మండలం రాంబిల్లి మండలం అచ్యుతాపురం మండలాలకు గాను 20 మద్యం షాపులకు మద్యం షాపులు పొందిన వ్యక్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా మద్యం ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు అమ్మరాదని లూజు సేల్స్ చేయరాదని అలా నిర్వహిస్తే చట్టరీత్యా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ తేజ వెంకట కుమార్ తెలిపారు. మద్యం షాపుల నుండి మద్యం తీసుకుని అనధికారికంగా గ్రామాల్లో మద్యం అమ్మకాలు జరిపిన గ్రామాలలో వేలంపాటలు నిర్వహించి చట్టిచ్చి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామాలలో ప్రజలు గ్రామ పెద్దలు నాయకులు నిబంధనల అతిక్రమించకుండా ప్రభుత్వం వారికి సహకరించాలని కోరారు. అక్రమ మద్యం నాటు సారా మత్తు పదార్థాలు అక్రమ రవాణాకి సంబంధించిన ఎటువంటి సమాచారం ఉన్న తమకు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎవరికి భయపడకుండా తమకు సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ సీఐ తేజ్ కుమార్ కోరారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం...

ఎలమంచిలి, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)



కొక్కిరాపల్లి డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బోదుపు గోవింద్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు పాల్గొన్నారు. సందర్భంగా తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. రంగోలి, టగ్ ఆఫ్ వార్ ఇంకా ఆహ్లాదాన్ని కలిగించే చిన్న చిన్న ఆటలను ఆడించి గెలుపొందిన వారికి అతిథులచే బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం.మాణిక్యం మాట్లాడుతూ ఇప్పటివరకు పాఠశాల సాధించిన ప్రగతి ని విద్యారంగం, సాంస్కృతిక రంగాలలో విద్యార్థులు సాధించిన ప్రగతిని గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు. పాఠశాలలో సమాజం తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉన్నప్పుడే మరింత అభివృద్ధి సాధించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టెరెచువల్ స్పీకర్ పి సుజాత, నాంది ఫౌండేషన్ డిజిటల్ లెర్నింగ్ ఆఫీసర్ పార్వతి, స్వాతిలత, గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో చిన్న చూపు చూడొద్దు..

బోడవరం, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)



చోడవరం మండలంలో గల 61 ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. చోడవరం నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఎస్.ఎన్ ఎస్.రాజు చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, లక్ష్మీపురం ఉన్నత పాఠశాలల్లో జరిగిన సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలికోన్నత పాఠశాలలో డిజిటల్ గ్రంథాలయాన్ని, లక్ష్మీపురంలో గణిత ప్రయోగశాలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికోన్నతో పాఠశాలకు చోడవరం పట్టణం దగ్గరలో 5 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించి తీపి కబురు చెబుతానని తెలిపారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించి ఉద్యోగంలో ప్రజా ప్రతినిధిగా ఈ స్థాయిలో ఉన్నానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అత్యధిక విద్యార్హతలు కలిగి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో చిన్న చూపు తగదని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అత్యంత ప్రాధాన్యత ప్రభుత్వం ఇస్తుందన్నారు. తల్లిదండ్రులు ఉపయోగించుకొని, విద్యార్థులు బంగారు భవిష్యత్తును ఉపాధ్యాయుల సహకారంతో తల్లిదండ్రులు సమన్వయంతో అందంగా మలుచుకోవాలని కోరారు. బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో వసతి గృహ సముదాయానికి రెండు కోట్ల పదిహేను లక్షలు మంజూరయ్యాయని, ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తామనితెలిపారు. అనంతరం తల్లులకు రంగవల్లులు తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసారు. సహపంక్తి భోజనాలను ప్రారంభించారు. గూనూరు మల్లు నాయుడు ,మత్స్యరాజు,గంగాధర్, మండల పరిషత్ అధ్యక్షులు గాలి కాను, ఉపాధ్యక్షులు ఈశ్వరరావు, ప్రాదేశిక సభ్యులు రూపా దేవి, వార్డు మెంబర్లు టి శ్రీనివాస్, కందర్ప శంకర్ కమిటీ చైర్మన్ వెంకటరావు దివ్యసంతోష్, ,మండలాధికారులు మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు,మండల విద్యాశాఖాధికారి, సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు విద్యాశాఖ సిబ్బంది, బాలికోన్నత పాఠశాల చైర్మన్ సత్య సత్తిబాబులు పాల్గొన్నారు.

## నాటు సారు తయారీకి సిద్ధంగా ఉంచిన 1000 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం



చోడవరం, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)

చోడవరం ఎక్సైజ్ పోలీ భూస్ స్టేషన్ పరిధిలో గల బుచ్చియ్య పేట మండలం గంగారెడ్డి గ్రామశివారు సరుగుడు తోట వద్ద నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన దగ్గర ఒక సారా బట్టి తయారు చేయడానికి సిద్ధంగా ఉంచిన వెయ్యి లీటర్ల బెల్లపు పులుపుని చోడవరం ఎక్సైజ్ పోలీసులు శనివారం ధ్వంసం చేశారు. మొత్తం ఐదు డ్రమ్ములలో 200 లీటర్లు చొప్పున బెల్లపు పులుపు నాటు సారా తయారీకి సిద్ధంగా వుంచగా అందిన సమాచారంతో దాడులు నిర్వహించామని ఎక్సైజ్ సిఐ కెవి పాపు నాయుడు తెలిపారు.

## విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు మరింత శ్రద్ధ వహించాలి..


గొలుగొండ, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)



ఉరుకుల పరుగుల జీవితంలో ఏది అంతం చినా.. కూడబెట్టినా పిల్లల భవిష్యత్తు కోసమేనని "మెగా పేరెంట్స్ డే"కు హాజరైన అతిథులు అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యాశాఖ ఆదేశాలతో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే ఆత్మీయ సమావేశంకు పిల్లల తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభించింది. ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్నా మని చిన్న చూపు కాకుండా పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన అనంతరం ఏం చేస్తున్నారో గమనించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రతి తల్లిదండ్రి పిల్లల ఎదుగుదలకు ఉన్నత శిఖరాలకు చేర్చాలని విద్యపై ఎంతో మక్కువ చూపుతున్నారు అన్నారు. అటువంటి సమయంలో విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధను పెంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో ఎంత పరిగెత్తినా తమ పిల్లల భవిష్యత్తు కోసమని ఆలోచించాలని సూచించారు. మండలంలోని ఏఎల్ పురం, జోగుంపేట, చీడిగుమ్మల, చోద్యం, కొత్త మల్లంపేట, పాకలపాడు, కొత్త ఎల్లవరం హైస్కూల్‌లతోపాటు, ప్రాథమిక పాఠశాలలు,ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు పలు పోటీలు కూడా ఏర్పాటు చేసి చిన్నారుల జ్ఞాపకాలను గుర్తు చేశారు. రంగవల్లులు, తాడు ఆట ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు కూడా అందజేశారు. జెడ్పీటీసీ సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, ఎస్ఎంసి పి రామారావు, తారకేశ్వరరావు, సర్పంచులు ఆదపురెడ్డి గోపాలకృష్ణ, కొల్లు రాంబాబు, కొల్లు సత్యనారాయణ, లోచల సుజాత, ఎలమంచిలి రఘురామ చంద్రరావు, కాపారపు చిన్నప్పాయిలతోపాటు ఎంతటుల సత్యనారాయణ, మూర్తి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లల ప్రవర్తన తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవరించాలి..

పాయకరావుపేట, డిసెంబర్ 7,(ప్రభాతవార్త)



పిల్లల ప్రవర్తనతో పాటు క్రమశిక్షణ పట్ల ప్రతి ఒక్క తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవరించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి సూచించారు. ప్రభుత్వం పాఠశాలల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా మండలంలోని గుంటపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఎటువంటి సహాయం కోరినా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు బుజ్జి తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ఇదే పాఠశాలలో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన గణిత శాస్త్రం ఉపాధ్యాయులు షేక్ నాగూర్ రచించిన గణిత పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ గెడ్డం కన్నబాబు మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయిలో గణిత ఉపాధ్యాయులు షేక్ నాగూర్ సహ జిల్లాస్థాయిలో వై శ్రీనివాసరావు, పి.రవిబాబులకు ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు లభించడం గుంటపల్లి గ్రామానికే గర్వకారణం అన్నారు. ఇందులో భాగంగా ఆయనా ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు. గతంలో వచ్చిన ఫలితాల కంటే ఈ ఏడాది రెట్టింపు స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్న ఆకాంక్షను సర్పంచ్ కన్నబాబు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ వెంకన్న, ఎంపీటీసీ సభ్యులు పల్లాల లక్ష్మణరావు, ఉప సర్పంచ్ కొర్ల లక్ష్మణరావు,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగం సీతారామరావు, మాజీ ఎంపీటీసీ పల్లి దుర్గారావు,వార్డు సభ్యులు లింగంపల్లి రాంబాబు,తల్లి దండ్రుల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏఎల్ పురం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో.. కోతులు దాడి

గొలుగొండ, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)



ఏ ఎల్ పురం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో కోతులు దాడి చేశాయి. ఒక్కసారిగా మందగా కోతులు రావడంతో భయాందోళనలతో పరుగులు పెట్టిన ప్రయాణికులు. కాంప్లెక్స్‌లో మట్టూ చెట్లు ఉండడంతో చెట్లపై ఉన్న కోతులు బయటకు వచ్చి కాంప్లెక్స్‌లో ఉన్న ప్రయాణికుల వైపు పరుగులు పెట్టాయి. సాయంత్రం సమయం కావడంతో ప్రయాణికులతో పాటు పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా ఉండడంతో దాడి చేస్తాయేమోనని భయంతో బయటకు పారిపోయారు. ప్రతిరోజు ఇదే పరిస్థితి ఎదురవుతుందని ప్రయాణికులతో పాటు విద్యార్థులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ అధికారులు స్పందించి కోతులు బారి నుండి కాపాడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం..



నక్కపల్లి, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)

నక్కపల్లి జాతీయ రహదారిపై శనివారం ఉదయం తృటిలో ఒక ప్రమాదం తప్పింది డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడం వలన అందులో ప్రయాణిస్తున్న విద్యార్థుల ప్రాణాలతో బయటపడ్డారు. ఏఎస్ఐ సత్యనారాయణ అందించిన వివరాలు ఉన్నాయి. గుంటూరు నుంచి విశాఖపట్నం విర్లిక కారులో ఆరుగురు విద్యార్థులు బయలుదేరారు. శనివారం ఉదయం నక్కపల్లి వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ను తప్పించబోయి పక్కనే వెళ్తున్న లారీని కూడా తప్పించబోయి ఒక్కసారిగా వెనుక వైపు ఉన్న మధ్య ఫుట్పాత్ మీదకి కారు వెళ్లిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని తెలిపారు. డ్రైవర్‌కి స్వల్ప గాయాలు అయినప్పటికీ అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు విద్యార్థులు ప్రాణాలతో బయటపడ్డారు. సీఐ కే.కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ చైర్మన్ గాంధీబాబుకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు

ఏ.ఎల్.పురం, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)



ప్రముఖ ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ఆ సంస్థ చైర్మన్ ఉండపల్లి గాంధీబాబుకు 2024 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన జాతీయ సేవారత్న, సంఘమిత్ర, లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు వరించింది. శనివారం అంతర్జాతీయ సామాజిక వేత్తల దినోత్సవాన్ని పురస్కరించుకొని, విజయవాడలో సోషియో కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మన్యం ప్రజల మన్ననలు పొందిన వ్యవసాయక, సాంఘిక, అభివృద్ధి, సంస్థ (ఎ.ఎస్.డి.ఎస్) అధినేత గాంధీబాబుకు పార్లమెంట్ సభ్యులు కేశినేని.చిన్ని చేతుల మీదుగా, సోషియో కల్చరల్ అసోసియేషన్ వారు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వేదికపై గాంధీబాబును ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడారు. గత 39.ఏళ్ళ క్రితం వి.ఆర్.పురం మండలం, రేఖపల్లి గ్రామంలో గాంధీబాబు ఎ.ఎస్.డి.ఎస్ సంస్థను నెలకొల్పి, ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. వారి సంస్థ గత మూడున్నర దశాబ్దాలుగా నిర్విరామంగా, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ఆ సంస్థ గిరిజనులు,గిరిజనేతర ప్రజలకు అందిస్తున్న సేవలకు గుర్తుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును గాంధీబాబుకు అందించడం జరిగిందని వక్తలు స్పష్టం చేశారు. రాష్ట్రం తరుపున తనకు అందిన ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు తన పై మరిన్ని బాధ్యతలను మోపిందన్నారు.ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ సేవలు, తన శేషజీవితం మన్యం ప్రజలకు అంకితమని భావోద్వేగంతో ఆయన పేర్కొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాలల్లో డ్రగ్స్ వద్దు బ్రో

చింతూరు డిసెంబర్ 7 (ప్రభాతవార్త)



పాఠశాలలో డ్రగ్స్ వద్దు బ్రో అనే వినూత్న కార్యక్రమానికి పోలీస్ శాఖ శ్రీకారం చుట్టింది. ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో, శనివారం టీచర్స్ మరియు పేరెంట్స్ మీట్ సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు, విద్యార్థులకు డ్రగ్స్‌పై పోలీ సులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చింతూరు ఏఎస్ఆర్ఎస్ పాఠశాల నిర్వహించిన కార్యక్రమంలో చింతూరు ఎస్పీ పంకజ్ కుమార్ మీనా మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థినిలకు డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాల పై విస్తృతమైన అవగాహన కల్పించారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి వెళ్ళవద్దని, మాదకద్రవ్యాల జోలికి వెళ్ళి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వ్యసనానికి అలవాటుపడితే మీ జీవితాలతో పాటు కుటుంబాల మీద తీవ్ర పరిణామాలను చూపిస్తుందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం గురించి వివరిస్తూ దీని వల్ల మానసిక, శారీరక, సామాజిక ప్రభావాలు చూపిస్తాయన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. డ్రగ్స్ నిర్మూలన పోస్టర్‌ను ఆవిష్కరించి, విద్యార్థులతో, తల్లిదండ్రులతో మాదకద్రవ్యాల జోలికి వెళ్లకూడదని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ %శ%.దుర్గా ప్రసాద్, ఎస్సై పేరూరి రమేష్, పోలీస్ సిబ్బంది, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అందరూ కలిసి డ్రగ్స్ వద్దు బ్రో అంటూ నినాదాలు చేస్తూ మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని మరియు వాటి వల్ల వచ్చే అనర్థాలను గురికాకోమని ప్రమాణం చేశారు. మత్తు పదార్థాల నివారణకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు కాబడిన ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి కాల్ చేయవలసిందిగా తెలిపారు.

## ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్స్ మీట్




చింతూరు డిసెంబర్ 7, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్స్ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. చింతూరు కస్తూరిబా బాలికల పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్య కమిటీ చైర్పర్సన్ దుర్గా అలాగే ప్రిన్సిపాల్. రమాదేవి మరియు సిబ్బంది ఎస్ఎంసి సభ్యులు అందరి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, మగవాళ్ళకు తాడు లాగుట పెట్టి పోటీ పెట్టి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ దుర్గా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని ఉపాధ్యాయుల సూచనలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఐఏఎస్,డాక్టర్, ఇంజనీరింగ్,లాయర్ కావాలి అని మన పాఠశాలలకు మంచి పేరు తెచ్చుకోవాలి పేర్కొన్నారు ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ ఇక్కడ ప్రతి విద్యార్థిని, విద్యార్థులు నా సొంత పిల్లలుగా చూసుకుంటున్నా వారిని వారి లక్ష్యం వైపు వెళ్లే విధంగా నేను నా ఉపాధ్యాయులు కలిసి కృషి చేస్తున్నామని అన్నారు.అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐటీడీఏ పీవో విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను ఛేదించుకోవాలని ఆ లక్ష్యాల వైపే దిశగా విద్యను అభ్యసించాలి నేటి బాలలు రేపటి భవిష్యత్ భారతావనికి దిశా నిర్దేశం గా ఉండాలని సూచించారు.ఇందులో భాగంగా పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయినిలుగా ఎన్నిక అయినా నలుగురుకి ఉత్తమ ప్రశంసా పత్రాలు పీవో చేతుల మీదుగా అందించారు. గత పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. తల్లిదండ్రులకు కు నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ఈ సమావేశం లో విద్య కమిటీ వైస్ చైర్మన్.వసంత, భాగ్యలక్ష్మి,శేషారావు,ముత్యాల్ ఉపాధ్యాయులు అందరు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయంతోనే ఉత్తమ బోధన

ముంచంగి పుట్టు డిసెంబర్ 7, (ప్రభాతవార్త)



విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయంతోనే ఉత్తమ బోధన సాధ్యమవుతుందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో శనివారం నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల మెగా సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెదబయలు మండలం జిబి దబ్బ ఆశ్రమ బాయ్స్ స్కూల్ –1, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, ముంచంగిపుట్టు మండలంలోని జిటిడబ్ల్యూ గర్ల్స్ 1%ం%2 లలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులే పిల్లల విద్యాభివృద్ధికి మొదటి ఉపాధ్యాయులని మన ఇళ్లే మొదటి బడి అని ఆమె పేర్కొన్నారు. పిల్లలను నిరంతరం గమనిస్తూ ఉండాలని వారి విద్యాభ్యాసాలను మెరుగుపడే విధంగా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల మనోవికాసం వారి అభ్యసన స్థాయి పెంచేది ఉపాధ్యాయులేనని వారు నేర్పిన క్రమశిక్షణే వారి భవిష్యత్తుకు పునాదులు వేస్తాయని ఉపాధ్యాయులను ఉద్దేశించి సుభద్ర తెలిపారు. పాఠశాలలో సమస్యల పరిష్కారం కేవలం ఉపాధ్యాయుల మాత్రమే చేయలేరని తల్లిదండ్రుల బాధ్యత తీసుకున్నప్పుడే అవి పూర్తిస్థాయిలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల సమన్వయంతో పని చేస్తే ఒకవైపు విద్యార్థుల విద్యాభ్యాసం స్థాయి పెరగడం మరోవైపు పాఠశాల స్థితిగతులు మారేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ బడులలో పిల్లలకు సరైన విద్య లభించదనే ఆలోచనను ప్రతి ఒక్కరూ తమ బుర్రల నుంచి తీసివేయాలన్నారు. ఈరోజు విజయాలు సాధిస్తున్న వారంతా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులేనని దానికి మనమంతా గర్వపడాలన్నారు. అయితే గతంలో విద్యార్థులు విద్యాభ్యాసానికి స్కూలుకు వెళ్లి వచ్చే వారిని ఇప్పుడు వారికి ఇతర వ్యాపకాలు ఎక్కువయ్యాయని అందుకే నిరంతరం వారు చేస్తున్న పనులపై దృష్టి సారించాలని సూచన చేశారు. ఉపాధ్యాయుల పనితీరు పైన కూడా విద్యార్థుల తల్లిదండ్రులు నిత్యం పరిశీలించాలని వారితో చర్చలు జరపాలని, విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య వారధులుగా నిలవాలని ఆమె సూచించారు. పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన జరగాలన్న ప్రతి తల్లిదండ్రి పిల్లల ఉత్తమ భవిష్యత్తును కాపాలనుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలపై నిరంతరం ఉండాల్సిందేనని సూచించారు. ఈ కార్యక్రమంలో పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల విద్యాశాఖ అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆకేటిని సత్కరించిన ఉపాధ్యాయులు



నక్కపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని న్యాయంపూడి గ్రామపంచాయతీకి జాతీయ స్థాయిలో అవార్డు పొందిన సందర్భంగా ఎంపీపీ స్కూల్ హెచ్ఎం ఆధ్వర్యంలో సర్పంచ్ రెడ్డి వరహాలు, ఎంపీటీసీ ఆకేటి గోవిందరావులను అభినందిస్తూ ఎంపీటీసీ ఆకేటి గోవిందరావును ఘనంగా సత్కరించారు. స్కూల్ చైర్మన్, స్కూల్ కమిటీ సభ్యులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకురాలు చిలకమ్మ మృతి



నక్కపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని డిఎల్ పురం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి మహిళా నాయకురాలు ఏడిద చిలకమ్మా (72) ఆకస్మికంగా శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. చిలకమ్మా 1983 నుంచి టిడిపిలో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీలో ఉండేది..! అటువంటి చిలకమ్మ శుక్రవారం ఉపాధి పనుల్లో పాల్గొంటూ అధికంగా బీపీ రావడంతో కుప్ప కూలిపోయింది. అక్కడినుంచి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందు కాకినాడ ఆసుపత్రిలో మృతి చెందింది. చిలకమ్మ మృతి పట్ల సర్పంచ్ కిల్లాడ కృష్ణ, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, మాజీ సర్పంచ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏడిద సత్యనారాయణ, తేజ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దూలపల్లి నాగేశ్వరరావు, మాజీ డైరెక్టర్ గింజల శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి గింజల వెంకటరమణ మాజీ సర్పంచ్ గింజల రాంబాబుతోపాటు పలువురు ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఘనంగా ప్రారంభమైన తల్లిదండ్రుల సమావేశాలు..





నక్కపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశానికి మండలంలోని అన్ని పాఠశాలల్లో ఘనంగా ఏర్పాట్లు చేశారు. పాఠశాలలకు తోరణాలు కట్టి ప్రత్యేక బ్యానర్ ఏర్పాటు చేసి తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. విద్యార్థులు ఎదురు వెళ్లి వారికి పుష్పగుచ్చాలి ఇచ్చి కొన్నిచోట్ల పూలు జల్లి వారి పాఠశాలలోకి ఘనంగా స్వాగతం పలికారు. నక్కపల్లిలో బాలికల ఉన్నత పాఠశాలలో చైర్మన్ పెదిరెడ్డి రమేష్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు సుందరావు, కస్తూరిబా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపాల్ సలీమా బేగం, చైర్మన్ దుర్గ ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి, ఎంపి టిసి సభ్యురాలు వీసం దేవి, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌లతోపాటు తల్లిదండ్రులను స్వాగతం పలుకుగా అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సువర్ణ, చైర్మన్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఉపసర్పంచ్ విషం రాజులతోపాటు తల్లిదండ్రులకు స్వాగతం పలికారు.

## విద్యార్థుల నుండి ట్యాబులు లాక్కున్న హైస్కూల్ ఉపాధ్యాయులు వైఖరి శోచనీయం

అనకాపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని మామిడిపాలెం హైస్కూల్లో చదువుతున్న 8, 9,10 తరగతి విద్యార్థుల నుండి గత ప్రభుత్వం ఇచ్చిన మినీ లాప్టాప్‌లను హైస్కూల్లోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బలవంతంగా లాక్కోవడం అన్యాయమని సిపిఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి వై.ఎన్. భద్రం, మండల కార్యదర్శి చెల్లూరు నాగరాజు విమర్శించారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల నుండి ఎటువంటి ఆదేశాలు లేకుండానే గత ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్లను అప్పగించాలని లేకుంటే "టీసి" ఇచ్చేస్తామని బెదిరించి తిరిగి తీసుకోవడం దుర్మార్గమన్నారు. అవి విద్యార్థుల దగ్గర ఉంటే చార్జింగ్ చేసుకొని పాఠ్యాంశాలు నేర్చుకునే అవకాశం ఉందని వారి దగ్గర బలవంతంగా లాక్కొని మూల పడేస్తే ఎలక్ట్రానిక్ పరికరాలు ఉపయోగంలో లేకపోతే పూర్తిగా చెడిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పే ఉపాధ్యాయులే ఇలాంటి విద్యార్థి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సమాజానికి ఏమి సందేశం ఇవ్వగలుగుతారని ప్రశ్నించారు. వెంటనే తీసుకున్న ట్యాబులను విద్యార్థులకు పంపిణీ చేయకుంటే స్కూల్ ఎదుట ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. అధికారుల నుండి ఎలాంటి ఆదేశాలు లేకుండా విద్యార్థులదగ్గర నుండి బలవంతంగా ట్యాబ్లు లాక్కున్న ఘటనపై విచారణ జరిపించి బాధ్యులేని వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## తల్లిదండ్రులకు పోటీలు



నక్కపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మెగా తల్లిదండ్రుల విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా మండలంలోని ఇంచార్జ్ ఎండిఓ వర్మ, ఎంఈఓలు నరేష్, వేమగిరి నూకరాజుల ఆధ్వర్యంలో పలు పాఠశాలలో ఆయా పాఠశాలల చైర్మన్ ఆధ్వర్యంలో ఆటలు పోటీలు తల్లిదండ్రులకు నిర్వ హించారు. ఈ సందర్భంగా చైర్మన్లు అద్దూరి శ్రీను, పెద్దిరెడ్డి రమేష్ లతోపాటు పలువురు చేతుల మీదుగా ఆయా ప్రధానోపాధ్యాయులు సుందర రావు లలితల చేతుల మీదుగా వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.


## కొమ్మాయిగుండం చెరువు వాకింగ్ ట్రాక్ వద్ద స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం



ఎలమంచిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

పట్టణంలోని పురపాలక సంఘంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి శనివారం నిర్వహించే స్వచ్ఛతాహి సేవ కొనసాగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం చైర్పర్సన్ పిల్ల రమా కుమారి వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో స్థానిక అన్న క్యాంటీన్ పక్కన ఉన్న కొమ్మాయిగుడం చెరువు వాకింగ్ ట్రాక్ వద్ద మాస్ క్లీన్ నెస్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ వారంలో ఒకరోజు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, నిరుపయోగంగా ఉన్న వాకింగ్ ట్రాక్ ని శుభ్రం చేయడం ద్వారా వినియోగంలోకి తీసుకువచ్చినట్లు, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ప్రజల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఖాళీ స్థలంలో వేయకుండా ఇంటికి వచ్చిన మున్సిపల్ వర్కర్ కు అందజేయాలని సూచించారు. గత ప్రభుత్వంలో సుమారు 85 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ వాకింగ్ ట్రాక్ ను ఎవరూ పట్టించుకోకుండా వదిలేయడంతో చెత్త తుప్పలతో పేరుకుపై ఉండడంతో మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో తుప్పలను చెత్తను శుభ్రం చేసి వాకింగ్ ట్రాక్ను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీనిని పట్టణ ప్రజలందరూ వినియోగించవలసిందిగా మున్సిపల్ సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమం సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



ఎలమంచిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

పట్టణంలోని కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధనుంజయరావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వినియోగం వల్ల కలిగే దుష్పరీనామాలు, సమస్యలపై విద్యార్థి తల్లిదండ్రులకు విద్యార్థులకు పూర్తి సమాచారాన్ని అందజేశారు. మత్తు పదార్థాలు అలవాటు పడితే జీవితమే నాశనం అయిపోతుంది అని, దీనివలన ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు పాఠశాలకు వచ్చినప్పుడు కనీసం వారంలో ఒకరోజు అన్న ఉపాధ్యాయులతో కానీ ప్రధానోపాధ్యాయుడితో కానీ మాట్లాడుతూ ఉండాలని పిల్లవాడు స్కూలుకి ఎలా వస్తున్నాడు ఎలా చదువుతున్నాడు ఏం చేస్తున్నాడని దానిపై ప్రత్యేక దృష్టి సారించాలని తల్లిదండ్రులను కోరారు. గుడ్ టచ్ బాడ్ టచ్ అనే పదాన్ని కూడా తల్లిదండ్రులు పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఎన్నో ఉన్నతమైన శిఖరాలను అందుకునేందుకు కష్టపడి విద్యను అభ్యసించాలని కోరారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఈరోజు ఉన్నతమైన ఉద్యోగంలో ఉన్నానని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులచే మత్తు పదార్థాలు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం కలిగిన వ్యక్తిని అదుపులోకి..



ఎలమంచిలి డిసెంబర్7, ప్రభాతవార్త

అక్రమ మద్యం అమ్మకాలు సాగిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎక్సైజ్ సీఐ తేజ తెలిపిన వివరాలు ప్రకారం అచ్యుతాపురం మండలం దోసూరు గ్రామ పరిధిలో ఒక షాపులో అనధికారికంగా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో షాపును తనిఖీ చేయగా షాపులోని 87 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దాడిలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినట్లు తెలియజేశారు. ఎవరైనా అనధికారికంగా మద్యం అమ్మకాలు చేసిన, మద్యాన్ని తీసుకెళ్లిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. గ్రామాలలో అనధికారికంగా మద్యం అమ్మితే తమకు సమాచారం తెలియజేయాలని సీఐ తేజ తెలిపారు.

## ఘనంగా మెగా తల్లిదండ్రుల సమావేశం..



నక్కపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

పిల్లలు మంచి భవిష్యత్తు పొందాలంటే ఆ ఆశ మనకు నెరవేరాలంటే నిత్యం వారు చదువు పట్ల వారి వ్యవహార శైలి పట్ల పరిశీలన ఉండాలని అప్పుడే వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒక్కరోజు నిర్వహించిన మెగా తల్లిదం డ్రుల సమావేశం సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌తో కలిసి యస్. రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని పలు విషయాలు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో ఎన్నో మార్పులు తీసుకొచ్చిందన్నారు ప్రధానంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తున్నారని అందులో భాగమే దేశంలో ఎక్కడ జరిగిన విధంగా ఇటువంటి మెగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రధానంగా పిల్లలకు టీచర్స్‌కు మధ్య లక్ష్యాలతో కూడుకున్న సంబంధం ఉన్నప్పుడు మంచి ప్రతిఫలాలు చూడగలుగుతామని అన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని వారి ఆరోగ్యంపై కూడా విద్యాశాఖ దృష్టి పెట్టిందన్నారు. మగ, ఆడ పిల్లఅయినా తొలి గురువు అమ్మ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిపుణులైన ఉపాధ్యాయులు ఉన్నారని దాన్ని ఉపయోగించుకోవాలని మంత్రి కోరారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచాలని సూచించారు. పిల్లలు ప్రస్తుతం సెల్‌ఫోన్ అధికంగా వినియోగిస్తున్నారని దానివల్ల నష్టం ఉందని దీన్ని తెలుసుకొని వ్యవహరించాలని అన్నారు. పిల్లలకు చదువులు చెప్పడం ఒక్కటే టీచర్స్ బాధ్యత కాకుండా వ్యవహారశైలిని కూడా నిత్యం పరిశీలన ఉండాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలు గంజాయికి విపరీతంగా బానిసలు అవుతున్నారని దీని నుంచి పిల్లలను రక్షించుకోవాలని కోరారు. పిల్లలు కూడా గంజాయి మత్తులో విచ్చక్షణరహితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన పిల్లలను-మనమే జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తే, పిల్లలకు బాధ్యత ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల నైతికవిలువలపై దృష్టి సాధించాలని హితవు పలికారు. రానున్న కాలంలో రాయవరం పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇదే కాకుండా హైస్కూల్ గ్రౌండ్‌ను కూడ ఆధునీకరిస్తామని చెప్పారు. ధర్మవరం-యస్ రాయవరం రోడ్డును త్వరలోనే నిధులు మంజూరు చేసి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, డి ఈ ఓ అప్పారావు నాయుడు తదితరులు సమక్షంలో హోం మంత్రి వంగలపూడి అనితను ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన భోజనాల్లో మంత్రి అనితమ్మతోపాటు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొని భోజనం చేశారు. ఆ సమయంలో ఒక విద్యార్థినికి హోంమంత్రి వంగలపూడి అనితమ్మ అన్నం కలిపి ముద్దబెట్టారు. సంఘటన చూసిన విద్యార్థులు సంతోషాన్ని అవధులు లేవు.! ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం, రాష్ట్ర టిడిపి నాయకులు వినోద్ రాజు, ఉపవిద్యశాఖ అధికారి అప్పారావు, ఎంఈఓ, ఎండిఓ, ఎమ్మార్వో వైకాపా నాయకులు బొలిశెట్టి గోవిందు ,పాఠశాల ఉపాధ్యాయులు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా మండలంలోని అన్ని పాఠశాలలో మెగా తల్లిదండ్రుల సమావేశం ఘనంగా నిర్వహించారు.

## అట్టహాసంగా మెగా పేరెంట్స్ సమావేశం



అనకాపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

తిమ్మరాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ కార్యక్రమం అట్ట హాసంగా నిర్వహించారు. స్కూలు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ గాలి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులుకి టగ్ ఆఫ్ వార్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగాలు రాష్ట్ర బీసీ సాధికార ప్రధాన కార్యదర్శి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బీమరశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ ఆడారి మంజు, మండల రెవెన్యూ అధికారి ఉమా మహేశ్వర రావు హాజరయ్యారు. తహశీల్దార్ చేతుల మీదుగా తల్లి దండ్రులకీ బహుమతులు అందించారు. ఉత్తమ ఉపాధ్యాయుడు తూటిపాటి లక్ష్మునాయుడును సన్మానించారు. ఆయన తనవంతుగా ఐదు వేల రూపాయలు హెచ్ఎంకి అందించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా పూర్తి స్తాయిలో అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని బీమరశెట్టి శ్రీనివాస్, ఆడారి మంజు చెప్పారు. అలాగే పూర్వపు విద్యార్థి సరిసా శివ ఐదువేల రూపాయలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి రాము, బీమరశెట్టి కృష్ణారావు, బొడ్డేడ వెంకటరమణ, స్కూల్. కమిటీ చైర్మన్ పెంటకోట అప్పారావు, కర్రి.కృష్ణ, కర్రి హుస్సేలు నాయుడు, కర్రి కేశవ, కర్రి పెద్దబ్బాయి, సురేష్, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకే మెగా పేరెంట్స్ కార్యక్రమం



అనకాపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకే ప్రభుత్వం మెగా పేరెంట్స్ కార్యక్రమం నిర్వహిస్తుందని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 7వ తేదీన మెగా పేరెంట్ టీచర్స్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యను బోధించే విధంగా చదువు పట్ల నిర్లక్ష్యం వహించే విద్యార్థులు పట్ల ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటూ తల్లిదండ్రులతో విద్యార్థి తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి చెప్పి చదువు పట్ల బాధ్యతలు తీసుకుంటే మంచి భవిష్యత్తు విద్యార్థులకు ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన అనేకమైన వసతులు కల్పిస్తుందని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎప్పటికప్పుడు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. మొట్టమొదటిసారిగా ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల స్కూల్లో లోపాలు, విద్యార్థుల లోపాలు, తల్లిదండ్రులు బాధ్యత, మౌలిక సదుపాయాలు చర్చించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. స్కూల్ హెచ్ఎం ఏ సూర్యనారాయణ, స్కూల్ చైర్మన్ కే పద్మావతి, వైస్ చైర్మన్ ఎస్ భాస్కరరావు, ఇన్చార్జ్ హెచ్ఎం కే రాము, ఎన్‌సిసి ఆఫీసర్ కాండ్రేగుల జనార్ధన్, ఉపాధ్యాయులు జి.శివరామకృష్ణ, వి నారాయణరావు, పి.భాస్కరరావు, జి.వి.రామకృష్ణ, పి.కిషోర్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ప్రారంభం..



ఎలమంచిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా సమావేశాలు ఘనంగా ఈ సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చిన తల్లిదండ్రులకు పాఠశాలలోని విద్యార్థులు పుష్పాలు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ప్రతి పాఠశాలలోని ఈ కార్యక్రమం పండుగ వాతావరణం తలపించేలా నిర్వహించారు.పట్టణములోని కొత్తపేట హైస్కూల్ నందు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం ఎంతో ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు, అధికారుల ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన సమావేశం చాలా విలువైనదని, పిల్లలు విద్య, ప్రవర్తన, క్రమశిక్షణ, ఆరోగ్యం క్రీడలపై ఆసక్తి కనబరిచి పిల్లలని మరింత ప్రోత్సహించాలని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖ పాఠశాలలకు విద్యార్థులకు అవసరమైన విషయాలను సమకూర్చడంలో ముందు ఉందని, పాఠశాలలో రోజువారి మెనూతో డొక్కా సీతమ్మ పేరు మీద మధ్యాహ్నం భోజన పథకం ఏర్పాటు చేస్తుందని, విద్యార్థులందరూ పాఠశాలలో ఉండి నాణ్యతతో కూడిన గుణాత్మక విద్యను అందుకోవాలని, నాణ్యమైన అభ్యసన ఫలితాలను సాధించాలని కోరారు. విద్యార్థులు అందరూ గంజాయి డ్రగ్స్ దూరంగా ఉండాలని తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు మండల విద్యాశాఖ అధికారి అరుణ్ కుమార్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్టారు సాంబ, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్రె నానాజీ, బిజెపి నాయకులడు నక్కా శివశంకర్, బొద్దపు రమణ, కరణం రవికుమార్, నమ్మి రమణ, రమణబాబు, పందూరి శ్రీనివాసరావు,స్కూల్ కమిటీ చైర్మన్ కోటారు లలిత, సేనాపతి తులసి, అందే రమణ, శ్రీను,శివ,ముప్పిన కృపారావు,గొలుసుపూడి బుజ్జి, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మెగా తల్లిదండ్రుల సమావేశం సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ ఎస్.రాయవరం హైస్కూల్లో పాల్గొన్న సందర్భంలో సంకల్పబలం పిడికిలి బిగించి చూపించి విద్యార్థులకు ధైర్యం నింపి అనంతరం... జరిగిన భోజనాలు కార్యక్రమంలో విద్యార్థులతో పాటు మంత్రి అనితమ్మ, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ లైన్లో నిల్చని భోజనం వడ్డించుకున్న దృశ్యం... (నక్కపల్లి- ప్రభాతవార్త)




## ఉమ్మలాడలో ఘనంగా గౌరీ పరమేశ్వరి మహోత్సవం



అనకాపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ఉమ్మలాడలో శ్రీ గౌరీ పరమేశ్వరుల మహో త్సవం శనివారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భక్తుల పూజలతో ఆలయం కిటకిట లాడింది. గ్రామ ఎంపీటీసీ సభ్యులు మొల్లేటి కృష్ణ వేణి నారాయణరావు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు మొల్లేటి శంకర్, ఆలయ కమిటీ గౌరీ సేవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లలు బంగారు భవిష్యత్తు కాపాడండి..

మాకవరపాలెం, డిసెంబర్ 7 ప్రభాతవార్త



ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పిల్లల బంగారు భవిష్యత్తును కాపాడాలని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు కోరారు. ఈ మేరకు శనివారం మాకవరపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు (పిటిఏం) ఆత్మీయ సమావేశం జరిగింది. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.ఎ.రామయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆత్మీయ సమావేశం ఒకే రోజు రాష్ట్రమంతటా ఇంత భారీ స్థాయిలో నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు తన చిన్నతనంలోని ప్రాథమిక హైస్కూల్ విద్య ఏ విధంగా జరిగిందో సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాజకీయాలకతీతంగా తాను నర్సీపట్నం నియోజవర్గంలో విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు. దీనిలో భాగంగా నర్సీపట్నం డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల రెసిడెన్షియల్ స్కూల్ మాకవరపాలెం జూనియర్ కళాశాల తేవడం జరిగిందన్నారు. చదువు అంటే తనకెంతో ఇష్టమని చదువుకున్న వ్యక్తి తనతో పాటు కుటుంబముతో పాటు ఆప్రాంతానికి మంచి పేరు తేగలరని తన విశ్వాసం అన్నారు. మాకవరపాలెంలో జరుగుతున్న ఆత్మీయ సమావేశం ఇంత భారీ స్థాయిలో జరగడం పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులను స్పీకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈరోజు రాష్ట్రమంతటా 45వేల 94పాఠశాలల్లో 35లక్షల 84వేల మంది విద్యార్థులతో,1,88,266 మంది ఉపాధ్యాయులతో, 1, 71 వేల 60మంది విద్యార్థుల తల్లిదండ్రులతో, 50 వేల మంది ప్రజాప్రతినిధులు హాజరైన అతి పెద్ద కార్యక్రమం అన్నారు. ఒకే వేదికపై ఆత్మీయ సమావేశం నిర్వహించడం తన రాజకీయ జీవితంలో మొట్టమొదటిసారిగా చూస్తున్నానని అయ్యన్న తెలిపారు. ఆత్మీయ సమావేశం ప్రాధాన్యతను విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గుర్తించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఎంతో బాధ్యత ఉందని, బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులకు సమానంగా ఉందని అయ్యన్నపాత్రున్నారు. తండ్రి కంటే తల్లిబాధ్యత వహించాలని తల్లి చేతుల్లోనే పిల్లల భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందన్నారు.మాకవరపాలెం జిల్లాపరిషత్ హైస్కూల్ తోపాటు అన్ని జిల్లాపరిషత్ హైస్కూల్లో యూపీ స్కూల్లు అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించడం జరుగుతుందన్నారు. దీనికి ప్రైవేట్ కంపెనీలతో మాట్లాడి సిఎస్ఆర్ ఫండ్స్ కింద అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి హై స్కూల్ కు, అప్పర్ ప్రైమరీ స్కూలుకు ఆర్వో - ప్లాంట్ ( మినరల్ వాటర్)ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు శుద్ధి చేసిన మంచినీరు త్రాగే విధంగా ఉపాధ్యాయులు బాధ్యతతీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు పాఠశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు చెందిన ప్రోగ్రెస్ కార్డులను సబ్జెక్టుల వారిగా మార్కులు జాబితాను పరిశీలించారు. చాలామంది విద్యార్థులు ఇంగ్లీష్ సబ్జెక్టులో తక్కువ మార్కులు వస్తున్నట్లు గమనించారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులను కలిసి విద్యార్థి వెనుకబాటు తనానికి కారణం తెలుసుకోవాలన్నారు. సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గ్రామీణ మారుమూల ప్రాంతాల నుంచి చదివిన విద్యార్థులు ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ డాక్టర్ ఇంజనీర్ వంటి స్థానాలు సాధించిన విషయం సందర్భంగా సభలో గుర్తిచేశారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు టీవీలకు సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని దీనికి తల్లిదండ్రులు బాధ్యులని అయ్యన్న సున్నితంగా హెచ్చరించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సభా వేదికపై రప్పించి వారిని అభినందించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ డ్రాయింగ్ టీచర్ తన స్వహస్తాలతో రూపొందించిన అయ్యన్న చిత్రపటాన్ని స్పీకర్‌కు అందజేశారు. పాఠశాల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు స్పీకర్ అయ్యన్నతో పాటు ఆత్మీయ సమావేశం హాజరైన సభికులను అలరించాయి. ఆత్మీయ సమావేశ ప్రాంగణంలో స్థానిక పిహెచ్సి వైద్యులు శ్రీవిద్య ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్రావు తహసీల్దార్ రామారావు ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఎంఈఓ మూర్తి, ప్రజా ప్రతినిధులు రాజన్న సూర్యచంద్ర ఆర్‌వై పాత్రుడు అల్లు రామునాయుడు రుత్తల శేషుకుమార్, పోతల రాంబాబు అధిక సంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజాప్రతిథులు విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం..

ఎలమంచిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త



పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మీటింగ్ దోహదపడు తుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వి. ఎస్ సాయిబాబా అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల విద్యా వికాసం, వివిధ అంశాలలో వారి అభివృద్ధిని తల్లి దండ్రులతో చర్చించారు. డ్రగ్స్ నివారణ చర్యలు చేపట్టాలని రూరల్ పోలీస్ అధికారి గణేశ్ విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. డ్రగ్స్ నివారణకై పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమ ప్రత్యేక అధికారి మండల వ్యవసాయాధికారి మోహన్ రావు తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లలతో సమయం కేటాయించాలని కోరారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన యల్లపు ప్రశాంతి కి విశ్రాంత ఉపాధ్యాయులు దొడ్డి మారునాయుడు రెండు వేల రూపాయలు నగదు ప్రోత్సాహకం అందించారు. తల్లులకు రంగోళి, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ పి. ఎన్ విశ్వేశ్వరరావు, మాజీ సర్పంచ్ కర్రి లక్ష్మి, మాజీ కౌన్సిలర్ యల్లపు గోపి, మాజీ ఎంపీటీసీ పిళ్ళా రామ స్వామి నాయుడు, కర్రి ఝాన్సీ, యల్లపు శ్రీను, భీమరశెట్టి శివ, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్ధికి టీచర్లు ఉపాధ్యాయులదే బాధ్యత

మాకవరపాలెం డిసెంబర్ 7, ప్రభాతవార్త



విద్యార్థులు చదువులో రాణిస్తూ ఉన్నత శిఖరాల అధిరోహించాలి అంటే ఉపాధ్యాయులతోపాటు విద్యార్థి తల్లిదండ్రులకు సమాన బాధ్యత ఉంటుందని స్థానిక ఎస్సై పి.దామోదర్ నాయుడు అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో మెగా పేరెంట్ టీచర్ ఆత్మీయ సమావేశం జరిగింది. కస్తూర్బా పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కేతిరెడ్డి సరోజినీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ రుత్తల లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై విద్యార్థుల తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడారు. ఒక విద్యార్థి ఎదుగుదల పాఠశాలలో ఉపాధ్యాయులు ఇంటికి వచ్చిన తర్వాత వారి తల్లిదండ్రులు సమాన బాధ్యత వహించినప్పుడే విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి చెందేందుకు దోహద పడుతుందని దామోదర్ నాయుడు అన్నారు. కస్తూర్బా పాఠశాల గ్రామానికి దూరంగా ఉన్నప్పటికీ బాలికలు చదివే స్కూల్ కావడంతో పోలీస్ ప్రత్యేకంగా నిఘా ఉంచినట్లు ఎస్ఐ తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ లక్ష్మీ మాట్లాడుతూ ప్రాథమిక విద్యతోనే విద్యార్థి చదువు పట్ల ఆసక్తితో,పురోగతి సాధించే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పూర్తిస్థాయి బాధ్యత తీసుకోవాల న్నారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి త్రివేణి మాట్లాడుతూ పాఠశాల పరిధిలో ఉపాధ్యాయులు తరపున తమ వంతు పూర్తి బాధ్యత,కృషి ఉంటుందన్నారు. అదే విధంగా విద్యార్థులు తల్లిదండ్రులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లగిశపల్లి పాఠశాలలో ఘనంగా ఆత్మీసమావేశం

పాడేరు,డిసెంబర్7, ప్రభాతవార్త



పాడేరు మండలం లగిశపల్లి పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటీడీఏప్రాజెక్ట్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి టీవీ బ్రాహ్మజీరావు, ఎంఈఓ-1,2లు విశ్వప్రసాద్, సరస్వతి దేవిల పర్యవేక్షణలో పాడేరు మండలం లగిసపల్లి జియుపి పాఠశాల ప్రాంగణంలో సోమవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీసమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ లకే పార్వతమ్మ, ఎంపీటీసీ రామకృష్ణ పాత్రుడు, పూర్వ విద్యార్థులు లకే అబ్బాయి దొర, శ్రీను, సంజీవరావు తో దాతలను సాదరంగా స్వాగతం పలికారు. విద్యా ప్రగతిపై వక్తలు సందేశం ఇచ్చారు. స్కూల్ పురోగతి పై తల్లిదండ్రులు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, ఇతర పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు రెండు కళ్ళు లాంటి వాళ్లు

డుంబ్రిగూడ, డిసెంబర్7, ప్రభాతవార్త



నేటి సమాజంలో విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు రెండు కళ్ళు లాంటి వాళ్లని డుంబ్రిగూడ మండల జడ్పిటిసి చటారి జానకమ్మ అన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం డుంబ్రిగూడ మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పిటిఎం సమావేశము నిర్వహించడం జరిగింది. కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన పిటిఎం సమావేశానికి హాజరైన జడ్పిటిసి జానకమ్మ మాట్లాడుతూ తల్లితండ్రులు విద్యార్థుల కు పాఠశాల వైపు రప్పించ లా కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ రోజుల్లో పేదరికం నిర్మూలించగలిగేది విద్య మాత్రమేనని ఆమె అన్నారు. అలాగే కోఆప్షన్ ఎంపీటీసీ మండ్య గురు గీత మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు రెండు కళ్ళుంటువాలని వారు ఎవరు నిర్లక్ష్యం వహించిన ఆ విద్యార్థి భవిష్యత్తు నాశనమవుతుందని ఆమె అన్నారు. అదేవిధంగా పోతంగి సర్పంచ్ వెంకట్రావు మాట్లాడుతూ తల్లిదండ్రులు కుటుంబం నుండి విద్యార్థులు ల ను పంపేటప్పుడు చక్కటి సంస్కారం వినయం సత్ ప్రవర్తన కలిగేలా తల్లితండ్రులు నేర్పించే అవశ్య అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా ఎంపీపీ ఎస్ ఉయ్యాలగూడ పాఠశాలలో నిర్వహించిన పి టి యం సమావేశంలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మిడి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం ఏకమై ముందుగా క్రమశిక్షణ తోపాటు విద్య పై దృష్టి సారించినట్లయితే వారి భవిష్యత్తు బంగారంగా ఉంటుందని ఆయన అన్నారు. క్రమశిక్షణ లేని జీవితం సున్నమని విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందించడానికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. డుంబ్రిగూడ కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ భవాని, పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి...

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 7ప్రభాతవార్త



బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని అంతే కాకుండా తల్లి దండ్రులు తమ పిల్లలకు ప్రతీ రోజూ బడికి పంపించాలని తూటంగి సూపర్ సర్పంచ్ గద్దంగి లక్ష్మణ్ అన్నారు. మండలంలోని తూ టాంగి టంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు పోయ సింహాద్రి, విద్య కమిటీ చైర్మన్ వంజే రమేష్ ఆధ్వర్యంలో జరిగిన తల్లి దండ్రులు- ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశానికి సూపర్ సర్పంచ్ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల గాని తమ పిల్లలను చదివించుకునే తల్లిదండ్రులు గాని ప్రభుత్వ బడి అనే చిన్న చూపు వద్దన్నారు. పిల్లలకు ఇల్లే మొదటి పాఠశాలని, తల్లిదండ్రులే తొలి ఉపాధ్యాయులని ఆయన పేర్కొన్నారు. పిల్లల విద్యాభివృద్ధి, మనోవికాసం కేవలం విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల పైనే ఆధారపడి ఉంటుందన్నారు. పిల్లలు నిరంతరం ఏం చేస్తున్నారనే విషయంపై ఒక కంట కనిపెట్టి ఉండాలని సూచించారు. ఎవరికి వారే యమునా తీరే అనే కాకుండా పిల్లలు సెల్ ఫోన్ వాడిన, ఇంటికి ఆలస్యంగా వచ్చిన వారి చేసే పనుల్లో తేడా వచ్చిన కచ్చి తంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గమనించాలని చెప్పారు. సాంకేతిక విప్లవం భారీ ఎత్తున అభివృద్ధి చెందిన నేపథ్యంలో సెల్ఫోన్ ద్వారా అందిపుచ్చుకున్నవాళ్లు ఉజ్వల భవిష్యత్తు పొందుతు న్నారని పెడదారి పట్టిన వాళ్లు జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జీవితంలో మంచి వైపు పయనించాలని అప్పుడే ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు. అంతకు ముందు విద్యార్థు లచే పలు సాంస్కృతిక నృత్యాలు, ముగ్గుల పోటీలు వంటి ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులను అందజేశారు. తోటి ఉపాధ్యాయులు, విద్య కమిటీ సభ్యులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో సంస్కరణ దిశగా అడుగులు


పాడేరు, డిసెంబర్ 7,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో పటిష్టమైన సంస్కరణలు అమలు చేస్తుందని జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల -1లో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2020 సంవత్సరంలో కోవిడ్ ఇబ్బందులను ఎదుర్కొని అందరం ఇళ్లల్లోనే ఉండిపోయామని గుర్తు చేశారు. అదేవిధంగా ఇప్పుడు గంజాయిని వినియోగిస్తున్న వారు ఇళ్లకే పరిమితమై ఉండిపోతున్నారని చెప్పారు. గంజాయి సేవించి బయటకు తిరిగితే పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారని హెచ్చరించారు. ప్రతిరోజు పదిమంది యువకులపై గంజాయి కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుంద న్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత క్రైమ్ కు పాల్పడుతున్నారని చెప్పారు. తల్లిదండ్రులు కళ్ళు తెరుచుకుని పిల్లలపై దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లలపై దృష్టి పెట్టకపోవడం వల్ల మీ పిల్లలే జైలుకు వెళుతున్నారని చెప్పారు. తల్లులు గాంధారి లాగా కాకుండా సరస్వతి దేవి లాగా వ్యవహరించాలని పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు. గిరిజన ప్రాంతం మిర్యాలకు, రాజ్మా సాగు, సిల్వర్ ఓక్, కాఫీ సాగుకు ప్రసిద్ధి చెందాలని చెప్పారు. గిరిజన ప్రాంతంలో ప్రతి గ్రామం కాఫీకి ప్రసిద్ధి చెందాలని గంజాయిని నిర్మూలించాలని సూచించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలో తమ పిల్లలు ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులు పర్యవేక్షించాలని సూచించారు. పిల్లల మంచి అలవాట్లు చెడు అలవాట్లు తల్లిదండ్రులు గమనించాలని అన్నారు. కాఫీ సాగుతూ మన్య ప్రాంతం ప్రపంచ ప్రఖ్యాతి పొందిందని గంజాయి సాగుతో అంతే చెడ్డ పేరు వస్తుందని పేర్కొన్నారు. గంజాయి వద్దు చదువే వెలుగని స్పష్టం చేశారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే మత్తు మనల్ని వదలదని మనం మత్తును వదలమని అన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మార్గదర్శిని కార్యక్రమాన్ని అమలు చేసి కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. అంతకుముందు గంజాయి నివారణ పై రూపొందించిన గోడ పత్రికలను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా డ్రగ్స్ వద్దు బ్రో అనే గోడ పత్రికను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. విద్యార్థులకు హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. గుత్తుల పుట్టు పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ అనంతరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ గుత్తుల పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో జరిగిన మెగా టీచర్స్ పేరెంట్స్ మీట్ లో పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పష్టం చేశారు. కెరియర్ గైడెన్స్ పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇంజనీరింగ్ ,మెడికల్, గ్రూప్ వన్, గ్రూప్ 2, వృత్తి విద్యా కోర్సులు, సివిల్స్ సర్వీసెస్ పై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రాజెక్ట్ అధికారి, స్వయంగా భోజనాలు వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి వెంకటరమణ, డిఎస్పి ప్రమోద్, సీఐ జీన బంధు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు శేషాద్రి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా, డాక్టర్ అబ్దుల్ బషీర్, విద్య కమిటీ చైర్పర్సన్ పోతు రాస దాసమ్మ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చక్కని రోడ్ల నిర్మాణమే కూటమి ప్రభుత్వలక్ష్యం

కొయ్యూరు డిసెంబర్ 7 ప్రభాతవార్త



ప్రజలకు అవసరమైన అన్ని రోడ్లను చక్కగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ తెలిపారు. కొయ్యూరు నుండి కాకరపాడు వరకు ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మ తు పనుల నిమిత్తం రూ. 12 లక్షలు నిధులు విడుదల అవడంతో శనివారం సాయంత్రం కొయ్యూరు రాజేంద్రపాలెం సర్పంచులు మాకాడ బాలరాజు, పీట సింహాచలం, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, మర్రివాడ సెగ్మెంట్ ఎంపీటీసీ పిల్లా గంగాభవాని, కొయ్యూరు ఎంపీటీసీ మల్లికార్జున్ తదితరులతో కలిసి రోడ్డు మరమ్మతుల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ- మున్ముందు ఏ ఒక్క రోడ్డు బాగోలేదన్న ఫిర్యాదులు ఉండబోవన్నారు. కూటమి ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ను ఇస్తోందన్నారు. మండలంలో ఇంకా పలురోడ్ల కొత్తగా నిర్మాణాలకు, పలు రోడ్లు మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు జరిగాయని, రేపో, మాపో ఆ పనులను కూడా ప్రారంభించనున్నట్టు ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి జయరాజ్, కాంట్రాక్టర్ అరిసెట్టి రమణయ్య, టిడిపినేతలు అనిశెట్టి చిరంజీవి, కొట్టేటి భాస్కరరావు, మట్టపర్తి అప్పలరాజు, చవాకుల స్వామి, దొడ్డవరం చక్రి, కోన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 120 గ్రామాల్లో దుర్గామల్లేశ్వరస్వామి ప్రచార రథయాత్ర...

రాజవొమ్మంగి, డిసెంబరు 7, ప్రభాతవార్త



హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా ఈనెల 6 తేదీ విజయవాడ నుండి బయలుదేరి 12వ తేదీ శ్రీకాకుళం సమీప శ్రీముఖలింగం వరకూ దుర్గా మల్లేశ్వరస్వామి ప్రచార రథ యాత్ర విజయవాడ ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి కె.ఎస్.రామారావు అదేశాలతో జరుగుతున్నట్లు పురోహితులు ఉప్పల మురళీధర శాస్త్రి తెలిపారు. 120 గ్రామాల్లో రథయాత్ర సాగుతున్నట్లు వివరించారు. 6న విజయవాడలో బయలుదేరి తణుకు మీదుగా యాత్ర సాగిందన్నారు. 7 తేదీన ఏలేశ్వరం నుండి జె.అన్నవరం చేరుకున్నట్లు వెల్లడించారు. 8తేదీ ఆదివారం గురు భవాని తోట సూరిబాబు, కాళ్లకూరి రాంబాబు వారి పర్యవేక్షణలో పులిగోగులపాడు, మంగంపాడు, మారేడుబాక, రత్నాలపేట, బలిజిపాడు, వంచంగి, జి.కొత్తపల్లి, కరుదేవపాలెం, దుర్గానగర్, చికిలింత (కుంకుమ పూజ), వనకరాయి, జడ్డంగి గ్రామానికి రాత్రి రథం చేరుకోవడం జరుగుతుందని అన్నారు. 9న జడ్డంగి, దూసరపాము మీదుగా కృష్ణదేవిపేట, పెదవలస, అంతర్ల, లోతుగడ్డ జంక్షన్, చింతపల్లి, పెద జడుమూరు, జి.మాడుగుల, పాడేరు, మోదకొండమ్మ ఆలయం, అరకువ్యాలీలో రాత్రి బస జరుగు తుందని అన్నారు. 10న అరకువ్యాలీలో రథయాత్ర మొదలవుతుందని అన్నారు. భక్తులు వద్దకు అమ్మవారు రథం వస్తుందని భక్తులు దర్శించుకొవాలన్నారు. ఉప్పల మురళీధరశాస్త్రి, అశ్విని కుమా రశర్మ, గంగాధర శాస్త్రి, గురుభవాని తోట సూరిబాబు, కాళ్లకూరి రాంబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జీకేవీధిలో ఘనంగా మెగా పేరెంట్స్ డే వేడుకలు

గూడెంకొత్తవీధి డిసెంబర్ 7, ప్రభాతవార్త



విద్యతోనే సమ సమాజ నిర్మాణం బాల బాలికల అభివృద్ధి సాధ్యపడుతుందని పలువురు వక్తలు అన్నారు. జీకేవీధిలో ఏకలవ్య,బాలికల ఆశ్రమ, బాలుర ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ఎంపీపీ బోయిన కుమారి, ఆదివాసి పార్టీ అధ్యక్షులు రాజబాబు,సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర,ఎస్సై అప్పలసూరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ భవిష్యత్తు అభివృద్ధి విద్యతోనే సాధ్యపడుతుందని విద్యారంగంలో రాణిస్తే కీర్తి ప్రతిష్టలతో తల్లిదండ్రులకు ఉపాధ్యా యులకు గర్వపడే అవకాశం ఉంటుందని వారన్నారు.తల్లితండ్రులు గురువులు విద్యార్థులకు రెండు కళ్ళని బాల్యంలో చూసుకునేది తల్లిదండ్రులైతే భవిష్యత్తు చూపేది గురువులు మాత్రమేనన్నారు. విద్యాబుద్ధులతో మెలకువలు నేర్చుకొని అంచెలంచెల అభివృద్ధి సాధించాలని విద్యార్థులకు సూచించారు. పేదరికం నిర్మూలించ డానికి క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతగానో దోహదపడుతుందన్నారు. అన్ని రంగాలలో రాణించేందుకు విద్య మాత్రమే కీలకమవుతుందని క్రమశిక్షణ,పట్టుదల, నిబద్ధత,నిరంతర శ్రమతో సర్వం సాధ్యమే అన్నారు. చదువే శరణ్యంగా భావించి అన్ని రంగాలలో రాణిస్తూ తల్లితండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకువస్తూ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచనలిచ్చారు.విద్యార్థుల భవిష్యత్తు కార్యాచరణ, విద్యారంగంలో క్రమక్రమంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన సలహాలను అందించారు.అనంతరం ఆటపాటలతో అద్భుతమైన నృత్యాలతో ఆనందంగా కార్యక్రమం సాగించారు.ఈ సందర్భంగా పాఠశాల లంతా విద్యార్థుల తల్లిదండ్రుల ప్రేమానురాగాల మధ్య పండగ వాతావరణం నెలకొంది.సహా పంక్తి బోధనలతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావడానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## సమావేశానికి హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

చింతపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త




రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ ఆదేశాలతో బడివైపు ఒక అడుగు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం చింతపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించారు. చింతపల్లిలోని గిరిజన బాలికల పాఠశాలలో, గిరిజన బాలురు పాఠశాల 1,2, వివిధ పాఠశాలలో ఆత్మీయ సమావేశానికి హాజరైన అధికారులు, నాయకులు మాట్లాడారు. దీనిలో భాగంగా చౌడుపల్లి ఎంపీ యు పి స్కూల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న చింతపల్లి తహసిల్దార్ రవికుమార్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. పేదరికాన్ని జయించాలంటే విద్య ఒక్కటే మార్గమని విద్య అనే దీపం కలిగి ఉన్నవారు అనేకమందిని విద్యావంతులనుగా వెలిగించి చైతన్యవంతులను చేయగలరని ఆయన చెప్పారు. విద్య క్రమశిక్షణను చక్కటి సంస్కారాన్ని నేర్పుతుందన్నారు. సమాజంలో గౌరవప్రదంగా బతకాలంటే విద్య యొక్క ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బాలికల పాఠశాలలో మండల తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు చల్లంగి లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు పంపించేలా చూడాలన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు గురువులు దిశా నిర్దేశకులని ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి కొనియాడారు. ఎంపీపీ స్కూల్ గంజి గడ్డ గ్రామంలో బడివైపు ఒక అడుగు తల్లిదండ్రుల సమావేశం ఘనంగా జరిగింది. ముగ్గుల పోటీలు, రోప్ చాలెంజ్ తదితర పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. స్థానిక ఎంపీడీవో శ్రీనివాస రావు, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్లు లలిత, పుష్పలత, స్థానిక ఎంపీటీసీ సభ్యులు,ఎంఈఓలు ప్రసాద్, బోడం నాయుడు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జర్రకొండలరావు, సాగిన రామరాజు పడాల్, కుడుముల కాంతారావు, వసుపరి అరుణ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయండి

అరకులోయ, డిసెంబర్ 7, ప్రభాతవార్త



విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి వారిని కొనసాగించి, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని అరకు టౌన్ షిప్ ఎంపీటీసీ దురియా ఆనంద్ కోరారు. శుక్రవారం మండలంలోని యండపల్లివలస ఏపీ టిడబ్ల్యూఆర్ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల విద్యార్థిని తండ్రిగా పాల్గొన్న అరకు టౌన్షిప్ ఎంపీటీసీ దురియా ఆనంద్ మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గత కొద్దిరోజులుగా సమ్మెబాట పట్టడం వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో 19 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా కేవలం ప్రిన్సిపాల్ తో కలిపి నలుగురు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారని, దీనివలన విద్యార్థులు విద్య పరంగా ఎంతో నష్టపోయినట్లు తెలిపారు. దీనివలన మరి కొద్ది నెలల్లో జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఏ విధంగా పరీక్షలు రాస్తారని, విద్యార్థుల భవిష్యత్తుకి బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



మత్తు పదార్థాలకు వ్యాసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని విద్య ద్వారా భవిష్యత్తు అభివృద్దే లక్ష్యంగా క్రమశిక్షణతో మెలగాలని జీకేవీది సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ అన్నారు. శనివారం పూజారి పాకలు కొత్తూరు పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన విద్య ద్వారా జీవితం ఉన్నత శిఖరాలకు చేరుతుందని క్రమశిక్షణ, పట్టుదల, నిబద్ధతతో విద్య నభ్యాసించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాలను మదిలో మలచుకొని సాధించగల మనే నమ్మకంతో శ్రమించాలన్నారు.చెడు మార్గాలకు పోకుండా వ్యసనాలకు బానిస కాకుండా గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. క్రమ శిక్షణతో సంకల్పిస్తే లక్ష్యాలను చేదించడం సులభమే అన్నారు. పేదరికాన్ని నిర్మూలించడానికి విద్య ఆయుధమని ఉన్నతమైన ఆలోచనలతో ముందుకు సాగుతూ తల్లితండ్రులకు,గురువులకు కీర్తి ప్రతిష్టల తో కూడిన ఉన్నతమైన గౌరవాన్ని అందించాలన్నారు.విద్యతో సర్వం సాధ్యమేనని తల్లితండ్రుల కలలను పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థిపై ఉంటుందని సలహాలు సూచనలిచ్చారు. స్థానిక పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయండి..

అరకులోయ, డిసెంబర్ 7, ప్రభాతవార్త



అరుకు రైల్వే స్టేషన్ పరిధిలో పని చేస్తున్న రన్నింగ్ రూమ్, స్లిపర్స్, గెస్ట్ హౌస్, రైల్వే ట్రాకర్లు లో పనిచేస్తున్న కార్మికులకు చట్ట ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని శుక్రవారం సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు అరకు రైల్వే స్టేషన్ రన్నింగ్ రూమ్ అధికారికి రైల్వే కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు) అనుబంధం ఆధ్వర్యంలో డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత ఐదు ఏళ్ళ నుండి పనిచేస్తున్న కార్మికులకు, రైల్వే కాంట్రాక్టర్లు చట్ట ప్రకారం జీతాలు చెల్లించకుండా, కార్మికులకు రైల్వే బోర్డు ఇస్తున్న వేతనంలో కోత విధిస్తున్నారని తెలిపారు. అదే విధంగా పిఎఫ్, ఈఎస్ఐ పేరుతో జీతాల్లో కోత విధిస్తున్నారని తెలిపారు. తక్షణమే ఈ సమస్యను ఉన్నతాధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనిపై విశాఖ డిఆర్ఎంకి కూడా కాంట్రాక్టర్ పై ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 7, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం వివిధ పాఠశాలల్లో శనివారం ఏర్పాటుచేసిన విద్యార్థులు,ఉపాధ్యాయులఆత్మీయ సమావేశానికి హాజరైనా ఎస్సై పాపి నాయుడు హాజరై మత్తు పానీయాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని స్మార్ట్ ఫోన్లకు బానిసలు కాకుండా ఉండాలని చెడువేషణలకు విద్యార్థుల దూరంగా ఉండాలని ఆయన కోరారు.

## విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు

కొయ్యూరు, డిసెంబర్7, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. డౌనూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్కు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే భవిష్యత్తులో ఏం అవ్వాలో నిర్ణయించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థుల చదువులను సామర్థ్యాలను పర్యవేక్షించాలని సూచించారు. మంచిగా చదువుతున్నది లేనిది ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు వారం వారం పర్యవేక్షించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ టీచర్లు ఉంటున్నారని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో రేటింగ్ ఇవ్వడం జరుగుతోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మార్గదర్శిని కార్యక్రమాన్ని అమలు చేశామని అన్నారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. పాఠశాల విద్యార్థులకు హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డును ఇస్తామన్నారు. ప్రోగ్రెస్ కార్డులో విద్యార్థుల మార్కులతోపాటు ఆరోగ్య సమస్యలు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థి బలాలు బలహీనతలు నమోదు చేస్తారని అన్నారు. రంగవల్లులు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ బ్రహ్మజీ రావు, ఎటిడబ్ల్యూ ఓ క్రాంతికుమార్, ఎం.ఈ. ఓ రాంబాబు, ఎంపీపీ రమేష్,హెచ్ ఎం ప్రభుదాసు, పలువురు ఉపాధ్యాయులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### గంజాయి సాగు.... మాదక ద్రవ్యాల వ్యాప్తిపై దీర్ఘకాలిక సవాళ్లను ఎదుర్కొనేందుకు

## అల్లూరి జిల్లాలో పోలీస్ శాఖ సమగ్ర వ్యూహం

పాడేరు,డిసెంబర్7, ప్రభాతవార్త



ఆలూరి సీతారామరాజు జిల్లా పరిపాలన..గంజాయి సాగు, మాదక ద్రవ్యాల వ్యాప్తిపై దీర్ఘకాలిక సవాళ్లను ఎదుర్కొనేందుకు సమగ్ర వ్యూహాన్ని ఈ ఏడాది జూన్ 12న ప్రారంభించామని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు.శనివారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఈ విస్తృతమైన కార్యక్రమంలో 258 గ్రామాలలో సర్వేలు నిర్వహించి, సుమారు 9,200 ఎకరాలను కవర్ చేశామన్నారు. 195 అతిదూరమైన గ్రామాలలో 7,500 ఎకరాల వ్యాప్తంగా డ్రోన్ పర్యవేక్షణ కూడా గంజాయి సాగుపై చేపట్టడం జరిగిందన్నారు. ఈ చర్యలు 22 గ్రామాలలో 81 స్థానాల్లో 43.45 ఎకరాల గంజా సాగును గుర్తించి, వాటిని ధ్వంసం చేయటానికి నడిపించాయన్నారు. ముఖ్యంగా జి.మాడుగుల, పెదబయలు, ముంచింగుపుట్ మరియు కొయ్యూరు మండలాలలో ఆధునిక డ్రోన్ సాంకేతికత ఉపయోగంతో ఈ ప్రాంతాల్లో సమర్థమైన పర్యవేక్షణ మరియు చర్యలు తీసుకోవడం సాధ్యమైందన్నారు. గంజా సాగు నుండి విముక్తి పొందడానికి ప్రత్యామ్నాయ పంటలు గిరిజనులతో వేయించడానికి కీలకమైన ఈ ప్రణాళికలో కీలకమైన అంశంగాఉందన్నారు. అవకాడో, కాఫీ, అరటికాయ, మిరియాలు వంటి 22 రకాల అధిక ఉత్పత్తి కలిగిన పంటల పంపిణీ ద్వారా 10,224 రైతులకు లాభాలు చేకూర్చేవి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలు రూ.141.50 కోట్ల విలువైన మొక్కలు 35,618 రైతులకు రూ.6.93 కోట్ల విలువైన 4,496 క్వింటలు రాజ్మా విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే యువత సాధికారత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు., ఉదాహరణకి, "నిర్మాణం" ఏపీ మెడ్ టెక్జోన్, విశాఖపట్నంలో 110 ఆదివాసీ విద్యార్థులకు పారిశ్రామిక అవగాహనను అందించడం, అలాగే "స్ఫూర్తి" (ఎస్ ఎస్ సి డి జి) -2024 శిక్షణ కోసం 683 ఆదివాసీ యువత రిజిస్టర్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో సామూహిక నిరోధాన్ని పెంచాయన్నారు. "సంకల్పం" అవగాహన కార్యక్రమాలు స్కూల్, కాలేజీ, గ్రామాలలో 622 కార్యక్రమాల ద్వారా 20,826 మంది పాల్గొనేవారిని చేరుకోగా, 5,200 సమాచార పత్రాలు (బ్రౌచర్స్)పంపిణీ చేశామని ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు. గంజా రవాణా కట్టడి చర్యలు కూడా కీలక పాత్ర పోషించాయన్నారు. 172 ఎన్డిపిఎస్ కేసులు నమోదు చేశామన్నారు.507 మందినీ అరెస్టులు చేశామన్నారు.15,023.54 కిలోలు గంజా, 3.05 కిలోలు హ్యాష్ ఆయిల్ లాంటి వస్తువులు పట్టుబడ్డాయన్నారు. గతంలో పరారైన నిందితులు 148 మందిని కూడా అరెస్టు చేయడం జరిగిందనీ ఎస్పీ తెలిపారు. పునరావృత నిందితుల కోసం 65 మంది కొత్తగా అనుమానితుల షీట్స్ తెరవగా మొత్తం 336 అనుమానితుల షీట్స్ అయ్యాయన్నారు. ఆధునిక సాంకేతికత, పరిపాలన ప్రోత్సాహం, సమాజ ప్రేరణ, కఠిన చట్టపరమైన చర్యలను కలుపుకున్న ఈ మల్టీ-ఫేసెటెడ్ దృష్టికోణం ఆల్లూరి జిల్లా గంజా సాగు, మాదక ద్రవ్యాల వ్యాప్తిని సమర్థంగా పోరాడేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామనీ ఎస్పీ అమిత్ బర్దర్ స్పష్టం చేశారు. పాడేరు డిఎస్పీ ప్రమోద్,పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ దీనబంధు, పెదబయలు ఎస్ఐ కె.రమణ, ముంచంగిపుట్టు ఎస్ఐ జె.రామకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

రంపచోడవరం. డిసెంబర్ 7, ప్రభాతవార్త



రంపచోడవరం-దేవిపట్నం. ఇందుకూరు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవీపట్నం ఎస్సై షరీఫ్ తహసిల్దార్ టి.సత్యనారాయణ ఎంపీడీవో రత్నకుమారి, హెడ్మాస్టర్ ముత్యాలరావు, ఎస్ఎంసి చైర్మన్ సామి రెడ్డి వీరభద్ర రామకృష్ణవిద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. తాసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్య నేర్చుకోవాలి అన్నారు. నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలన్నారు. ఎస్సై షరీఫ్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడటం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. మాదక దవ్యాలను వాడమని వాటికి దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎంపిడివో రత్నకుమారి విద్యార్థులకు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. తల్లిదండ్రులకు రంగోలి మొదలగు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు విద్యార్థులతోపాటు తల్లిదండ్రులకు మధ్యాహ్నం భోజనం పెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం....

ఎటపాక, డిసెంబర్ 7, ప్రభాతవార్త




మండల పరిధిలోని గౌరీదేవి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమవేశం ప్రధానోపాధ్యాయులు కణితి శేఖర్ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించడమైనది. ఈ సమా వేశమునకు ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి సరియం రాజులు హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు నిర్వహించిన రంగోలి ముగ్గుల పోటీలను పరిశీలించారు, అనంతరం విచ్చేసిన తండ్రులతో 'తగ్గాఫ్ వార్ '(తాడు లాగుడు) పోటీలను ప్రారంభించారు. అనంతరం సభ ప్రాంగణంలో తల్లిదండ్రులతో విద్యార్థుల తో ముచ్చటించారు.ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేయుటకు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. ముగ్గుల పోటీల్లో, తగ్ ఆఫ్ వార్ పోటీల్లో పాల్గొన్న తల్లిదండ్రులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలకు అతిథులు, తల్లిదండ్రులు మంత్రముగ్ధులైనారు. సమావేశ అనంతరం తల్లిదండ్రులతో, విద్యార్థులతో, అతిథులు అందరి తో కలిసి సహపంక్తి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్ఎంసి చైర్మన్ గుండె సుధాకర్ ఎస్ఎంసి వైస్ చైర్మన్ పిట్టల పోచమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి జన్మ షష్టి వేడుకలు



విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

కంచరపాలెం ఇందిరానగర్-1 కొండ పై వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో నేడు స్వామి వారు జన్మషష్టి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండి భక్తులు కొండపై ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి పోటెత్తారు. పూజలు అభిషేకాలు శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే ఉదయం శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి ఉంజల సేవ, సాయంత్రం తిరు వీధిలో రథోత్సవం కార్యక్రమానికి కమిటీ సభ్యులు నిర్వహించారు. కమిటీ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు, భక్తులు అనేకమంది పాల్గొన్నారు.

## కమనీయం రమణీయం సుబ్రమణ్య స్వామి కళ్యాణం..



మాధవధార, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మాధవ ధారలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీ వల్లి దేవసేన సహిత సర్వసాన సుబ్రమణ్య స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ తెలిపారు. సుబ్రమణ్య స్వామి షష్టి సందర్భంగా శనివారం ఆలయ ఆవరణలో భక్తులు సహకారంతో కళ్యాణ నిర్వహించినట్లు తెలిపారు. సుబ్రమణ్య స్వామిని పూజించడం వలన దీర్ఘకాలిక రోగాలు నయమవుతాయని, అదేవిధంగా పెళ్లి కాని వారికి పెళ్లి జరుగుతుందని, పుత్ర సంతానం లేని వారికి పుత్రులు పుడతారని పేర్కొన్నారు. సింహాచల దేవస్థానం సాహసలు చేస్తాను. అధికారులతో పాటు భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం -విద్యారంగంలో నూతన వరవడి



మాధవధార, డిసెంబర్ 7, ప్రభాతవార్త

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నూతన వరవడి తీసుకువస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం మాధవధార జీవీఎంసీ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లాలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి అనూహ్యంగా పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ సమావేశం ద్వారా పాఠశాలలు, తల్లిదండ్రుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి విద్యనభ్యసించుట ద్వారా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అన్నారు. ఇకపై తరచూ పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశం ద్వారా పాఠశాలల్లో తల్లిదండ్రుల సూచనలను తీసుకోవడంతో పాటు, పిల్లల చదువు,ప్రవర్తన, క్రమశిక్షణ, అభ్యాసన సామర్థ్యాలు, తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. స్కూలు బాగుపడాలి, పిల్లల చదువు గురించి తెలుసుకోవాలనే ఆలోచనతో తల్లిదండ్రులు ఉండడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు, ఏ రంగంలో ఇష్టంతో రాణిస్తున్నాడనే విషయాన్ని టీచర్స్, తల్లిదండ్రులు చర్చించడం జరుగుతుందన్నారు. తమ పిల్లలు ఏ సబ్జెక్టులో ప్రతిభ కనబరుస్తున్నారు, ఏసబ్జెక్టులో వెనుకబడి ఉంది అనే విషయాన్ని కూడా టీచర్స్ ద్వారా తల్లిదండ్రులు తెలుసుకోవచ్చన్నారు. ప్రైవేట్ కళాశాలల్లో కోచింగ్ తీసుకునే విద్యార్థులతో పోటీపడి ఇంజనీరింగ్, మెడికల్ సీట్లతో పాటు ఇతర ఉన్నత విద్యలు అభ్యసించేందుకు కావలసిన ఆత్మస్థైర్యంతో పాటు అందుకు తగ్గ ప్రణాళికలు ఇక్కడ నుంచే మొదలు కావాలన్నారు. విద్యార్థులకు చెడు అలవాట్ల వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించాలన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసించే సమయంలో ఇంటిలో చదువుకునేందుకు కావలసిన వాతావరణన్ని కల్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు ఇంటి వద్ద నుంచి వచ్చిన తర్వాత పాఠశాలలో చదువుతున్నారా, ప్రోగ్రెస్ ఏ విధంగా ఉంది అనే విషయాలపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని కలెక్టర్ తెలిపారు. సమాజంలో జీవితంలో ఏది మంచి, ఏది చెడు అనే విషయాలను విద్యార్థులకు తల్లిదండ్రులే నేర్పించాలని వారే విద్యార్థులకు మొదటి గురువులని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు ఎంతో మంచి జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు న్యూట్రిషన్‌తో కూడిన భోజనం అందించడం జరుగుతుందని, విద్యార్థులు మధ్యాహ్న భోజనం స్కూలులో తీసుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. భోజనాన్ని వృధా చేయరాదని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల ఉత్తీర్ణతతో పాటు ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. కష్టపడి చదువుట ద్వారా ఏదైనా సాధించగలం అనే ఆత్మస్థైర్యాన్ని పిల్లలలో నింపాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్ఎల్సి దువ్వారపు రామారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పి.జగదీశ్వరరావు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## విద్యారంగం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి



ఆనందపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అందుకు దాతలు సాయం కూడా తోడైతే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు తనయుడు గంటా రవితేజ చెప్పారు. ఆనందపురం మండలంలోని నేలతేరులో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో దాత ఘట్టమ నేని బోసు బాబు ఆర్థిక సాయంతో నిర్మించనున్న వెయిటింగ్ హాల్ నిర్మాణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గంటా రవితేజ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో పాఠశాలలు పూర్వవైభవం పొందుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో భీమిలి నియోజకవర్గాన్ని విద్యారంగంలో ముందు ఉంచడానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర కృషి చేస్తున్నారని చెప్పారు. దాత బోసు బాబుని రవితేజ అభినందించారు. తర్లువాడ సర్పంచ్ బిఅరిలి నాయుడు, సీనియర్ నాయకులు తాత్రాజు అప్పారావు, తారక్ వృక్షా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాకర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పరస్పర సహకారంతోనే ఉత్తమ ఫలితాలు



ఆనందపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పరస్పర సహకారంతోనే పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఎంపీడీవో డాక్టర్ వి.జానకి పేర్కొన్నారు. మండలంలోని లొడగల వానిపాలెంలో శనివారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో జానకి మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు, ఉత్తమ ఫలితాలు సాధనకు తల్లిదండ్రులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు పాఠశాలలకు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. డి.ఎస్.పి ఏ.సాగర్, ఈవోపీఆర్ డి.సత్యనారాయణ, కేజీబీవీ ప్రిన్సిపాల్ లావణ్య, బమ్మిడి తారక్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేత



ఆనందపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా పలాస ప్రాంతానికి చెందిన దంపతులు చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా ఓ.ఎస్.జె ఫౌండేషన్ సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. అశ్విని, అజయ్ కుమార్ దంపతులకు కవల పిల్లలు జన్మించగా వాటి ఆరోగ్య పరిస్థితి విషమించంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా చికిత్స ఖర్చులు అధికంగా ఉండడంతో దాతల సాయం కోరారు. ఈ మేరకు స్పందించిన మండలంలోని గంభీరంలో ఓ.ఎస్.జె ఫౌండేషన్ సభ్యులు దాతల సహకారంతో రూ.50 వేలు సేకరించారు. ఈ మేరకు అశ్విని అజయ్ కుమార్ దంపతులకు పిల్లలు చికిత్స నిమిత్తం ఆ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శివ దశాయి మాట్లాడుతూ పిల్లల వైద్యానికి ఎక్కడ సమస్య ఉన్న ప్రాంతీయ భేదం లేకుండా దాతల సాయంతో ఆర్థిక సాయం చేస్తున్నామని చెప్పారు.

## పారిశ్రామిక ప్రాంతాన్ని కమ్మేసిన పొగ మంచు

గాజువాక, డిసెంబర్ 7, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతంలో శనివారం ఉదయం మంచు పూర్తిగా కమ్మేసింది. గాజువాక పెదగంట్యాడ, ములగాడ మండల పరిధిలోని ఉక్కునగర్ అక్కిరెడ్డిపాలెం, పాతగాజువాక,కూర్మన్నపాలెం, శ్రీహరిపురం, సింధియా,మల్కాపురం తదితర ప్రాంతాలలో పొగ మంచు కమ్మేయడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తెల్లవారి 7గం వరకు పొగమంచు కమ్మేయ్యడంతో ప్రయాణికులు ఇబ్బందులకు లోనయ్యారు. ముఖ్యంగా విద్యార్థులు,కార్మికులు,వ్యాపారస్తులు ఇబ్బందులకు గురయ్యారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడి పోతున్నాయి. పలు పట్టణాలను పొగ మంచు కమ్మేస్తోంది. ఉదయం పాఠశాలలు, ఆఫీసులకు వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. మంచు కురవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. కాగా కాలుష్యం తో కూడిన ఈ పొగ మంచు వలన అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని, ముఖ్యంగా వృద్ధులు,చంటి పిల్లలు,గర్భిణీలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని అవసరం ఉంటే తప్ప తెల్లవారుజామున బయటకు రాకూడదు ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## ఆదర్శ నియోజకవర్గంగా గాజువాక : ఎమ్మెల్యే పల్లా



గాజువాక,డిసెంబర్ 7,ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రజల సహకారంతో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో గాజువాక నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఏపీటీడీపి అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. శనివారం గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 66వ వార్డులో సుమారు రూ.2 కోట్ల ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పల్లా శ్రీని వాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రహదారులు, కాలువల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు తెలిపారు. 66 వ వార్డులో జీవీఎంసీ నిధులు సుమారు రెండు కోట్ల యాభై లక్షలు రూపాయలతో సిసి రోడ్లు సిసి డ్రైనేజీలు పెద్ద గడ్డలు ఆధునికరణకు శంకుస్థాపన చేపట్టామని కైలాష్ నగర్, అజిమాబాద్, సీతారాం నగర్, ఇందిరా కాలనీ, బీసీ రోడ్లో శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేర్వేర్చేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని అన్నారు. ప్రజలకు అవసరమైన సేవలకు, అభివృద్ధి,సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్, 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, మాజీ కౌన్సిలర్ లంకలత, స్వర్ణపుడి సత్యనారాయణ, చెరుకూరి నాగేశ్వరరావు,నెల్లి సాధు రావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధ్యాపకులు, తల్లిదండ్రులు సమన్వయంతో అత్యుత్తమ విద్యా ఫలితాలు



మాధవధార, డిసెంబర్ 7, ప్రభాతవార్త

అధ్యాపకులు,తల్లిదండ్రులు సమ న్వయంతో అత్యుత్తమ విద్యా ఫలితాలు వస్తాయని మాధవధార జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ద నాయుడు అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని వసంత కుమారి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు సమన్వయంతో ముందుకు సాగితే విద్యా ఫలితాలు మరింత మెరుగు పడతాయని అన్నారు. భవిష్యత్ సమాజంలో మార్పు తీసుకురాగల వినూత్న ఆలోచనలతో విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను గమనించా లన్నారు. పిటిఏ చైర్మన్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెరగాలి



గాజువాక,డిసెంబర్ 7,ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మెగా ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలలో భాగంగా శనివారం 68వ వార్డులో పలు ప్రాథమిక-ఉన్నత పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ మాట్లాడుతూ ప్రభుత్వంలో ఏ పార్టీలున్న విద్యకు ప్రాముఖ్యతనివ్వాలని ఇటువంటి ఇంటరాక్టివ్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దోహదపడతాయన్నారు. ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించవచ్చని ఆమె తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, పేరెంట్స్ తమ తమ పిల్లలు ఎలా చదువుతున్నారన్న విషయంపై దృష్టి పెట్టాలని, తరుచుగా ఉపాధ్యాయులను కలిసి మాట్లాడుతుండాలని ఆమె కోరారు.విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు ప్రోత్సాహకాలు



ఆనందపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తామని సర్పంచ్ కోరారు నవీన్ జ్ఞానేశ్వర్ చెప్పారు మండలంలోని వేములవలస ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సందర్భంగా నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసే ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలన్నారు అలాగే తల్లిదండ్రులు కూడా తమ వంతు బాధ్యత తీసుకొని పిల్లలను ప్రతిరోజు పాఠశాలకి పంపించాలని కోరారు. సమావేశం ద్వారా పాఠశాలల్లో మెరుగైన విద్యను పిల్లలకు అందించడానికి స్వయంగా తల్లిదండ్రుల సూచనలను తీసుకోవడం తో పాటు, పిల్లల చదువు ప్రవర్తన, క్రమశిక్షణ సమస్యలు, అభ్యాసన సామర్థ్యాలు, తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు వివరించాలన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసించే సమయంలో ఇంటిలో చదువుకునేందుకు కావలసిన వాతావరణన్ని కల్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. డొక్కా సీతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకుపండ్లు,చాక్లెట్లు, లంచ్ బాక్సులు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ వేణు, కార్యదర్శి రామకృష్ణ, పాఠశాల హెచ్ఎం కే సుభాషిని,పి వి ప్రభావతి, సూర్య కళ, స్వప్న, ఏఎన్ఎం ఉమా, అంగన్వాడి టీచర్ నదియా, శివ పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం



జగదాంబ నవంబర్ 7 ప్రభాతవార్త

అస్సాంగార్డెన్స్ టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో గల ఉపాలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు బులుసు సాయి కృష్ణ శర్మ శైవ ఆగమ సంప్రదాయంలో స్వామివారి కళ్యాణ ఉత్సవాన్ని జరిపారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ భక్తులనుద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగిస్తూ దైవాన్ని ఆరాధించడం వల్ల కలిగే ప్రయోజనాలను భక్తులకు తెలిపారు. వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జివి రమాభాయి, ఆలయ సిబ్బంది కే మన్మథ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పరిసర ప్రాంతవాసులు తదితరులు పాల్గొన్నారు . విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదములు అందజేశారు.

## విజయవంతంగా సాగిన గ్రోత్ స్టోరీస్ అవార్డ్స్ సమిట్

విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

డిసెంబర్ 7న విశాఖపట్నం ఓ హోటల్‌లో ది సీకనెక్ట్స్ మ్యాగజైన్ ఆధ్వర్యంలో గ్రోత్ స్టోరీస్ సమిట్ అండ్ అవార్డ్స్-2024 ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిసెంబర్ మ్యాగజైన్ ఎడిషన్‌ను ఆవిష్కరించారు. ఇందులో పలు రంగాలకు చెందిన 30 కంపెనీలు, వ్యక్తుల విజయ కథలు అందులో ప్రచురితమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖలో మొట్టమొదటిసారిగా రూపొందించిన, ఎలక్ట్రిక్ వాహన రంగంలో విప్లవం సృష్టించే కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ ధరతి బ్రోను మంత్రి వంగలపూడి అనిత, మరియు కస్టమ్స్, సెంట్రల్ జిఎస్టి ప్రిన్సిపల్ కమీషనర్ ఎన్.శ్రీధర్ ఆవిష్కరించారు. ధరితి బ్రో సిఈఓ డి.జయ్ భరత్ మాట్లాడుతూ త్వరలో మరిన్ని కొత్త ఫీచర్లుతో మార్కెట్లోకి వస్తుందన్నారు ఈ వేడుకకు విశిష్ట అతిథులుగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు. మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, రాష్ట్ర చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ గౌరవ సభ్యుడు డా.గొండు సీతారాం హాజరయ్యారు. స్టార్ట్ అప్ కంపెనీల సీఈఓలను ప్రోత్సాహక అవార్డులతో సత్కరించారు. ది సీకనెక్ట్స్ ప్లాట్ ఫారమ్ వ్యవస్థాపకులు రామాంజనేయ రాజు సాగి, నిఖిలేశ్ కళిదాసు, చిన్నా బొట్ల మాట్లాడుతూ సీఈఓలు, వ్యవస్థాపకులు, వ్యాపార నేతలతో కలవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వారి విజయాలను గుర్తించి అవార్డులు అంద జేయడం గర్వంగా ఉందన్నారు. తదుపరి సంవత్సరంలో ప్రభుత్వ సహకారంతో మరింత భారీ ఈవెంట్ నిర్వహించి, ఆంధ్రప్రదేశ్ కంపెనీల అభివృద్ధికి మద్దతు ఇచ్చే పెట్టుబడిదారులను ఆహ్వానించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని యువత సంస్థలు తమ అభివృద్ధి మార్గంలో మరింత ముందుకు సాగాలని ఆశిస్తున్నామని తెలిపారు.

## చూచుకొండ గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న
## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ



ఎలమంచిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, చూచుకొండ గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు చూచుకొండ గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వరులని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గావర కార్పొరేషన్ డైరెక్టర్ బిమర్శెట్టి శ్రీనివాస్, చుచుకొండ తెలుగు దేశం పార్టీ నాయకులు కాండ్రేగుల శంకర్, బొడ్డెడ చిన్న, బొడ్డు నర్సింగరావు, కోటి బాబు, శ్రీరామ్ మూర్తి, అప్పలనాయుడు, రాము, రమేష్, కళ్యాణ్, విల్లూరి సాయిరాం పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దండి..



విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నిషేధంపై ప్రజలకు అవగాహన, ప్రతిజ్ఞ, ప్రముఖ ఫిలిం సెలబ్రిటీ, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ ఆర్.పి. పట్నాయక్ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న విశాఖను ప్లాస్టిక్ రెహిత నగరంగా తీర్చిదిద్దాలని, 2025 జనవరి 1వతేదీ నుండి విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి సహకరిస్తూ, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగిస్తామంటూ స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావాలని ప్రముఖ ఫిలిం సెలబ్రిటీ స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ ఆర్.పి.పట్నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన జీవీఎంసీ ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ వేదికగా మత్స్యదర్శిని సమీపంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణ మూర్తి, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్‌లతో కలిసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధం పై అవగాహన మరియు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఫిలిం సెలబ్రిటీ, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ ఆర్.పి.పట్నాయక్ మాట్లాడుతూ విశాఖ ప్రకృతి ప్రసాదించిన పర్యావరణహితపరమైన పరిశుభ్రతతో కూడిన పచ్చని నగరమని, ఈ నగరాన్ని ప్లాస్టిక్ రహిత విశాఖ నగరంగా తీర్చిదిద్దుకునే బాధ్యత విశాఖ ప్రజలపై ఉందని అన్నారు. రోజురోజుకు కొండ గుట్టల్లా పెరిగిపోతున్న ప్లాస్టిక్ వస్తువులు ప్రజల ఆరోగ్యానికి, మూగ, జల జీవాలకు హాని కలిగిస్తూ ఈ నగరాన్ని కలుషితం చేస్తూ విశాఖ నగర పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వస్తువులు ప్రజలు వినియోగించుకునేలా ఆకర్షిస్తూ ప్రభావితం చేస్తూ అనారోగ్యానికి గురి చేస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వస్తువులు ప్రాణాంతకమని, విషాహారిగా మారి క్యాన్సర్ వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. ప్లాస్టిక్ వస్తువులు ఉత్పత్తి లేని రోజుల్లో ప్రజల జీవన విధానాన్ని అందరూ ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. నగర పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ, పచ్చదనంతో, ఆహ్లాదంగా, సుందరంగా విశాఖను తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో విశాఖ నగరంలో 2025 జనవరి 1 వ తేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నిషేధం అమలు చేస్తూ జీవీఎంసీ చేపట్టిన బృహత్తర కార్యక్రమానికి నేను సైతం నిరంతరం ప్రజల ఆరోగ్యం కోసం, విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడం కోసం మీతో మీతో కలిసి నడుస్తానని ఈరోజు మీ ముందుకు వచ్చానన్నారు. ప్రజలందరూ ప్లాస్టిక్ రహిత విశాఖే లక్ష్యంగా ఈ నగరాన్ని పర్యావరణహితంగా భావితరాలకు అందిద్దామన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలుకుతూ ప్లాస్టిక్ను ఈ నగరం నుంచి తరిమి కొడతామంటూ ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని దృఢ సంకల్పంతో సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను విశాఖ నుండి పారిద్రోలా కార్యక్రమాన్ని జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ కృషి చేస్తున్నారని అలాగే జీవీఎంసీ ప్లాస్టిక్ నిషేధం పై చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు అవగాహనతో ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగిస్తామంటూ నగర ప్రజలు శపథం చేస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ నగరంలో ప్లాస్టిక్ వస్తువులు ఉత్పత్తి, సరఫరా, విక్రయించిన, వినియోగించిన వారిని ప్రశ్నించి ఎదురు తిరగాలని, ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్లాస్టిక్ రహిత విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ దిశగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు విడనాడుతానని అందరితో కలిసి "ప్రతిజ్ఞ "ను చేయించారు. తదుపరి ప్రజల కోరిక మేరకు "పట్టుదలతో చేస్తే సమరం తప్పకుండా మీదే విజయం కష్టపడితే రాదా ఫలితం సోదర" అంటూ ఒక గీతాన్ని ఆలాపించారు. అదే పట్టుదలతో ప్లాస్టిక్ పై సమరం చేస్తే ఫలితం రాదా అని అందరిని ఉత్తేజపరిచారు. అనంతరం ఆర్కే బీచ్ సముద్ర తీర ప్రాంతంలో జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు,ప్రజలతో కలిసి వ్యర్థాలను వెలికి తీసి, విశాఖ నగరాన్ని పరిశుభ్రంగా అందంగా తీర్చిదిద్దుకోవాలని అందరికీ స్ఫూర్తినిస్తూ ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఆర్. సోమనారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను జనవరి 1, 2025 నుంచి నిషేధించడం జరుగుతుందని, అందుకు ప్రజలు, వినియోగదారులు, వ్యాపారస్తులు, ఉత్పత్తిదారులు సహకరించాలని, విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ రహిత విశాఖ సాధన లక్ష్యంగా జీవీఎంసీ ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని విస్తృతంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం ఆర్కే బీచ్ లో వ్యర్థాలను వెలికి తీసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 2,3,4 జోనల్ కమిషనర్లు ఎమ్.వి.డి ఫణిరామ్, కె.శివప్రసాద్, ఎమ్.మల్లయ్యనాయుడు,, సహాయ వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ అప్పలనాయుడు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటరీ కార్యదర్శులు,జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



గాజువాక,డిసెంబర్ 7,ప్రభాతవార్త

నియోజకవర్గంలో పలు ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం నియోజకవర్గంలో ఈ కార్యక్రమాలు విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది పర్యవేక్షణలో జరిగాయి. జరిగిన కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో పాటు వార్డ్ కార్పొరేటర్లు పాల్గొని పలు విషయాలు వెల్లడించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు రెండు కళ్ళు వంటి వారని నిత్యం విద్యార్థుల నడవడికను పరిశీలించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. సెల్ ఫోన్‌లకు దూరంగా పెట్టాలని వారి అభిరుచికి తగ్గట్టు, నాణ్యత గల విద్యాబోధన అందించి వారి జీవితానికి బంగారు బాటలు వేయాలని సూచించారు. తెదేపా ప్రభుత్వం హయాంలోనే మెరుగైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, విద్యకు అధిక ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. జీవీఎంసీ 65వ వార్డులోని బాపూజీ నగర్,సంజీవ్ నగర్,భానోజి కోలనీ లోని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్ మీట్ ఉత్సాహంగా జరిగింది. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలు,స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పాల్గొని మాట్లాడారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు.మంత్రి నారా లోకేష్ ఆలోచన విధానాలు పాఠశాల అభివృద్ధికి బాట వేయనున్నాయని చెప్పారు .పిల్లలకు కావాల్సిన సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తున్నప్పటికీ తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు పాఠశాలకు వెళ్లి పిల్లలకు అందుతున్న విద్యా, సదుపాయాలు,మధ్యాహ్న భోజనం తీరును పరిశీలిస్తూ ఉండాలన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన అందుతుందని అన్నారు. పిల్లలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన రంగవల్లులను పరిశీలించారు. సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలకు బహుమతులు అందజేశారు. వార్డు కూటమి నాయకు పాటు ఆయా పాఠశాలల అధ్యాపకులు, కోలనీ ప్రజలు, పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలలో పండగలా నిర్వహించిన ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



పద్మనాభం, డిసెంబరు7, ప్రభాతవార్త

మండలంలో పలు పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమావేశంను పండగలా నిర్వహించుకున్నారు. పాఠశాలలను ఉపాధ్యాయులు మామిడి తోరణాలు, అరటి చెట్లు, పూలమాలలతో అందంగా అలంకరించారు. అనంతవరం, రెడ్డిపల్లి, కె.జి.బి.వి. రేవిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ఎంపీపీ.కె.రాంబాబు, జిల్లా పరిషత్ సి.ఇ.ఒ.ఎం.వి.నారాయణమూర్తి,తహాశీల్దారు ఆనందరావు, ఎంపిడిఒ. విజయ కుమార్ హాజరై మాట్లాడారు. పాఠశాలల ప్రగతికి ప్రణాళికలను రూపొందించడానికి సలహాలు ఇవ్వాలని కోరారు. పిల్లల ఉత్తమ పౌరులగా తీర్చదిద్దడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని వారు అన్నారు.అలాగే మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు చూడాలన్నారు. గత పదిలో 500 మార్కులు దాటిన పిల్లలను త్వరలో సన్మానిస్తారని ఎంపీపీ అన్నారు. అనంతరం ఆటల పోటీలలో గెలిపొందిన తల్లిదండ్రులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ సన్యాసమ్మ, సి.ఐ.శ్రీధర్ నాయకులు లక్ష్మణరావు, ప్రసాదు, సూరప్పడు, కె. సత్యనారాయణ, బుగత సత్యనారాయణ పాల్గొన్నారు.


## తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం



పెందుర్తి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ఈరోజు ఉదయం 10 గంటలకి చిన్నముషిడివాడ 97వ వార్డు శాంతి నగరం స్కూల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశంలో 97వ వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత మరియు సేనాపతి శంకర్రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులుఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది

## గెద్దపేట గ్రామంలో భక్తి శ్రద్ధలతో సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం



పద్మనాభం, డిసెంబరు 7,ప్రభాతవార్త

మండలంలో గెద్దపేట గ్రామంలో వేంచేసియున్న సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి కార్యక్రమంను ఆలయ ధర్మకర్త పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో శనివారం భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి తెల్లవారు జామున పంచామృత అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారిని పట్టుబట్టలు, పూలమాలలతో అందంగా ఆలయ అర్చకులు అలంకరించారు. అనంతరం భక్తులు స్వామి వారికి పూజలు చేసారు. ఆలయ ప్రాంగణంలో శ్రీవల్లీ, దేవసేన సమేతుడైన సుబ్రహ్మణ్య స్వామికి వేద మంత్రాలు, సన్నాయి మేళాలతో వేదపండితులు కళ్యాణంను కమనీయంగా జరిపారు. అయితే ముందుగా అమ్మవార్ల సారెను గ్రామంలో ఊరేగించారు. అనంతరం సుమారు ఐదు వేలమందికి అన్నసమారాధన నిర్వహించారు. ఎంపీపీ రాంబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావు, టీడీపీ సీనియర్ నాయకులు ఎర్రినాయుడు,గెద్దప్రసాదు,మాజీ ఎంపీటీసీ కె.శ్రీను, పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రహ్మణేశ్వర స్వామి షష్టి మహోత్సవం



శృంగవరపుకోట, డిసెంబర్ 7 ప్రభాతవార్త

శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి హహోత్సవం కార్యక్రమం మండలంలోని బొడ్డవర శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉదయం ఆరు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు స్వామి వారికి పాలాభిషేకం, నెయ్యాబిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కల్యాణ మహత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అబిషేకాలు కల్యాణ మహోత్సవాల కార్యక్రమాలన్నీ అర్చకులు దొంతుకుర్తి సాయి కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మొత్తం మీద శ్రీ సుబ్రహ్మణేశ్వర స్వామి షష్టి మహోత్సవం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.

# మద్యం దుకాణాలపై డెక్ ఆపరేషన్లు



చీపురుపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల మద్యం దుకాణాలపై డెక్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్ చక్రవర్తి అన్నారు. శనివారం నాడు చీపురుపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మించి ఏ ఒక్క మద్యం షాపులోనైనా అధిక ధరలకు మద్యం అమ్మితే అటువటి షాపులపైన డెక్ ఆపరేషన్ నిర్వహిస్తున్నావని సిఐ వివరించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా సామాన్య కొనుగోలు దారునిగా తాము ఏర్పాటు చేసిన ఓ వ్యకి మద్యం కొనుగోలునకు షాపులకు వెళ్తారన్నారు. ఆ సమయంలో షాపుల వద్ద మద్యాహ్నం అధిక ధరకు అమ్ముతున్నట్లు తెలుసుకుని ఆపైన తమ సిబ్బందితో షాపుపైన పరిశీలన జరిపి కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ డెక్ ఆపరేషన్ ద్వారా ఏ ఒక్క షాపులోనైనా ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మించి మద్యం అమ్మకాలు కొనసాగితే మొదటి తప్పుగా సుమారు ఐదు లక్షల రూపాయల వరకు జరిమానా ఉంటుందన్నారు. అదేవిధంగా రెండోసారి పట్టుబడితే షాపు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రస్తుతం సర్కిల్ పరిధిలో ఈ ఆపరేషన్ నిర్వహించినప్పటికీ అటువంటి కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు. సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు 12 బెల్ట్‌షాపులు పైన కేసులు నమోదు చేసి 205 మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా తమకు తెలిసిన సమాచారం మేరకు దేవుని కనపాక ప్రాంతంలో 37 లీటర్ల నాటు సారా కూడా పట్టుకున్నామన్నారు. అక్రమ మద్యం అమ్మకాలకు సంబందించి 12 మంది పైన బైండోవర్ కేసులు నమోదు చేశామని ఈ సందర్భంగా సిఐ వివరించారు.

# గుండెపోటుతో విఆర్ఓ మృతి



దత్తిరాజేరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని వంగర గ్రామ సచివాలయంలో విఆర్‌ఓగా పని చేస్తున్న పోతల సింహాచలం (50) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడని ఇన్‌చార్జి తహాశీల్దార్ వరప్రసాద్ తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విఆర్ఓ సచివాలయంలో విధులు ముగించుకుని సాయంత్రం తన స్వగ్రామం మరడాం చేరుకున్నారు. రాత్రి ఇంటి వద్ద బోజనం చేసి చేతుల శుభ్రం చేసుకుంటుండగా గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే 108కి కాల్ చేసి ఆసుపత్రికి తరలించిన సమయంలో మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య లత, ఒక కుమార్తె ఉన్నారు.

# మానవ తప్పిదం మనుగడకు ప్రమాదం



గరుగుబిల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

తోటపల్లి నూతన జట్టు ట్రస్టు ప్రాంగణంలో ఐదు రోజుల పాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ముగింపు శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలతో మాట్లాడుతూ సకల జీవరాసులు మనగడకు నేల ప్రదానం. ఆహారం అవాసం అందించేది ఆ నేల తల్లి, మానవ తప్పిదం వల్ల నేడు అది తీవ్ర క్షీణతకు గురవుతుందని రసాయనిక ఎరువులు పురుగు మందులు వాడటం వల్ల భూమి నిస్సారమైపోయి రైతులకు మేలు చేసి రైతు మిత్రులు, మిత్రపురుగులు, సూక్ష్మజీవులు నశించి పోవడం వల్ల రైతులకు పెట్టుబడులు పెరిగి దిగుబడి తగ్గిపోయి ఆర్థికంగా నష్టపోవాల్సిన అవసరం వస్తుందని ఈ ప్రక్రియలో ముందుకు సాగితే రాబోయే తరాలకు పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుందని అలాకాకుండా చేయాలంటే ఇప్పఇ నుంచే ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటించి, సహజ వనరులకు ఉపయోగించుకుని ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పండించి వినియోగించుకోవడం వల్ల సకల జీవరాశులు మనుగడ బాగా ఉంటుందని, భూమి కూడా సారవంతం చెంది ప్రకృతిని పరిక్షించడం జరుగుతుందని అందుకు ప్రతి కార్యకర్త సైనికుడులా పనిచేసి రైతులకు అందుబాటు ఉండి తగు సూచనలు సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఖరీఫ్‌లో నవధానా ్యలుగా వేసుకో7వాలని సూచించడం జరిగింది. సిబ్బందికి నవధాన్యాల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎలు జి.అన్నపూర్ణ, పి.దేవిప్రసాద్, ఆర్.శ్రీను, మాస్టర్ ట్రైనీలు మండల ఇన్‌చార్జిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో కొత్త విధానానికి నాంది పలికిన కూటమి ప్రభుత్వం




గరివిడి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

విద్యావ్యవస్థలో మెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమంతో కొత్త విధానానికి కూటమి సర్కార్ నాంది పలికిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు. విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, పూర్వ విద్యార్థుల్లో కొత్త అనుభూతిని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో సమన్వయాన్ని నింపేందుకు ఒక ప్రేరణగా స్ఫూర్తి దాయకంగా ఈ కార్యక్రమం నిలుస్తుందన్నారు. దేశంలో ఎక్కడా నిర్వహించని విధంగా ఒక సంస్కృతిని విద్యావ్యవస్థల్లో ప్రవేశపెట్టిన ఘనత విద్యామంత్రి లోకేష్‌కే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. శనివారం గరివిడి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమం అద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులతో వేదిక కళకళాడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామమల్లిక్ నాయుడు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులతో మమేకమయ్యారు. కార్యక్రమం ప్రాధానత్యను ప్రాముఖ్యతను వివరించారు. పూర్వ విద్యార్థులను ఒక వేదికపైకి తీసుకొచ్చి గొప్ప విధానం ఈ కార్యక్రమంలో సక్షాత్కరించింది. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్, మాజీ ఎంపిపి పైల బలరాం, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, టీడీపీ నాయకులు సారేపాక సురేరష్, శీరపు శ్రీను, ఎంఇఒ పి.రామారావు, హెచ్ఎం. బి.లీలాకుమారి తదితరులు పాల్గొన్నారు. కాగా శేరీపేటలో మండల ప్రత్యేక అధికారి రమణ, వి.పి రేగలో తహాశీల్దార్ చింత బంగార్రాజు, కేజీబివిలో ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. కార్యక్రమంలో అతిధులుగా ఆహూతులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులకు దుశ్శాలువతో సత్కరించారు.


# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



పాచిపెంట, డిసెంబర్ 7 ప్రభాతవార్త

విద్యార్థినీ విద్యార్థులు మత్తు పదార్థాలైన గంజాయి, హెరాన్లకు బానిసై బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని ఎస్.ఐ వెంకట సురేష్ విద్యార్థులకు హితవు పలికారు. వాటికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని అదేవిధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పర్యవేక్షించాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలో జరిగినటువంటి మెగా పేరెంట్స్ సమావేశంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ హై స్కూల్ పాచిపెంట, జిల్లాపరిషత్ హైస్కూల్ పాంచాలి, కొత్తవలస తదతర పాఠశాలలో పోలీస్ సిబ్బంది హాజరై డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదాన్ని డ్రగ్స్ వినియోగంపై కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాంచాలి సర్పంచ్ జి.యుగంధర , ఎంపిటిసి ఉమామహేశ్వరరావు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ యడ్ల రమేష్, మాజీ జడ్పీటీసీ పిన్నింటి మాజీ సర్పంచ్ దన్నాన సత్యం, తదతరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలపై పాఠాలు



కొత్తవలస, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం చూస్తుంటే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్టుగా ఉందని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో భాగంగా మండలంలోని దెందేరు మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన క్యాక్రమానికి ఎస్.కోట ఎమ్మెల్యే లలితకుమారి హాజరై ప్రసంగించారు. మిమ్మల్ని చూసిన తరువాత నాకు నా స్కూల్ రోజులు గుర్తుకొస్తున్నాయని ఏ వృత్తి చేపట్టిన వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట జనసేన ఇన్‌చార్జి సత్యనారాయణ, రాష్ట్ర గిరిజన శాఖ బోర్డు డైరెక్టర మాజీ ఎంపిపి దాసరి లక్ష్మి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మిడి భారతి, నాయకులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇది మీ పాఠశాల కాదు మన పాఠశాల



మక్కువ, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో జరిగిన మెగా పేరెంట్స్ మీటంగ్‌లో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇదే జిల్లా పరిషత్ పాఠశాలలో చదివి ఇదే పాఠశాలకు మంత్రి హోదాలో రావడం నాకు చాలా ఆనందకరంగా ఉందని ఆమె అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగడానికి అర్హత కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే ఉన్నారని ప్రైవేటు పాఠశాలలో అవకాశం లేదని ఆమె అన్నారు. ఇంటి దగ్గర పిల్లలను చదివించే బాద్యత ఖచ్చింగా తల్లిదండ్రులు తీసుకోవాలని ఆమె సూచించారు.

## ప్రొటోకాల్ పట్టించుకోరా..

కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ప్రోటోకాల్ తెలియకపోతే ఉన్నతాధికారులను అడిగి తెలుసుకోవాల్సిన బాద్యత పాఠశాల సిబ్బందికి ప్రధానోపాధ్యాయులు మీద ఉందని జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు అన్నారు. ఇంటి ప్రోటోకాల్ అయితే తమను ఎప్పుడు సమావేశానికి పిలవద్దని ఆయన అన్నారు. ఆ మాత్రం సెన్స్ లేప్పుడు పిలవటం ఎందుకని అన్నారు. జడ్పీటీసీ మాటలకు ప్రధానోపాధ్యాయులు మజ్జి హేమలత మాట్లాడుతూ లోపాలు ఉంటే క్షమించాలని ఆమె అన్నారు.

## ప్రభుత్వం వద్దని చెప్పినా ఫ్లెక్సీలు ...

మెగా పేరెంట్స్ మీటింగ్‌లో ప్రభుత్వ రాజకీయాలకు అతీతంగా తల్లిదండ్రులతో సమావేశం అయ్యేందుకు నిర్వహించిన సమావేశంలో రాజకీయ ఫ్లెక్సీలు అవతరించాయి. రాజకీయాలకతీతంగా అని చెపిప రాజకీయ ఫ్లెక్సీలు ఏంటని పలువురు అనుకున్నారు. ఇదిలా ఉండగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని సమావేశం నోట్ ఆఫ్ థాంక్స్ చెప్పిన అనంతరం మీడియా ప్రతినిధి గురు_ చేస్తే గాని ప్రతిజ్ఞ చేయాలని నిర్వాహకులకు గుర్తుకు రాలేదు. దీంతో ఖంగుతిన్న నిర్వాహకులు సమావేశంలో ఆఖరులో ప్రతిజ్ఞ చేయించారు. అప్పటికే విద్యార్థుల తల్లిదరడులు భోజన సమయం కావడంతో ప్రాంగణం నుండి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కోన ఈశ్వరరావు, మండలాధ్యక్షుడు జి.వేణుగోపాలరావు, ఎంపిడివో డిడి స్వరూపారాణి, తహాశీల్దార్ షేక్ ఇబ్రహీం, ఎంఈఒ సత్యనారాయణ, శ్యామసుందరావు జనసేన సమన్వయకర్త గేదెల రిషవర్ధన్ పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాలల్లో తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం



కురుపాం, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

కురుపాం జల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు తోట శంకరరావు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో కురుపాం వర్తక సంఘం అధ్యక్షుడు బరాటం గుంసమేశ్వరరావు జ్యోతి ప్రజ్వలనం గావించారు. అనంతరం ఇదే పాఠశాల పూర్వ విద్యార్థి అర్జున అవార్డు గ్రమీత శీర జయరాంని సన్మానించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదన అందరినీ ఆకట్టుకుంది. అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ కోప్షన్ సభ్యుడు రమేష్ చంద్రపండా, వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకోట సురేష్‌కుమార్, కురపాం ఎస్.ఐ నారాయణరావు, వైశ్య సంఘం అధ ్యక్షుడు కొత్తకోట రవీంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు మధ్యాహ్నభోజనంలో పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో తల్లిదండ్రుల సమావేశం




మెరకముడిదాం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పండుగ వాతావరణంలా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎప్పుడు లేని విధంగా ఈ మెగా పిటీఎం అన్ని ప్రభుత్వ పాఠశాలలో జరపాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు మమేకం కావాలని సూచించారు. అందులో భాగంగా ప్రతి పాఠశాలలో తల్లిదండ్రులు హాజరై ఆటపాటల్లో పాల్గొనడమే కాకుండా పిల్లలతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మధ్యాహ్నభోజనాన్ని ఆస్వాదించారు. దీంతో ఈ పాఠశాల మాది అనే భావన తల్లిదండ్రుల్లో ఏర్పడింది. ప్రతి పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్‌లు ఇందులో బాగస్వామ్యం కావడం జరిగింఇ. గర్భాం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ డి.వి.ఎస్ అరుణకుమారి ఆధ్వర్యంలో మెగా పిటిఎం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి వెంకటేశ్వరస్వామి మండల అభివృదిధ అధికారి జి.బాస్కరావు, స్థానిక నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, తదతరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా నిర్వహించిన ఆత్మీయ సమావేశం



రామభద్రపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల రామభద్రపురంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి ఎస్ఎంసి కన్వీనర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. పాఠశాల మౌళిక సదుపాయాలు, పదోతరగతి ఫలితాలు, పాఠశాలకు సమకూర్చాల్సిన అదనపు సామాగ్రి, మొదలైన అంశాలను ప్రస్తావన చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ మాట్లాడుతూ బాలురకు మరుగుదొడ్ల నిర్మాణం పంచాయతీ నిధులతో చేకూరాస్తమని తెలిపారు. పాఠశాల కమిటీ చైర్మన్ గొర్లె అప్పారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లల కోసం కొంత సమయం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధులుగా తహాశీల్దార్ సులోచన,ధ్రప్రధానోపాధ్యాయులు ఎం.నాగభూషణరావు,ర ఉపాధ్యాయ కార్యదర్శి ఆర్.ప్రబాకరరావు, దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో గొప్ప మార్పు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం, డిసెంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి

చదువుకోవడం ద్వారా ఎవరిలోనైనా గొప్ప మార్పు వస్తుందని, చదువు వ్యక్తి ఎదుగుదలకు దోహదం చేస్తుందని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విద్యార్థుల అభీష్టానికి అనుగుణంగా వారిని చదివించాలని సూచించారు. జామి మండలం కుమరాం జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ కలయికలో మంత్రి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చదువుకోవడం ద్వారా ఉన్నత స్థానాన్ని సాధించవచ్చని అన్నారు. తనకు మంత్రి పదవి రావడానికి కూడా ఉన్నత చదువే కారణమన్నారు. మన దేశం త్వరలో ప్రపంచంలో నెంబర్ వన్ కాబోతుందని, ఈ అభివృద్ధి క్రమంలో యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని పిలుపునిచ్చారు. చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో అవకాశాలను కల్పిస్తోందని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు. చదువులో పిల్లల స్థితిగతులను నైపుణ్యాన్ని మెరుగుపెట్టేందుకు ఈ సమావేశాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# ఉల్లాసంగా మెగా పిటిఎం సమావేశాలు

## సహపంక్తి భోజనాల్లో పాల్గొన్న తల్లిదండ్రులు



నెల్లిమర్ల,డిసెంబరు 7 ప్రభాతవార్త

నెలిమర్ల మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ శనివారం మెగా పేరెంట్స్,టీచర్స్ మీటింగ్స్ పండుగ వాతావరణంలో జరిగాయి. విద్యార్దుల తల్లిదండ్రులకు ప్రత్యేకంగా పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. విద్యార్దులు, ఉపాధ్యాయులు, విద్యార్దుల తల్లిదండ్రులు సహపంక్తి భోజనాలు చేశారు. మండలంలోని సతివాడ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ పద్మలత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మండల ప్రత్యేక అదికారి , జిల్లా గృహనిర్మాణ శాఖ ప్రోజెక్టు డైరెక్టర్ పి.కూర్మినాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.విద్యార్దుల తల్లిదండ్రులు భాగస్వాములయినప్పుడే విద్యా వ్యవస్థ అభివృద్ధిలోనికి వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇటు ఉపాధ్యాయులతోనూ, అటు విద్యార్దులతోనూ ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటిఅధ్య క్షుడు కడగల ఆనంద్‌కుమార్, జనసేన మండల నాయకుడు చనమల్లు వెంకటరమణ టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,సర్పంచ్ రేవల్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ, టిడిపి పార్టీ నాయకులు కోరాడ శ్రీను, రెలి వెంకటేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తంగుడుబిల్లిలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయిని కోల వెంకటలక్ష్మి (చిన్ని) ఆధ్వర్యంలో మెగా పిటిఎం మీటింగ్ ఉల్లాసంగా జరిగింది. విద్యార్దుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తల్లిదండ్రులకు నిర్వహించిన పలు పోటీల విజేతలకు హెచ్.ఎం వెంకటలక్ష్మి, గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య తదితరులు బహుమతులు అందజేశారు. అనంతరం అందరూ సహ పంక్తి భోజనం చేశారు. విజయనగరం ప్రభుత్వ డైట్ లెక్చిరర్ మాత రామకృష్ణ మొయిద ఉన్నత పాఠశాల సమావేశానికి హాజరయ్యారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# పండుగ వాతావరణంలో మెగా పేరెంట్ టీచర్ సమావేశం



భోగాపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

మండలంలోని అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పండుగ వాతావరణంలో జరుపుకొన్నారు. పిల్లలు బంగారు భవిష్యత్ కోసం బడివైపు ఒక అడుగు అన్న కాన్సెప్ట్‌తో నిర్వహించుకున్నారు. ఇందులో తల్లిద ండ్రులకు విద్యార్థుల ప్రగతిని, అభిరుచులను ఉపాధ్యాయులు విశ్లేషణ చేశారు. అనంతరం తల్లులు రంగువల్లుతో, తండ్రులు ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఈవో వెంకటరమణ, ఎంపిడిఒ కిశోర్‌కుమార్, ఎపిఎంఎస్ జడ్పీ హైస్కూల్, కెజీవిబీ, ఎంపిపి ఉప్పాడ అనుషరెడ్డి, కెజీబివిలో కర్రోతు బంగార్రాజు, జడ్పీహెచ్ఎస్ పోలిపల్లి, రావాడలో ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, ఎమ్మార్లో సురేష్‌లు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



లక్కవరపుకోట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ సమావేశం ద్వారా ఆయా పాఠశాలల అభివృద్ధి జరగాలని అలాగే లోపాలు సరిద్దుకుఓవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే కోళ్ళ లలతకుమారి అన్నారు. శనివారం ఎల్.కోట మోడల్ స్కూల్ జమ్మాదేవిపేట జ్యోతి బా పూలే బాలికల పాఠశాలలో జరిగిన స్కూల్ కమిటీ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పని చేయాలని విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేందుకు కృషి చేయాలని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడి ఆధ్వర్యంలో విద్యార్థులకి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కూర్మారావు, ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్ ప్రకాష్, యు.విజయకుమార్ పాత్రో స్కూల్ కమిటీ అద్యక్షుడు, జామి సంధ్య, బండ ప్రవల్లిక ఉపాధ్యాయులు ఎల్.కోట సర్పంచ్ పార్వతి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు చీరలు పంపిణీ : మాజీ డీసీఎం



సాలూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త

సాలూరు పట్టణ పెద్దవీధిలో ఉన్న బి.ఆర్.అంబేద్కర్ భవనంలో రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాష్‌రావు సతీమణి గొంప సుశీల 20వ వర్ధంతి సందర్భంఆ పేదలకు బట్టలు పంపిణీ చేశారు. శనివారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సుశీల టీచర్‌గా ఎన్నో సేవల అందించారని ఆమె జ్ఞాపకార్థం మహిళలకు చీరలు, పురుషులకు దప్పట్లు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉదన్నారు. గొంప ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. గుళ్ల మజ్జి చిన్న, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ లేఅవుట్లను పరిశీలించిన విజిలెన్స్ అధికారి



మక్కువ, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

గత ప్రభుత్వం మండలంలోని పేదలకు కేటాయించిన జగనన్న కాలనీలా లేఅవుట్లు శుక్రవారం, శనివారం విజిలన్స్ అధికారి కామేశ్వరరావు పరిశీలించారు. రెండు రోజులుగా ఆయన సుమారు 55 లే అవుట్లను పరిశీలించి అక్కడ ప్రజలలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ ఏఈ సింహాచలం ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల అన్నం పెట్టి పిల్లల ఆరోగ్యాలతో చెలగాటమా



చీపురుపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మెగా పేరెంట్స్ డేలో ఉపాధ్యాయులను నిర్వాహకులను నిలదీసిన విద్యార్థుల తల్లిదండ్రులు మా పిల్లల భవిష్యత్‌లో బాగుండాలని వారిని మీ పాఠశాలలకు పంపిస్తే పురుగుల అన్నం పెట్టి వారి ఆరోగ్యాలతో ఆటలాడకుంటారా అంటూ పలువురు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం నాడు నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు శనివారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకుల మాట తీరి కారణంగా తల్లిదండ్రులు ఆగ్రమానికి గురవ్వడంతో మెగా పేరెంట్స్‌డే సమావేశం రసాబాసగా మారింది. సమావేశం నిర్వహించిన కొద్దిసేపటికే ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక టీడీపీ పార్టీ నాయకులు రౌతు కామునాయుడు జనసేన పార్టీ నాయకులు విసినిగిర శ్రీనివాసరావు, కోట్ల కృష్ణ ఐసిడిఎస్ పివో రాజామరణి, పాఠశాల హెచ్ఎం రహీనబేగం, తదితరులు సమావేశ్యాన్ని నిర్వహించి ప్రసంగించారు. నాయకుల ప్రసంగం అనంతరం వారు వేదిక దిగి వెళ్ళిపోతుండగా తమ సమస్యలను చెప్పుకుంటామంటూ పలువురు తల్లిదండ్రులు నాయకులను కోరారు. సమస్యలు ఏమైనా ఉంటే వారు వెళ్ళిన తరువాత చర్చించుకుందామని జిల్లా అదికారులు వస్తున్నారంటూ పాఠశాల హెచ్ఎం నచ్చ చెప్పినప్పటికీ సమస్యలు చెప్పుకోలేని సమావేశాలు ఎందుకు నిరన్వహిస్తున్నారరంటూ పలువురు తల్లిదండ్రులు నిర్వాహకులను నిలదీశారు. అధికారులు, నాయకులు ఉన్నచోటే తమ సమస్యను విన్నవించుకుంటే కొంతమేరకైనా పరిష్కారం దొరుకుతుందంటూ విద్యార్థు తల్లిదండ్రులు వాపోయారు. పాఠశాల హెచ్ఎం రహేనా బేగం కలుగజేసుకుని సమస్యలను ఉన్నతాదికారులకు నివేదించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు తల్లిదండ్రు వారి ఆందోళనను విరమించారు.

# త్వరలో రేషన్ సరుకు సరఫరా వాహనాలకు మంగళం




శృంగవరపుకోట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :

ఇంటింటికి రేషన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సరుకులు రవాణా చేస్తున్న వాహనాలకు త్వరలో కూటమి ప్రభుత్వం మంగళం పాడనుంది. ఇటీవల కాకినాడ పోర్టులో పెద్ద ఎత్తున జరిగిన బియ్యం అక్రమ రవాణా వ్యవహారం సంగతి అందరికీ తెలిసిందే. అక్రమ బియ్యం రవాణపై ప్రభుత్వం తీవ్ర స్థాయిలో స్పందించి సిట్‌ను ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేసింది. అయతే ఇంటింటికి రేషన్ పథకం పంపిణీ కారణంగా రేషన్ వాహనాల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం పక్కతోవ పడుతుందని అందువల్ల రేషన్ డిపో నుంచే సరుకులు పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విషయమై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ కూడా నేరుగా ప్రకటించినట్లు సమాచారం. మరి మంత్రి నాదెండ్ల ప్రకటన చూస్తే త్వరలో రేరషన్ డిపో నుంచే సరుకులు పంపిణీ చేసే కార్యక్రమం అమలయ్యే అవకాశం కనిపిస్తుంది.

# యజ్ఞశాలను జడ్పీ చైర్మన్ శంకుస్థాపన



చీపురుపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని పత్తికాయవలస గ్రామంలో శనివారం విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు యజ్ఞశాల శిలాన్యాసం, గాయత్రి మహాయజ్ఞం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. చీపురుపల్లి మండలం పత్తికాయవలస గ్రామంలో సీనియర్ వైఎస్సార్‌సిపి నాయకుడు దన్నాన నీలకంఠం నాయుడు 14వ వర్ధంతి సందర్భంగా యజ్ఞశాల శిలాన్యాసం, గాయత్రి మహాయజ్ఞం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయనతో పాటు వైసీపీ నాయకులు ఇప్పిలి అనంత్, వలిరెడ్డి శ్రీనివాస్, వరహాలనాయుడు, వలిరెడ్డి లక్ష్మణ్, మాజీ ఎఎంసి చైర్మన్ దన్నాన జనార్ధన్, ఎంపిటిసి దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసమే : సర్పంచ్ రామచంద్రరావు

ఆముదాలవలస, డిసెంబర్ 7 ప్రభాతవార్త

విద్యార్థుల బంగారు భవిష్యత్తు, నాణ్యమైన చదువుల కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని కట్టచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. శనివారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమావేశంలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నార్లల్లో విద్య ఇతర రంగాల్లోని నైపుణ్యతను వెలికి తీయాలన్న ధృఢ సంకల్పంతో సమావేశాలను నిర్వహించడం ఎంతో శ్రేయస్కరమని అన్నారు. ఇలాంటి సమావేశాలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, వారి తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాత్ర చాలా కీలకమని భావించి వాటి కనుగుణంగా సమావేశాలు నిర్వహించడం శ్రేయస్కరమని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు మహేష్, వేణు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో విద్యాబోధన జరగాలి

## పూర్వ విద్యార్థి డాక్టర్ కొంచాడ అప్పలరాజు



కంచిలి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యాబోధన చేయాలని పూర్వ విద్యార్థి డాక్టర్ కొంచాడ అప్పలరాజు అన్నారు. శనివారం కంచిలి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడం సమిష్టి బాధ్యత అని, విద్యార్థులపై దృష్టి పెట్టేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ సంస్కారం కూడా నేర్పించాలని పూర్వ ఉపాధ్యాయుడు సాహుకారి రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ



కంచిలి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

కంచిలి మండలం బొగాబెణి పంచాయతీ, జెన్నాపాడు గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన గుమ్మిడి దండాసి (70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అదే పంచాయతీ బొనమాలి గ్రామానికి చెందిన జోటియ మోహనరావు (50) ఇటీవల కిడ్నీ వ్యాధితో పోరాడి అకాల మరణం పొందారు. బొనమాలి గ్రామానికి చెందిన రెడ్డి చిన్నయ్య(85), ఉమ్మడి మహాలక్ష్మి (65)లు ఇటీవల మృతి చెందారు. ఎస్‌ఆర్‌సిపురం పంచాయతీ కంచిలిలో నివసిస్తున్న వార్డు మెంబర్ సూరిశెట్టి రమేష్, వెంకటరమణల తండ్రి సూరిశెట్టి అప్పారావు (70) అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. మృతుల కుటుంబాలను కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, మాజీ ఎంపి చైర్మన్ లద్దుకేశవపాత్రో, స్థానిక సర్పంచ్‌లు గణప సింహాచలం, డొక్కర బలరాం, మద్దు రసు, గుమ్మిడి కుమారస్వామి, రంగోయ నర్సింహులు, రంగోయి భాస్కరరావు, జోటియా విజయకుమార్, గన్నా దీనబంధు, రెడ్డి రామారావు, రెడ్డి అప్పన్న, గాది బాలకృష్ణ, ఉమ్మడి ఢిల్లేశ్వరరావు, ఉమ్మడి గవరయ్య తదితర గ్రామపెద్దలు, యువకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఆత్మీయంగా ఆత్మీయత సమావేశం

హిరమండలం, డిసెంబర్ 7 ప్రభాతవార్త



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, కేజీబీవీ పాఠశాలల్లో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయులు, నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులు పాఠశాల ఆవరణలో ముగ్గులు వేశారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతి నిధులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాప్రగతికి ప్రతి తల్లి తండ్రి సహకారం అందించాలని, విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. మండల విద్యాశాఖాధికారి కెలారి రాంబాబు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల నడవడిక తదితర విషయాలు తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని జెసిఎస్ మండల కన్వీనర్ అంధవరపు వెంకట సురేష్ అన్నారు. ఈ సమావేశం కేజీబీవీ పాఠశాల ఎస్ఓ ఎస్ కృష్ణవేణి, చైర్మన్ తట్ల శంకరరావు, హిరమండలం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం టి.శేఖరరావు, చైర్మన్ సింహాద్రి రామకృష్ణ పాల్గొన్నారు. చిన్న కోరాడ స్కూల్లో హెచ్ఎం కె.నాగరాజు, చైర్మన్ జి.మహాలక్ష్మిల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మండలంలోని 86 పాఠశాలల్లో కూడా గ్రామంలోని ముఖ్యులతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించుకున్నారు.

# గిరిజన ప్రాంతాలలో విద్యకు అధిక ప్రాధాన్యత

## తల్లిదండ్రుల సమావేశంలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

సీతంపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాల్లో విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. శనివారం స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని పాఠ్యపుస్తకాలతో పాటు దుస్తులు, ట్రంక్ బాక్సులు, కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆనందరావు, సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి మంగవేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.చంద్రరావు, విద్యాకమిటీ చైర్మన్ రాజారావు, స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్ దయానంద్, డిప్యూటీ వార్డెన్ రామ్మోహన్, ఐటీడీపీ ఇన్‌చార్జ్ హిమరక పవన్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎంఆర్ సేవలు అద్భుతం : ఎల్ అండ్ టి చైర్మన్ సుబ్రహ్మణ్యం

రాజాం, డిసెంబర్ 7 ప్రభాతవార్త



ప్రముఖ వ్యాపారవేత్త ఎల్ అండ్ టి మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ ఎస్.ఎన్.సుబ్ర హ్మణ్యం శనివారం జిఎంఆర్ స్థాపించిన వరలక్ష్మి ఫౌండేషన్, జిఎంఆర్ ఐటి, కేర్ ఆసుపత్రి, డిఎవి పబ్లిక్ స్కూల్, నైరేడ్ పలు సంస్థలను పరామర్శించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాజెక్టులను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జిఎంఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా పిలవగానే ఎంతో తమ విలువైన సమయాన్ని వెచ్చించి విచ్చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త సుబ్రహ్మణ్యంకు కృతజ్ఞతలు తెలిపారు. జిఎంఆర్ తన కుటుంబ సభ్యులను పరిచయం చేస్తూ నేను ఈ స్థాయికి ఎదగడానికి ముఖ్య కారణం నా కుటుంబ సభ్యులే అని తెలిపారు. చివరలో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చిన్న రాజాం పట్టణంలో పుట్టి ప్రపంచంలోనే అత్యంత పారిశ్రామికవేత్తగా పేరు సంపాదించారని కొనియాడారు. జిఎంఆర్ గ్రూప్‌కు చెందిన సంస్థలు దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా విమానాశ్రయాలు, మెట్రో రైళ్లు, అలాగే మరెన్నో సంస్థలను అద్భుతంగా నెలకొల్పిన మహానీయుడని కొనియాడారు. రాజాంలో తన సంస్థలన్నీ పచ్చదనంతో నిండి, పర్యావరణాన్ని కాపాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యను అందిస్తున్న సేవలు అద్భుతమని అభివర్ణించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ మెలకువలతో అలాగే నైపుణ్యంతో కూడిన విద్యను అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం జిఎంఆర్, ఎల్‌అండ్‌టి సంస్థలకు చెందిన వ్యాపార సంబంధాల విషయంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ వివిధ సంస్థలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.



**ఎంఎస్‌పల్లి పెద్దవీధి నుంచి ఎస్సీ వీధి వరకు వంద మీటర్లు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మాదిన రామారావు, కిషోర్ పాడి, భాస్కర్‌రెడ్డి, వంశీ, మణి,భాస్కర్, పాపారావు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి**

# ఏరియా ఆసుపత్రిలో రక్తదానం చేసిన వైద్యులు



సీతంపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త

స్థానిక ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వైద్య సిబ్బంది రక్తదానం చేశారు. శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 25 మంది వరకు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సోమవారం నుంచి ఏరియా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన రక్తం అందుబాటులో ఉంటుందన్నారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన వైద్య సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ మనోజ్‌కుమార్, ఆర్థో వైద్యులు డాక్టర్ రాజేష్, డాక్టర్ ఉషతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మంత్రిని సాధారణంగా కలుసుకున్న డీఎస్పీ

కోటబొమ్మాళి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార, పాడిపరిశ్రమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును టెక్కలి డిఎస్పీ డిఎస్ఆర్ వీఎస్ఎన్ఆర్ మూర్తి నిమ్మాడి మంత్రి కార్యాలయంలో సాధారణంగా కలుసుకున్నారు. ఆయన టెక్కలిలో శుక్రవారం డిఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. శనివారం మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బారు నిర్వహించి కార్యకర్తలు, నేతల నుంచి వినతులు స్వీకరించారని అందరు సమస్యలు పరిష్కరిస్తానని, గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం



ఇచ్ఛాపురం,డిసెంబర్ 7 ప్రభాతవార్త

బెల్లుపడ శివానంద గిరిపై వైభవంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. త్రినాధస్వామి ఆలయ యువజన సంఘం ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మహిళా సేవకులు సేవలందించారు. ఆలయ కమిటీ సేవకులను సత్కరించింది. బెల్లుపడ పరిసర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం తిరువీధి కార్యక్రమం జరిగింది.

# ఉత్సాహంగా మెగా పీటీఎం వేడుకలు


ఇచ్ఛాపురం,డిసెంబర్ 7 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ టీచర్స్ వేడుకలను నిర్వహించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తల్లిదండ్రులను ఆహ్వానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. డిజిటల్ ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ధర్మపురంలో హెచ్ఎం విశ్వనాథం ఆధ్వర్యంలో క్రీడా వేడుకలు నిర్వహించారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పెషలాఫీసర్ ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ కూన విష్ణుమూర్తి 10వేల రూపాయలు మధ్యాహ్న భోజన పథకానికి విరాళంగా అందజేశారు. హెచ్ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. పంజావీధిలో మెగా పేరెంట్స్ మీటింగ్‌లో హెచ్ఎం ధనలక్ష్మి, ఉష, కాళ్ల శ్రీను, దొరబాబు పాల్గొన్నారు. 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమావేశంలో పాల్గొన్నారు. వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య మున్సిపల్ బాలికోన్నత పాఠశాల వేడుకల్లో పాల్గొన్నారు. బెల్లుపడ కాలనీ పాఠశాలలో వార్డు ఇన్‌చార్జ్ శేఖర్, హెచ్ఎం అమ్మానమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల ప్రత్యేకాధికారి కె.జగన్మోహనరావు, తహశీల్దార్ వెంకటరావు, ఎంపీడీఓ రామారావు, కమిషనర్ ఎన్.రమేష్, ఎంఈఓ అప్పారావులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు మిగిలిన పాఠశాలల్లో పాల్గొన్నారు.

# ముమ్మరంగా గంజాయి తనిఖీలు

కోటబొమ్మాళి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



మండలంలో ప్రధానంగా కోటబొమ్మాళి కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం కెనైన్ జాగిలం సహాయంతో నిషేధిత మత్తు పదార్థాలు గంజాయి, నల్లమందు, వంటి వాటిని కనిపెట్టేందుకు డాగ్ స్క్వాడ్ మరియు పోలీస్ సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అన్ని వ్యాపార సంస్థలు, రోడ్డుపై వాహనాలు తనిఖీలు నిర్వహించారు. అయితే సాయంత్రం వరకు ఎటువంటి మత్తు పదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు.

# పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం



సంతబొమ్మాళి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

పాఠశాల సర్వతోముఖాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనదని సంతబొమ్మాళి తహశీల్దార్ ఆర్.రమేష్‌కుమార్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్రలో మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల హెచ్ఎం పి.రామకృష్ణ అధ్యక్ష తన ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత నిచ్చి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. అలాగే సంతబొమ్మాళి, నౌపడ, డీజీపురం, కొల్లిపాడు, మర్రిపాడు, వల్లేవలస ఉన్నత పాఠశాలలతో పాటు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో శనివారం మెగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల విద్యాప్రగతిని వివరించారు. అలాగే ఉన్నత పాఠ శాలలో గత ఏడాది పదవ తరగతి ఫలితాల్లో మండలంలో ప్రత్యేక స్థానం సాధించినట్లు చెప్పారు. ఎస్.జగన్నాథపురం పాఠశాలలో ఎంఈఓ చిన్నవాడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదం డ్రులు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధికి పాటు పడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన రంగవల్లులు, టగ్ ఆఫ్ వార్ వంటి క్రీడా పోటీలలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి సహపంక్తి భోజనాలు చేసి సమక్యతను చాటి చెప్పారు. మండలం మొత్తం ఈ మెగా తల్లిదండ్రుల సమావేశం పండగ వాతావరణంలో జరిగింది. ఈ సమా వేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు మండల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేపల సాగుకు సాంకేతిక పద్ధతులు అవసరం





ఆముదాలవలస, డిసెంబర్ 7 ప్రభాతవార్త

చేపలు, రొయ్యలలో వచ్చే వ్యాధులను గుర్తించి తగిన నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఆముదాలవలస పట్టణంలో కృషి విజ్ఞాన కేంద్రంలో మత్స్యశాఖ విస్తరణ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ముగించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో చేపలు, రొయ్యలలో వ్యాధి నిర్ధారణ, యాజమాన్య పద్ధతులు శిక్షణ కరదీపికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పని చేస్తున్న సిబ్బంది చేపలు, రొయ్యలలో వచ్చే వ్యాధులను గుర్తించి సకాలంలో వాటికి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. దీని వలన రైతులకు నష్టాలను తగ్గించి చేపల పెంపకాన్ని లాభాల బాటలో నడిపించవచ్చునని సూచించారు. శిక్షణలో భాగంగా వ్యాధి నిర్ధారణలో ఏర్పడుతున్న నూతన పద్ధతులను అవగాహన చేసుకుని క్షేత్రస్థాయిలో రైతులకు సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపులో మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ బాలకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అపారమైన నీటి వనరుల్లో చేపల పెంపకం, రొయ్యల పెంపకం చేపడుతున్న తరుణంలో రైతులు ఆంధ్ర పద్ధతిలో సాగు చేపట్టడం వలన వివిధ రకాల వ్యాధుల బారిన పడటం గమనిస్తున్నామని అన్నారు. ఇలాంటి సందర్భాల్లో మంచినీటి చేపల పెంపకం, రొయ్యల పెంపకంలో వచ్చే వివిధ రకాల వ్యాధులను గుర్తించే విధానాన్ని నూతన సాంకేతిక పద్ధతులను విస్తరణ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సహాయ సంచాలకులు వై.సత్యనారాయణ, కెవికె శాస్త్రవేత్తలు, సిబ్బంది, క్షేత్రస్థాయి విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# పండగ వాతావరణంలో మెగా పేరెంట్స్ సమావేశం

వీరఘట్టం, డిసెంబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని కత్తుల కవిటి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు పి.సుధారాణి ఆధ్వర్యంలో శనివారం మెగా పేరెంట్స్ సమావేశం పండగ వాతావరణంలో జరిగింది. విద్యార్థుల యొక్క విద్యా సామర్థ్యాలను తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. కార్డులలో విద్యార్థి చదువుకు సంబంధించిన అంశాలు, ఆరోగ్య అంశాలను పొందుపరిచారు. విద్యాప్రమాణాలు, నైతిక విలువలు తదితర అంశాలను చర్చించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు టగ్‌ఆఫ్ వార్, రంగవల్లులు, వాలీబాల్, టెన్నికొయిట్ తదితర క్రీడలు నిర్వహించారు. విద్యార్థులు థింసా, పిరమిడ్, భువన విజయం వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఎస్ఎంసి చైర్మన్ ఉదయాన సత్యనారాయణ, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అజీర్తితో జింక మృతి

వీరఘట్టం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని తూడి గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి అజీర్తితో జింక మృతి చెందింది. ఫారెస్ట్ అధికారులు జింక మృతి చెందిన ప్రదేశానికి వెళ్లి ఎలా చనిపోయిందో అనే కోణంలో కారణాలను వెలికి తీశారు. వెంటనే వీరఘట్టం పశుసంవర్ధకశాఖ అధికారి పి.చైతన్య శంకర్‌కు సమాచారాన్ని చేరవేశారు. దీంతో ఆయన జింక చనిపోయిన ప్రదేశానికి వచ్చి పోస్టుమార్టంను నిర్వహించారు. తిన్నది అరిగించుకోలేక జింక మృతి చెందినట్లు ఆయన తెలిపారు.

# జెడ్పీహెచ్ స్కూల్‌లో మెగా పేరెంట్స్‌డే

మెళియాపుట్టి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినమెగా పేరెంట్స్‌డే కార్యక్రమంలో భాగంగా మెళియాపుట్టి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి హాజరై విద్యార్థినీ, విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించి పాఠశాలలు మరియు విద్య పట్ల మన ప్రభుత్వం చూపిస్తున్న మంచి కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈ పాఠశాలకు ఫర్నీచర్ కొరత కారణంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థి విద్యార్థుల విజ్ఞప్తి మేరకు సుమారు 15వేల రూపాయలు విలువ గల 50 కుర్చీలను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చారిటబుల్ ట్రస్ట్ కీర్తిశేషులు మామిడి అప్పారావు పేరు మీద వితరణగా పాఠశాల హెచ్ఎంకు మరియు విద్యాకమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం అందజేయడం జరిగింది. ఈ పాఠశాలకు ఎటువంటి మౌళిక సదుపాయాలు కావాలన్నా స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) దృష్టిలో పెట్టి పరిష్కారం చేయబడుతుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం యు.గణపతిరావు, ఉపాధ్యాయ సిబ్బంది, మెళియాపుట్టి పోలీస్ స్టేషన్ ఎఎస్సై నర్సింగరావు, విద్యాకమిటీ చైర్మన్ బూరగాన చిన్నబాబు, వైస్‌చైర్మన్ అలచంద్ర స్వప్న, కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం

సంతకవిటి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



మండలంలో సంతకవిటి, గరిగిపాడు, సోమన్నపేట, కృష్ణంవలస, కొండగూడెం తదితర పాఠశాలల్లో శనిఆరం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీహరినాయుడుపేట పాఠశాలలో హెచ్ఎం రమణ మొదటగా పాఠశాలలోకి తల్లిదండ్రులను స్వాగతించడం జరిగింది. తర్వాత తల్లిదండ్రుల ముఖాముఖి సంభాషణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి వేదిక నుంచి తల్లిదండ్రులు ప్రసగించడం జరిగింది. తర్వాత తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాఠశాల ప్రధానోపాధ్యాయ పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, సిబ్బంది, పూర్వ విద్యార్థుల దాతల గ్రూప్ ఫోటోలు తీసుకోవడం జరిగింది. ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు ముగ్గులపోటీ నిర్వహించడం జరిగింది. మగవారికి టగ్ ఆఫ్ వార్ ఆటలు పోటీ నిర్వహించడం జరిగింది. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామపెద్దలు మరియు పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం తల్లిదండ్రులతో విద్యార్థులు, ఉపాధ్యాయులతో శుభదిన భోజనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.40 కోట్లతో ఉపాధిహామీ పనులు

## అసంతృప్తి నడుమ ముగిసిన ప్రజావేదిక

సీతంపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త





సీతంపేట మండలంలో ఉన్న 53 గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించి ప్రజావేదిక నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శనివారం జరిగిన ప్రజావేదిక సంబంధించి 1-4-2023 నుంచి 06-12-2024 మధ్య కాలంలో జరిగిన పనులపై ఇటీవల సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ పనుల్లో ఏ మేరకు జరిగాయి అవకతవకలు ఏమైనా ఉన్నాయా అనే దానిపై ప్రజావేదిక నిర్వహించారు. ఈ పనుల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపణలతో ప్రజావేదిక కార్యక్రమం అసంతృప్తిగానే ముగిసింది. రూ.40 కోట్ల రూపాయల మేర ఉపాధి హామీ పనులు చేపట్టారు. వీటిలో 3986 పనులు చేపట్టారు. వీటిలో వేతనాలు, మెటీరియల్ క్రింద రూ.40 కోట్ల వరకు ఖర్చు పెట్టారు. గిరిజన ఇంజనీరింగ్ శాఖ,పంచాయతీ రాజ్ ఎన ఆర్ఈఎస్ శాఖలు భాగస్వామ్యంతో ఈ పనులు నిర్వహించారు. ఈ పనుల్లో తేడాలు ఉన్నాయని గుర్తించారు. దీనిపై డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ రామచంద్రరావు అసంతృప్తి వ్యక్తం చేస్తూ దీనికి సంబంధించి రికవరీలు చేపట్టాలని ఆదేశించారు. ఏపీడీ శ్రీహరి, ఎంపీడీఓ గీతాంజలి, ఏపీఓ సాగర్ తదితరులు పాల్గొన్నారు.


**SRI SAI LEELA COLLEGE OF EDUCATION**
(Recognized by NCTE & Govt. of A.P., Affiliated to Dr.B.R.Ambedkar University, Srikakulam)
Rajayyapeta, RAJAM--532127

**B.Ed. మేనేజ్‌మెంట్ సీట్లు & స్పాట్ అడ్మిషన్లు 2024-2025**

25% మేనేజ్‌మెంట్ సీట్లు : మేథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ సైన్స్, ఇంగ్లీషు మెథడాలజీలో ప్రవేశం కొరకు డిగ్రీ / పోస్టుగ్రాడ్యుయేషన్‌లో మొత్తం 50% మార్కులు OC, 45 % మార్కులు పొందిన BC, SC, ST అభ్యర్థులు అర్హులు.
స్పాట్ అడ్మిషన్లు : APSCHE & Ed.CET 2024 నిబంధనల ప్రకారం Ed.CET ర్యాంక్ ఉండేవారు గాని, ర్యాంకులేని విద్యార్థులు గాని స్పాట్ అడ్మిషన్‌కు అర్హులు. అర్హతగల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో తేది 13-12-2024 లోపు ఉ. 10 గం॥లకు కాలేజికి వచ్చి ప్రవేశం పొందలరు.
Cell : 9704025142 / 9885112142 -ప్రిన్సిపాల్ / కరస్పాండెంట్

**RAVOOF & VAZIR KHAN'S MEMORIAL COLLEGE OF EDUCATION**
(Recognized by NCTE & Govt. of A.P., Affiliated to Dr.B.R.Ambedkar University, Srikakulam)
Indira Nagar Colony, Srikakulam- 532001

**B.Ed. మేనేజ్‌మెంట్ సీట్లు & స్పాట్ అడ్మిషన్లు 2024-2025**

25% మేనేజ్‌మెంట్ సీట్లు : మేథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ సైన్స్, ఇంగ్లీషు మెథడాలజీలో ప్రవేశం కొరకు డిగ్రీ / పోస్టుగ్రాడ్యుయేషన్‌లో మొత్తం 50% మార్కులు OC, 45 % మార్కులు పొందిన BC, SC, ST అభ్యర్థులు అర్హులు.
స్పాట్ అడ్మిషన్లు : APSCHE & Ed.CET 2024 నిబంధనల ప్రకారం Ed.CET ర్యాంక్ ఉండేవారు గాని, ర్యాంకులేని విద్యార్థులు గాని స్పాట్ అడ్మిషన్‌కు అర్హులు. అర్హతగల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో తేది 13-12-2024 లోపు ఉ. 10 గం॥లకు కాలేజికి వచ్చి ప్రవేశం పొందలరు.
Cell : 9440252876, 9246610374 -ప్రిన్సిపాల్ / కరస్పాండెంట్

8-12pg 9 Cheli.qxd:8-12pg 9 Cheli.qxd 1/1/02 6:00 AM Page 1



# మెరుగైన సంరక్షణ కోసం



తులసి ఆకుల వల్ల కలిగే ప్రయోజనాల గురించి మనం వింటూనే ఉంటాం.. అటు అందం, ఇటు ఆరోగ్యానికి ఈ ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ కోసం ప్రత్యేకంగా జుట్టు. దంత సంరక్షణకు వీటిని ఎలా వాడాలో చూద్దాం..

కేశాల ఆరోగ్యానికి..తులసి కేశ సౌందర్యానికి, ఆరోగ్యానికి కూడా ఉపయోగకరమే. తలలో చుండ్రు, దురద, చిన్న చిన్న కురుపులు రావడం వంటి సమస్యలతో కొందరు బాధపడుతుంటారు. అటువంటి వారికి తులసి నూనె చక్కటి పరిష్కారం. దీనికోసం తులసి ఆకులను పొడి చేసి (సుమారు పది స్పూన్ల పొడి), ఆ పొడిని ఒక డబ్బా కొబ్బరి నూనెలో కలిపి వేడి చేయాలి. వేడెక్కడం మొదలయ్యాక నూనెలో కొన్ని



మెంతులు వేయాలి. మెంతులు నూనెలో ఊడిన తరువాత స్టవ్ ఆపేసి నూనెను చల్లార్చాలి. పొడిగా ఉన్న సీసాలో ఈ నూనెను భద్రపరచుకొని వారానికి రెండుసార్లు మర్దన చేసుకొని గంట తరువాత తలస్నానం చేస్తే సమస్య సులభంగా పరిష్కారమవుతుంది. మెంతులు, తులసి కలిసి ఉండటం వల్ల శిరోజాలు ఆరోగ్యవంతంగా కూడా తయారవుతాయి.

**దంత సంరక్షణకు..**

ఎండిన తులసి ఆకులను పొడి చేసి గాలి చొరబడని డబ్బాలో పెట్టుకోవాలి. రోజూ రాత్రి పడక ముందు ఈ పొడిని నీళ్లతో కలిపి పళ్లపై పది నిమిషాలు రుద్దాలి. క్రమం తప్పకుండా ఇలా చేయడం దంత సంరక్షణకు సహకరిస్తుంది.

2 రోజూ కొన్ని తులసి ఆకులను నమలడం వల్ల జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు.

తులసి ఆకులు, గుడ్డు తెల్లసొన కలిసి పేస్ట్ తయారుచేసి 20 నిమిషాలు ముఖానికి పట్టించి కడిగేయాలి. వారానికి ఒకసారి ఇలా చేస్తే చర్మం బిగుతుగా మారి ముఖం కాంతిని సంతరించుకుంటుంది.

1 తులసి రసాన్ని తాగడం వల్ల చర్మానికి, శిరోజాలకు, పళ్లకు చాలా మంచిది. అలాగే శరీరంలో వ్యాధినిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

తులసి ఆకులను ఉపయోగించే ముందు వాటిని దుమ్ము లేకుండా శుభ్రం చేయాలి. ముందు వాటిని దుమ్ము లేకుండా శుభ్రం చేయాలి. ★

# ప్రజాసేవే మా లక్ష్యం: మహిళా డీఎస్పీలు

సాధారణ కుటుంబాల అమ్మాయిలు. మధ్య తరగతి కష్టాలేంటో బాగా తెలుసు. దీనికితోడు అనుక్షణం పరీక్షించే సవాళ్లు. వాటన్నింటినీ దాటి గెలవాలి. నలుగురికి స్ఫూర్తిగా నిలవాలనుకున్నారు. ఆ పట్టుదలతోనేకఠినమైన పోలీసు శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఎపి హోంమంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ఉద్యోగ నియామక ఉత్తర్వులు తీసుకున్న మహిళా డీఎస్పీలు.

**వారి జీవితాలు కదిలించాయి : చిట్టపులి జీవన**

మాది అల్లూరి సీతారామరాజు ఏర్పాటు కిలగాడ అనే గ్రామం. అంతా కొండలు, గుట్టలమయం. వైద్యులు, విద్య, వైద్య సౌకర్యాలు తక్కువ.



వర్షాకాలంలో ప్రజలు తీవ్ర అనారోగ్య పాలయ్యేవారు. వైద్యం అందక చనిపోయేవారూ ఎక్కువే అందుకే వైద్యురాలు గిరిజనులకు సేవ చేయాలనుకునే దాన్ని. కానీ ఆ ఆశ నెరవేరలేదు. బీఎస్సీలో చేరినా ప్రజలకు సేవ చేయాలనే కోరిక వెంటాడేది. అప్పుడు మా నాన్న రాజు పదాల... ప్రజలకు దగ్గరగా ఉండే అవకాశం ఉన్న ఏదైనా ప్రభుత్వ సర్వీస్‌లో చేరమన్నారు. అప్పుడే ఐటీడీఏ వారు ఏపీపీఎస్సీకి శిక్షణ నిర్వహించారు. వాటిలో చేరి, కష్టపడి చదివా. 2023 గ్రూప్1లో తొలి ప్రయత్నంలోనే డీఎస్పీగా ఎంపికయ్యా. శిక్షణలో బెస్ట్ అవుట్‌డోర్, బెస్ట్ ఫైరింగ్, బెస్ట్ ఆల్ రౌండర్‌గా నిలిచా. మెడల్, ట్రోఫీలతోపాటు సీఎం రివాల్వర్ని అందుకున్నారు. పేదలు, అభాగ్యులకు న్యాయం అందేలా చేయాలన్నది నా లక్ష్యం..

**అత్తింటివారు ప్రోత్సహించారు: శివప్రియ**




నాన్న రామశేఖర్‌రెడ్డి లారీ ట్రాన్స్ పోర్టులో చిన్న ఉద్యోగి. అమ్మ విజయలక్ష్మి. మాది కడప జిల్లా, పెద్దన్నపాడు గ్రామం. నాకో అక్క ఇద్దరం ఆడపిల్లలమైనా అమ్మానాన్నలు మమ్మల్ని అందరూ ప్రోత్సహించే వారు. అందుకే బాగా చదివి కుటుంబానికి అండగానిలవాలనుకున్నా. బీటెక్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగమూ చేశాను, కానీ కొందరు ఆడపిల్లలకు చదువు, ఉద్యోగలెందుకని అనేవారు. ఈ తీరు మార్చాలని పబ్లిక్ సర్వీస్‌లోకి రావాలను కున్నా. సివిల్స్ మూడుసార్లు విఫల మయ్యా. ఆపై రాసిన గ్రూప్1లోనూ నిరాశే ఎదురైంది. 2021లో బద్వేలుకు చెందిన మణికాంతరెడ్డితో నాకు వివాహమైంది. ఆయనా ప్రభుత్వోద్యోగే. ఇక నేనేమీ సాధించలేనేమో అన్న నిరుత్సాహంలోకి వెళుతోంటే నా భర్త, అత్తమామలు వెన్నుతట్టారు. మావారి గ్రూప్స్ సన్నద్ధత సాయపడింది. ఈసారి మరింత కష్టపడ్డా. 2023లో సాధించి డీఎస్పీగా ఎంపికయ్యా. చాలామంది. పెళ్లి అవగానే ఆశలు, ఆశయాలు ఆగిపోతాయనుకుంటారు. ఆత్మవిశ్వాసం, పట్టుదల, కృషి కాస్త ప్రోత్సాహం ఉంటే నాలా ఎవరైనా విజయం సాధించొచ్చు.

**చెల్లెలే ఆదర్శం: పేదాడ ప్రదీప్తి**



ఇద్దరూ ఆడపిల్లలేనా? ఊహ తెలిశాక ఈ మాట చాలాసార్లే విన్నా. కానీ అమ్మానాన్నలకి మాత్రం అలాంటి భావన ఉండేది కాదు. కాబట్టే నచ్చింది చేసుకుంటూ వచ్చాం. మాది శ్రీకాకుళం నిర్దేశించిన కొర్లకోట, నాన్న అప్పారావు, అమ్మ సుగుణవేణి ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే కెరియర్ విషయంలో చెల్లికి నాకూ కావాల్సిన స్వేచ్ఛనిచ్చారు. నేను బీటెక్ చేసి, రెండేళ్లు ఉద్యోగం చేశా. లు తీసుకు నలుగురికి సాయపడొచ్చని ఆపై సివిల్స్ కోసం ప్రయత్నించా. మా చెల్లి 21 ఏళ్లకే ఆర్మీలో లెఫ్టినెంట్‌గా ఉద్యోగం ఉంది. తనను చూసి నేనూ యూనిఫాం వేసుకునే ఉద్యోగం పెట్టపులి జీ చేయాలనుకున్నా. ఈ అంచనా పంచాయతీ కార్యదర్శి, ఎక్సైజ్ శాఖలో ఎస్సైగా ఎంపికయ్యా. కానీ ఉద్యోగానికి యూనిఫాం కోసం సెలవుపెట్టి మరీ గ్రూప్స్ సిద్ధమయ్యా, నాలో ఆత్మవిశ్వాసం



సన్నగిల్లినప్పుడల్లా నీవు సాధించగలవఖని చెల్లి ప్రోత్సహించేది. ఆ ఆత్మవిశ్వాసంతోనే డీఎస్పీగా ఎంపికయ్యా, బెస్ట్ ఇండోర్ మెడల్, ట్రోఫీతోపాటు హోమ్ మినిస్టర్ బ్యాటన్నీ అందుకున్నారు. చేసేదేదైనా అసంతృప్తి, నిరుత్సాహం దరిచేయనీయొద్దు. కష్టపడితేనే విజయం.

**అమ్మ మాట నిజం చేశా:** తలుపుల భవానీ దవ్వు చేసేదేదైనా పదిమందికి ఉపయోగపడాలి అనేది మా అమ్మ తులసి, అది నా మనసులో కటుకుంది మాది శ్రీసత్యసాయి జిల్లా గంజివారిపల్లి. నాన్న చెన్నక్రిష్ణయ్య విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజినీరు. నాకో అన్నయ్య. చిన్నప్పట్నుంచీ చదువులో ముందే బీటెక్ చదివి సాఫ్ట్‌వేర్ ఆద్యోగాన్ని సాధించా. కానీ ఆ ఉద్యోగం సంతృప్తినివ్వలేదు. దాంతో రాజీనామా చేసి, సివిల్స్‌కి సన్నద్ధమయ్యా. ఏపీపీఎస్సీ రాసి, జూనియర్ అసిస్టెంట్‌గా గుంటూరులోని అగ్రికల్చర్ కమిషనరేట్‌లో రెండేళ్లు పనిచేశా. ఉద్యోగం చేస్తూనే గ్రూప్స్ సిద్ధమయ్యా, ఈసారి గ్రూప్2 సాధించి... కడప పట్టాపాడు, పోరుమామిళ్లలో డీటీగా పనిచేశాను. మావారు విశ్వనాథ్ ఆర్టీపీపీలో ఏఈ. ఆయన ప్రోత్సాహంతో ఈసారి ఎలాంటి శిక్షణ లేకుండానే గ్రూప్1కి సిద్ధమయ్యా. 2023లో డీఎస్పీగా ఎంపికయ్యా. అమ్మ కోరుకున్నట్టుగా ప్రజలకు న్యాయం అందేలా చేస్తే కొలువు సాధించడం చాలా సంతోషంగా ఉంది. ★

# పిల్లలు ఫోన్‌కు దూరం

ఆస్ట్రేలియాలో 16ఏళ్ల లోపు పిల్లలకు ఫోన్ నిషేధించాలనే ప్రతిపాదన వచ్చింది. అది చట్టంగా మారుతుందా లేదా అన్న సంగతి అటుంచితే.. ఆవు చేలో మేస్తే దూడ గట్టున



మేస్తుందా... అన్నట్టుగా పెద్దల నుంచే మొదలవ్వాలంటున్నారు నిపుణులు. ఇంట్లో వారానికో పూట, పూటకో గంట... పూర్తిగా ఫోన్ చూడడాన్ని నిషేధించాలంటున్నారు. ఆ సమయంలో చేసే పనులతో ఎంత మేలు జరుగుతుందని చెబుతున్నారు. అంతేకాదు, పిల్లల్ని ఫోన్‌కు దూరంగా పెట్టడానికి వారే సూచిస్తున్నారంటే.... నిద్రకు ముందు, భోజనాల సమయంలో ఫోన్ ని దూరంగా పెట్టండి. పెయింటింగ్, క్రోషె మట్టితో ఆడటం నేర్పాలి.. కాస్త పెద్ద పిల్లలైతే ఇంటి పనులను అప్పగించండి. కూరగాయలు తరగడం, బుకెల్ఫ్ సర్దడం, మొక్కలకు నీళ్ల పోయడం.. లాంటివి చెబితే, అందులోని మజా వాళ్లకు తెలుస్తుంది.ఒక సంగీత పరికరం వాయించడంలో లేదా ఏదైనా ఆటలో శిక్షణ ఇప్పించండి.

టీనేజర్లకు సులభంగా చేసుకునే కొన్ని వంటల్ని నేర్పించవచ్చు. ఏదైనా బుక్ క్లబ్‌లో బోర్డ్స్, గేమ్స్ క్లబ్‌లో చేర్చండి. వారికి తోటి పిల్లలతో కలిసి ఉండటం అలవాటవుతుంది. రోజులో ఒక గంటసేపైనా ఆడుకునేలా చూడండి. తోటి పిల్లలతో కలిసి పరిగెత్తడం, సైకిల్ తొక్కడం.. లాంటివి ఎంతో మేలు చేస్తాయి. పిల్లలు ఎప్పుడైనా అరగంటకు మించి స్క్రీన్‌ని చూస్తే, కాసేపు విరామం ఇచ్చి.. తల పైకెత్తి చూడమనండి. రెండు చేతుల్ని మణికట్టు దగ్గరనుంచీ సవ్య, అపసవ్య దిశల్లో అయిదుసార్లు తిప్పమనండి. ఆపై కనురెప్పల్ని 10 సార్లు అల్లల్లాడించమనండి. దీనితో కళ్లు, మెడ, మడమ మీద ఒత్తిడి తగ్గుతుంది. ★

## ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

- గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ముగ్గులు క్లియర్‌గా, రంగులతో కనిపించాలి.
- మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.

Gmail: cheli@vaartha.com

# పసందైన వంటలు

చిన్నతనంలో గోరుముద్దల నుంచి, కూర, చారు, పచ్చడి, స్వీటు, హాటు.. అమ్మ చేత్తో ఏం తినిపించినా అమృతమే! పంచభక్ష్య పరమాన్నాలాంటి విందే. వాటిలో కొన్ని కమ్మటి వంటల రుచులను చూదాం.

## సూర్యకళ చంద్రకళ ..

**కావలసినవి:** మైదాపిండి, పంచదార, భోయా 2 కప్పుల చొప్పున, నెయ్యి 4 టేబుల్ స్పూన్లు, , జీడిపప్పుల పొడి పావు కప్పు, పిస్తా గింజల పలుకులు టేబుల్ స్పూన్, ఉప్పు జటికెడు, నిమ్మరసం చెంచా, యాలకుల పొడి అర చెంచా, కుంకుమపువ్వు కొద్దిగా, నూనె సరిపడ.

**తయారీ:** మైదాపిండిలో పంచదార, ఉప్పు, నెయ్యి వేసి.. కొద్ది కొద్దిగా నీళ్లు పోస్తూ కలపాలి. మొత్తగా అయ్యాకు మూత పెట్టేసి, అర గంట ఫ్రిజ్లో ఉంచాలి.



ఈలోగా భోయాలో బాదం, జీడిపప్పుల పొడి, యాలకుల పొడి, కుంకుమపువ్వు వేసి పక్కనుం చాలి. మరో పాత్రలో బంచదారకు గ్లాసు నీళ్ల, నిమ్మరసం జత చేసి మరిగించాలి. ఏడెనిమిది నిమిషాల తర్వాత దించాలి. ఫ్రిజ్లోంచి పిండి తీసి కొంత చిన్నచిన్న పూరీల్లా ఒత్తుకోవాలి. ఒక దానిమీద ఎమ్మకాయంత ఖోయా ఫిల్లింగ్ ఉంచి, రెండో దానితో కప్పేయాలి. రెండు అంచులనూ కలుపుతూ... కొంచెం కొంచెం మెలితిప్పినట్లు చేయాలి. ఇవి సూర్యకళ. ఇక చంద్రకళ కోసం.. మిగిలిన పిండితో కాస్త పెద్ద పూరీలు ఒత్తుకోవాలి. ఒక్కో పూరీ మీద.. బోయా ఫిల్లింగ్ ఉంచి, సాగానికి మడిచి, అంచులనూ కలుపుతూ.. మెలితిప్పాలి. అన్నీ తయారయ్యాక.. కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చే వరకూ వేయించి, పంచదార పాకంలో వేయాలి. రెండు నిమిషాలు ఉంచి.. మరో పాత్రలోకి తీసి.. పిస్తా పలుకులు చల్లాలి. అంతే.. నోరూరించే సూర్యకళ చంద్రకళ తయారైనట్లే..

## మునగాకు పులిహోర ..

కావలసినవి అన్నం రెండు కప్పులు, మునగాకు పావు కప్పు, నిమ్మ రసం రెండు చెంచాలు,



పచ్చి బఠాణీలు చారెడు, ఉల్లిపాయ 1, పచ్చిమిర్చి 3, అల్లం అంగుళం ముక్క, నెయ్యి చెంచా, నూనె 2 చెంచాలు, ఉప్పుకు తగినంత, పసుపు, కచ్చాపచ్చా దంచిన మిరియాల పొడి అరచెంచా చొప్పున, 2 రెబ్బలు, ఆవాలు, శనగపప్పు, మినపప్పు అర చెంచా చొప్పున, జీడిపప్పు చారెడు

తయారీ: మునగాకును కడిగి, నీళ్ల వడకట్టాలి. పచ్చిబఠాణీలను ఉడికించి, నీళ్ల తీసేయాలి. అల్లం, ఉల్లి, పచ్చిమిర్చిలను తరిగి ఉంచాలి. కడాయిలో నూనె, నెయ్యి కాకనిచ్చి.. ఆవాలు, శనగపప్పు, మినప్పప్పు వేయాలి. ఉడికించిన బఠాణీలు, "జీడిపప్పు, మిరియాల పొడి, కరివేపాకు, అల్లం, ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు వేసి అర నిమిషం వేయించాలి. అందులో మునగాకు, పసుపు వేసి సన్న సెగ మీద మూడు నిమిషాలు వేయించాలి కలపాలి. అంతే.. మునగాకు ఆరోగ్యానికి మంచిది. మనం తరచుగా చేసే చింతపండు పులిహోరకు భిన్నంగా ప్రత్యేక రుచితో ఉంటుంది.

## పాల కాయలు ..



కావలసినవి: బియ్యం 2 కప్పులు, బెల్లం కప్పు, వెన్న పావు కప్పు, నువ్వులు మూడు చెంచాలు, ఉప్పు చిటికెడు, యాలకుల పొడి పావు చెంచా, నూనె వేయించేందుకు సరిపడా

తయారీ. బెల్లంలో కొన్ని నీళ్ల పోసి మరిగించి, వడకట్టాలి, బియ్యం కడిగి ఐదు గంటలు వానబెట్టి, శుభ్రమైన వస్త్రం మీద ఆరబోయాలి. పొడిబారక,, గ్రైండ్ చేయాలి. ఈ పిండిలో బెల్లం నీళ్ల, వెన్న, నువ్వులు, ఉప్పు, యాలకుల పొడి వేసి కలపాలి. పిండి మరీ గట్టిగా కాకుండా చలిమిడిలా మెత్తగా ఉండాలి. ఇందులోంచి చిన్న ముద్దను తీసుకుని అంగుళమంత పొడుగ్గా పాలకాయలు చేసుకోవాలి. ఇంకో అరంగుళం పొడవున్నా బాగానే ఉంటాయి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో దొరగా వేయించాలి. అంతే.. వహ్వా అనిపించే ఖిపాలకాయలుఖి తయారైపోతాయి.

## మిరియాల గారెలు ...



కావలసినవి పొట్టు మినప్పప్పు 2 కప్పులు, మిరియాలు నాలుగు చెంచాలు, ఉల్లిపాయ ఒకటి, పచ్చిమిర్చి 2, ఉప్పు రుచికి తగినంత, అల్లం అంగుళం ముక్క, జీలకర్ర చెంచా, నూనె వేయించేందుకు సరిపడా.

తయారీ: ముందురోజు రాత్రి మినప్పప్పును కడిగి, నానబెట్టాలి. మర్నాడు ఉదయం.. ఆ నీళ్ల తీసేసి, ఉప్పు, మిరియాలు, జీలకర్ర, అల్లం వేసి గ్రైండ్ చేయాలి. ఉల్లిపాయ, పచ్చిమిర్చి సన్న తరిగి ఇందులో కలపాలి. ఇది మరీ మెత్తగా కాకుండా కొద్దిగా బరకగా ఉండాలి. ఈ పిండితో అరిటాకు లేదా పాలిథిన్ పేపరు మీద గారెలు చేసి, కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చే వరకూ వేయిస్తే సరి.. ఘుమఘుమలాడే మిరియాల గారెలు సిద్ధం. ఇవి మరింత రుచిగా, ప్రత్యేకంగా ఉంటాయి.

## పనస తొనలు..

**కావలసినవి:** గోధుమపిండి, బెల్లం అర కిలో చొప్పున, నెయ్యి అర కప్పు, ఉప్పు చిటికెడు, యాలకుల పొడి అర చెంచ



**తయారీ:** బెల్లంలో అర గ్లాసు నీళ్ల, యాలకుల పొడి పోసి మరిగించాలి. కాస్త చిక్కబడ్డాక దించేసి.. వడకట్టాలి. గోధుమపిండిలో ఉప్పు, నెయ్యి వేసి.. కొన్ని చొప్పున నీళ్ల పోస్తూ.. మెత్తగా అయ్యేలా కలపాలి. దాన్ని తడి వస్త్రంతో కప్పి.. అర గంట పక్కనుంచాలి. దీనితో మూడు లేదా నాలుగు మందమైన రొట్టెలు చేయాలి. రొట్టె సాయిజును బట్టి చతురస్రం ఆకారంలో ఆరు లేదా ఎనిమిది ముక్కలు చేయాలి. ఒక్కోదాన్ని చివరి వరకూ తెగకుండా ఐదారు చీలికలు చేసి.. పైన, కింద విడివిడిగా అంచులు కలిపేయాలి. తక్కినవాటితోనూ ఇలాగే చేయాలి. అన్నీ అయ్యాక కాగుతున్న నూనెలో వేయించాలి. వాటిని బెల్లం పాకంలో వేసి.. రెండు నిమిషాలుంచి మరో పాత్రలోకి తీస్తే వడ్డించుకోవడం సరి. ★

# క్రిస్మస్ సీజన్



'యూదా తామారునందు పెరెసును, జెరహును కనెను, పెరెసు ఎస్రోమును కనెను, ఎస్రోము ఆరామును కనెను, ఆరాము అమ్మీనాదాబును కనెను, అమ్మీనాదాబులు నయస్సోనును కనెను, నయస్సోను శల్మానును కనెను, శల్మాను రాహాబునందు బోయజును కనెను, బోయజు రూతునందు ఓబేదును కనెను...ఊరియా భార్యగానుండిన ఆమెయందు దావీదు సొలొమోనును కనెను..యాకోబు మరియ భర్తయైన యోసేపును కనెను, ఆమెయందు క్రీస్తు అనబడిన యేసు పుట్టెను' (మత్తయి 1:3-16). ఇదంతా యేసుక్రీస్తు వంశావళి. ఆయన ఈలోకానికి వచ్చిన సందర్భంగా తన వంశావళి (జీనియాలజీ) గురించి మత్తయి, లూకా తమతమ సువార్తలలో రాశారు. మత్తయి సువార్త పత్రిక మొదటి అధ్యాయంలో మనకు ఐదుగురు స్త్రీలు కనిపిస్తారు. తామారు, రాహాబు, రూతు, బత్షెబ, మరియ. మొదటి నలుగురు స్త్రీల జీవితాలు గొప్పవి కావు. తామారు తన సొంత మామద్వారా సంతానాన్ని పొందింది. రాహాబు ఒక వేశ్య, రూతు మోయాబీయురాలి, బత్షెబ భర్త ఉండగానే దావీదుతో పాపం చేసింది. వీరి సంతానం నుంచి యేసుక్రీస్తు జన్మించారు అంటే ఆయన పాపులను ఎంతగా ప్రేమిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. దేవుడు పాపాన్ని ద్వేషిస్తాడు తప్ప పాపులను కాదు. ఆయన ప్రతిపాపినీ ప్రేమిస్తున్నాడు. కానీ మనలో ఉండే పాపాన్ని కాదు. అయితే పాపం చేస్తూ దేవుడిని సేవించలేం. ఆ పాపాన్ని వదిలేస్తేనే మనం దేవుడిని వెంబడించగలం. అలాగని మన పాపాలను శుద్ధీకరించుకునే సామర్థ్యం, అర్హత మనకు లేదు. మనల్ని మనం పరిశుద్ధంగా మార్చుకోలేం. అందుకే ఆయన పాపరహిత మనిషిగా ఈలోకానికి వచ్చాడు. మనందరి దోషాలను తనపై వేసుకుని, మనకోసం సిలువలో మరణించాడు. కాబట్టి ఏ పాపి కూడా తన పాపంలో జీవిస్తూ ప్రభువును వెంబడించలేడు. యేసుక్రీస్తు మనకోసం మరణించాడు అనే సత్యాన్ని గ్రహించి, క్షమించమని వేడుకోవాలి. అప్పుడే మనం పరిశుద్ధంగా మార్చబడగలం. ఆయన రాజ్యంలో ప్రవేశించగలం. డిసెంబర్ మాసంలో ఉన్నం. ఈ మాసం ప్రత్యేకత క్రిస్మస్ పండుగ. మనకోసం ఈలోకానికి వచ్చిన 'యేసుక్రీస్తు'ను సొంత రక్షకుడిగా అంగీకరించడమే నిజమైన 'క్రిస్మస్'. తామారు, రాహాబు, రూతు, బత్షెబలను తన వంశంలో చేర్చుకున్న దేవుడు, మనల్ని కూడా తన జీవగ్రంథంలో లిఖిస్తాడు.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## స్వెట్టర్లను ఉతికే విధానం

గోరు వెచ్చని నీటిలో కొంచెంసేపు ఉంచి మామూలు సోపుతో సున్నితంగా పైన ఉండే ఊలుకు ఏ మాత్రం దెబ్బతగలకుండా బ్రష్ చేయాలి.

- బాగా వేడినీటిని వాడకూడదు.
- మామూలు బట్టలు ఉతికినట్లు స్వెట్టర్లను ఉతికితే పనికిరాకుండా పోయే అవకాశం ఉంది.
- డిటర్జెంట్లు అసలు వాడకూడదు.
- సోపు పూర్తిగా పోయేవరకు నీటిలో జాడించాలేగాని పిండకూడదు.
- ఉతికిన తర్వాత హేంగర్‌కు తగిలించి ఆరవేయాలి అంతేగాని క్లిప్పులు పెట్టి వేలాడదీయకూడదు.
- ఎక్కువ సమయం ఎండలో ఆరవేయకూడదు రంగుపోయే అవకాశం ఉంది. ★

తెర

# ఈ నెల 12న 'ఎస్‌డిటి18' గ్లింప్స్, టైటిల్ రిలీజ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ విరూపాక్ష, బ్రో బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్‌డిటి18 చేస్తున్నారు. డెబ్యుటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మేకర్స్ లేటెస్ట్‌గా ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. డిసెంబర్ 12న ఎస్‌డిటి18 టైటిల్ అనౌన్స్ మెంట్ గ్లింప్స్‌ని రిలీజ్ చేస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటికే విడుదలైన ఎస్‌డిటి18 ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఓ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్‌ని ఈ వీడియో ప్రజెంట్ చేసింది. ఎస్‌డిటి18లో సాయి దుర్గ తేజ్ మునుపెన్నడూ చేయని పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ ఐశ్వర్య లక్ష్మి ఈ హైఆక్టేన్, పీరియడ్‌యాక్షన్ డ్రామాలో సాయి దుర్గ తేజ్ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. సెన్సేషనల్ కంపోజర్ బి. అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందించనున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా విడుదల కానుంది. తారాగణం: సాయి దుర్గ తేజ్, ఐశ్వర్య లక్ష్మి, జగపతిబాబు, శ్రీకాంత్, సాయికుమార్, అనన్య నాగళ్ల సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రోహిత్ కె.పి నిర్మాతలు: కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి, బ్యానర్: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ మ్యూజిక్: బి. అజనీష్ లోక్‌నాథ్ పీఆర్వో: వంశీ శేఖర్.



# యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్

హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ ఆధ్వర్యంలో పది రోజుల పాటు జరగనున్న యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ శుక్రవారం సాయంత్రం ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని ప్రసాద్ లాబ్స్ ప్రివ్యూ థియేటర్‌లో ఈ నెల 15వ తేదీ వరకు ఈ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా యూరప్‌లోని 24 దేశాలకు చెందిన 24 అవార్డు చిత్రాలను షెడ్యూల్ ప్రకారం ప్రదర్శిస్తారు. ఫ్రెంచ్ చిత్రం జిమ్స్ స్టోరీని ప్రారంభ చిత్రంగా ప్రదర్శించారు. కాగా ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి సినీరంగంతో పాటు పలువురు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఫిలిం క్లబ్ అధ్యక్షుడు కె.వి.రావు మాట్లాడుతూ, హైదరాబాద్ నగర ప్రజలకు దేశ, విదేశ అత్యుత్తమ చిత్రాలను సదాశయంతో 50 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ క్లబ్ ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి, ఫిల్మ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తూనే ఉన్నదని అన్నారు. శ్రీ సారథీ స్టూడియోస్ సుదీర్ఘమైన సహకారం అందించడం వల్లనే క్లబ్ మనుగడ సాధ్యమైందని చెప్పారు. 29వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ న్యూఢిల్లీ, కోల్ కటా తర్వాత హైదరాబాద్ లోనే జరుగుతుండటం, దానిని మా క్లబ్ నిర్వహిస్తుండటం ఓ విశేషమని అన్నారు. హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ సెక్రటరీ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, మనదేశంలో పేరున్న అతికొద్ది ప్రైవేట్ ఫిల్మ్ సొసైటీలలో, హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ ఒకటని అన్నారు. తాము చేసిన అనేక ఫెస్టివల్స్ సినీ ప్రియులను ఎంతగానో అలరించాయని, కొన్ని గొప్ప మైలురాళ్లు కూడా తమ క్లబ్ సొంతమని అన్నారు. తమ ప్రయాణం ఇలానే కొనసాగుతుందని అన్నారు. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఫిల్మ్ ఫెస్టివల్స్‌ను రెగ్యులర్‌గా నిర్వహించేందుకు సినీ రంగంతో పాటు ప్రభుత్వ సహకారం అత్యంత ఆవశ్యకమని అన్నారు. తప్పకుండా ఫిలిం ఛాంబర్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ దృష్టికి తీసుకుని వెళ్లి, తద్వారా ప్రభుత్వ సహకారాన్ని కూడా కోరే ప్రయత్నం చేస్తామని అన్నారు. హైదరాబాద్ వేదికగా రెండేళ్లకు ఒకసారి జరిగే చిల్డ్రన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ కూడా తిరిగి యథావిధిగా జరుగుతుందన్నారు.



# తొలిరోజే 'పుష్ప2' కలెక్షన్ రూ.294 కోట్లు

బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించిన పుష్ప 2 సినిమా ప్రపంచమంతా హాట్ టాపిక్‌గా మారింది. భారత దేశ సినీ చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ కలెక్షన్స్‌తో మరో కొత్త రికార్డు సృష్టించింది. ఇప్పటికీ 2022లో విడుదలైన ఆర్‌ఆర్‌ఆర్ మొదటి రోజు గ్రాస్ కలెక్షన్స్ 233కోట్లు కాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప2 ఈ రికార్డును మార్చి వేసింది. మొదటి రోజే 294గ్రాస్ కలెక్షన్స్‌తో కొత్త రికార్డు సృష్టించింది. గత రికార్డులు అన్నింటినీ తిరగ రాస్తూ సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాగా నిలిచింది. నైజంలో ఆర్‌ఆర్‌ఆర్ చిత్రం మొదటి రోజు 23 కోట్లు కలెక్ట్ చేయగా అల్లు అర్జున్ పుష్ప 2 చిత్రం 30 కోట్లు కలెక్ట్ చేస్తూ నైజాం రికార్డు కూడా తిరగరాస్తూ ఫస్ట్ ప్లేస్‌లో నిలిచింది. అదేవిధంగా హిందీలో ఎన్న డూ లేని విధంగా టాప్ సినిమాగా రికార్డు సృష్టించింది. మొదటి రోజు 72 కోట్ల కలెక్షన్స్‌తో హిందీ సినిమా చరిత్రలోనే నూతన రికార్డ్ క్రియేట్ చేసింది. డే వన్ రికార్డులో అల్ టైం రికార్డ్‌ను క్రియేట్ చేసింది. పుష్ప 2 సినిమా బ్లాక్ బస్టర్ హిట్ మాత్రమే కాదు, తెలుగు వారి కీర్తి కూడా పెంచే స్థాయిలో భారీ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది.



# రెడ్ డ్రెస్‌లో అలరిస్తున్న నభా నటేష్

నన్ను దోచు కుందువటే సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నభా నటేష్. ఈ అమ్మడు తెలుగులో ఆ తర్వాత పలు సినిమాల్లో నటించింది. మొదటి సినిమాతో నటిగా మంచి పేరు సొంతం చేసుకున్న నభా ఆ తర్వాత సినిమాల్లో అందాల ఆరబోత చేయడం ద్వారా గ్లామర్‌తో మెప్పించింది. మొత్తానికి ఈ అమ్మడు టాలీవుడ్‌లో మంచి కమర్షియల్ హీరోయిన్‌గా నిలిచింది. ఈ అమ్మడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో చేసిన ఇస్మార్ట్ శంకర్ భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో మరింతగా పాపులారిటీ సొంతం చేసుకుంది. కానీ కరోనా వల్ల ఆ సినిమా హిట్‌ను నభా క్యాష్ చేసుకుని మరిన్ని ఆఫర్లు దక్కించుకోవడంలో విఫలం అయ్యింది. ఇస్మార్ట్ శంకర్ తర్వాత పెద్దగా సినిమాల్లో కనిపించని నభా నటేష్ మళ్లీ బిజీ అయ్యింది. ప్రస్తుతం ఆమె చేతిలో పలు సినిమాలు ఉన్నాయి. ఈ యేడాది డార్లింగ్ అనే వెబ్ కంటెంట్‌తో ఓటీటీద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన నభా నటేష్ వచ్చే యేడాదిలో రెండు, మూడు సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలున్నాయి. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ ఈ అమ్మడు సినిమా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. రెగ్యులర్‌గా ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూఉంటుంది. అందాల నభా నటేష్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రెడ్‌డ్రెస్‌లో నభా ఫైన్ అందాలను చూపిస్తూ క్లీ వేజ్ షోతో మతి పోగొడుతోంది. కవ్వించే ఆ చూపులకు ఎంతటి వారు అయినా మతి పోయి కింద పడిపోవాల్సిందే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. సోషల్‌మీడియాలో మరోసారి ముద్దుగుమ్మ నభా నటేష్ అందాల ఆరబోత ఫోటోలు వైరల్ కావడం జరిగింది. ఇంతటి అందగత్తెకు ఆఫర్లు ఆశించిన స్థాయిలో రాకపోవడం విడ్డూరంగా ఉందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విజయవాడలో మనదేశం కోసం ప్రత్యేక వేడుక తెలుగులో ఇప్పటి వరకు నభా నటేష్ నన్ను దోచుకుందువటే, అదుగో, ఇస్మార్ట్ శంకర్, డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడుఅదుర్స్, మ్యాస్ట్రో సినిమాలు చేసింది. ప్రస్తుతం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న స్వయంభూ సినిమాలోనూ నభా నటేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగులో ఈమెకు నటిగా, అందాల ఆరబోత విషయంలో పాజిటివ్‌మార్కులు దక్కాయి. కానీ లక్‌కలిసి రాకపోవడంతోఆఫర్లు అంతంత మాత్రంగానే వస్తున్నాయి.



కీర్తి సురేష్ నయా లుక్



# 'డ్రింకర్ సాయి' నుంచి లిరికల్ సాంగ్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. డ్రింకర్ సాయి సినిమా నుంచి నేల మీది నక్షత్రమా.. లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. నేల మీది నక్షత్రమా.. లిరికల్ సాంగ్ ను శ్రీ వసంత్ ఆకట్టుకునేలా కంపోజ్ చేయగా, చంద్రబోస్ అందమైన సాహిత్యం అందించారు. అనుదీప్ దేవ్ మంచి ఫీల్‌తో పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే నేల మీది నక్షత్రమా నేల మీది నక్షత్రమా నేల మీది నక్షత్రమా ఆకాశమంత చిలిపితనం అంతరిక్షమంత పసితనం మేఘమాల లాంటి పడుచుతనం మధ్యలోనే ఉరిమే గడుసుతనం నేల మీది నక్షత్రమా నేల మీది నక్షత్రమా నేల మీది నక్షత్రమా.. అంటూ బ్యూటిఫుల్ మెలొడీగా ఆకట్టుకుంటుంది పాట. నటీనటులు: ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజ ప్రజ్వల్, తదితరులు, టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్: ఎస్ఎం రసూల్, జోగు బిందు శ్రీ, స్టిల్స్ రాజు వైజాగ్ (శీజుతి) వీఎఫ్ఎక్స్ సుమరామ్ రెడ్డి.ఎన్ ఆర్ట్: లావణ్య వేములపల్లి, కొరియోగ్రఫీ: భాను, మోయిన్ డీవోపీ ప్రశాంత్ అంకిరెడ్డి ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్: లక్ష్మీ మురారి మ్యూజిక్: శ్రీ వసంత్, లిరిక్స్: చంద్రబోస్ పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) ప్రొడ్యూసర్స్: బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ రచన, దర్శకత్వం: కిరణ్ తిరుమలశెట్టి.



# 'ది గర్ల్ ఫ్రెండ్' టీజర్ రిలీజ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా ది గర్ల్ ఫ్రెండ్. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ది గర్ల్ ఫ్రెండ్ సినిమా టీజర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 9వ తేదీన టీజర్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. వైవిధ్యమైన ప్రేమకథగా తెరకెక్కుతున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ప్రస్తుతం చివరి దశ షూటింగ్‌లో ఉంది. నటీనటులు: రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులు, టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: కృష్ణన్ వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, కాస్ట్యూమ్స్: శ్రావ్య వర్మ, ప్రొడక్షన్ డిజైన్: ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్ఓ: వంశీ కాక, జీఎస్ కే మీడియా(సురేష్ శ్రీనివాస్) మార్కెటింగ్: ఫస్ట్ షో, సమర్పణ: అల్లు అరవింద్, బ్యానర్స్: గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్ మెంట్. నిర్మాతలు: ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి, రచన, దర్శకత్వం: రాహుల్ రవీంద్రన్.



# క్యారెక్టర్ బేస్డ్ మూవీ 'బచ్చల మల్లి'

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బచ్చల మల్లి. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సుబ్బు మంగాదేవీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చల మల్లి ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయ్యింది?** నిర్మాత రాజేష్ నాకు ముందు నుంచి ఫ్రెండ్. రాజేష్‌కి ముందుగా ఈ కథ చెప్పాను. ఆయనకి నచ్చింది. తర్వాత నరేష్‌కి చెప్పమన్నారు. నరేష్ గారు సింగిల్ సిట్టింగ్ లోనే ఒకే చేశారు. కథ విన్న వెంటనే సినిమా చేసేద్దామని చెప్పారు.

**హీరో క్యారెక్టర్ ఎలావుంటుంది?** మూర్ఖత్వం బోర్డర్ దాటేసిన క్యారెక్టర్. అందరిలో మూర్ఖుడు వుంటారు. కానీ అతనిలో ఈ మోతాదు ఎక్కువ. అది ఎంత ఎక్కువ అనేది ఎస్టాబ్లెస్ చేయడానికి టీజర్‌లో పిల్లల చందాల బాక్సు కూడా ఎత్తుకెళ్ళే సీన్ చూపించాం. అలా ఎత్తుకెళ్ళి ఏం చేశాడనేది సినిమాలో చూసినప్పుడు చాలా హై ఇస్తుంది.



**ఇందులో బచ్చల మల్లి క్యారెక్టర్ గెటప్, లుక్ కి పుష్పతో పోలిక కనిపించింది కదా?** ఈ పోలిక రావడానికి కారణం వుంది. పుష్ప పార్ట్ 1 హీరోది కూలీ క్యారెక్టర్. బచ్చల మల్లి ట్రాక్టర్ డ్రైవర్. వీళ్ళంతా దాదాపుగా ఒకే ఛాయలో వుంటారు. సాఫ్ట్ వేర్ అనగానే డీసెంట్ గెటప్, లుక్ వుంటుంది. అలాగే ఊర్లో పొలం పనులు పనిచేసేవాళ్ళ దాదాపు ఒకేలా వుంటారు. అలా గెటప్ విషయంలో కంపారిజన్ వచ్చింది తప్పా మరొకటి కాదు.

**ఇది నిజజీవిత కథ ఆధారంగా రాసుకున్నారా?** లేదండి. బచ్చల మల్లి అనే క్యారెక్టర్ వున్న మాట వాస్తవమే. చిన్నప్పుడు ఆ క్యారెక్టర్ గురించి వినేవాళ్ళం. ఊరు గురించి నిలబడిన హీరోయిక్ క్యారెక్టర్. ఆ క్యారెక్టర్ వైబ్ తో కేవలం టైటిల్ మాత్రమే పెట్టాం తప్పా ఇది ఆయన కథ కాదు.

**90 నేపథ్యం తీసుకోవడానికి కారణం ?** కథని ఎమోషనల్‌గా చెప్పాలని అనుకున్నాం. అలాగే ఇందులో ఒక మంచి ప్రేమ కథ వుంది. ఇప్పుడు ప్రేమకథ చెప్పాలంటే వేరే జోన్‌లో చెప్పాలి. ఇప్పుడు మనుషులతో నేరుగా మాట్లాడటమే తగ్గిపోయింది. సోషల్ మీడియాలోనే మాట్లాడుతున్నారు.

# 'లోపలికి రా చెప్తా' షూటింగ్ పూర్తి

మాస్ బంక్ మూవీస్ పతాకంపై కొండా వెంకట రాజేంద్ర, మనిషా జష్నాని, సుస్మిత అనాలా, సాంచిరాయ్ హీరో హీరోయిన్లుగా లక్ష్మీ గణేష్ మరియు వెంకట రాజేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్న హార్రర్ బేస్డ్ కామెడీ ఎంటర్ టైనర్ లోపలికి రా చెప్తా ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం మొదటి సాంగ్ విడుదల చేశారు. లోపలికి రా చెప్తా అంటున్న డెలివరీ బాయ్ సహజత్వానికి భిన్నంగా ఓ సామాన్యమైన డెలివరీ బోయ్ జాఫర్‌తో ఈ చిత్ర ఫస్ట్ సాంగ్ రిలీజ్ చేశారు. ప్రతిష్టాత్మకమైన సరిగమ ఆడియో కంపెనీ ఈ చిత్ర ఆడియో హక్కులు దక్కించుకుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు వెంకట రాజేంద్ర మాట్లాడుతూ మా చిత్రంలో హీరో క్యారెక్టర్ డెలివరీ బాయ్. అందుకే మా చిత్రంలో మొదటి సాంగ్ ను ఓ డెలివరీ బాయ్‌తో చేయాలని నిర్ణయించాం. అలాగే సంగీత దర్శకులు దేవ్ జాండ్ (ఈగల్ ఫేమ్)సారథ్యంలో కపిల్ కపిలన్ ఈ పాట పాడారు. ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. అన్నారు. కొండా వెంకట రాజేంద్ర, మనీషా జష్నాని, సుస్మిత ఆనాల, సాంచిరాయ్, అజయ్ కార్తీక్, ప్రవీణ్ కటారి, రమేష్ కైగూరి, వాణి ఐడా, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్: దేవ్ జాండ్, డిఓపి: రేవంత్ లేవాక, అరవింద్ గణేష్, ఎడిటర్: వంశీ, పిఆర్ఓ: బి. వీరబాబు ప్రొడ్యూసర్: లక్ష్మీ గణేష్ చేదెళ్ళ, కొండ వెంకట రాజేంద్ర కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: కొండా వెంకట రాజేంద్ర.



8-12pg10exWL.qxd:8-12pg10exWL.qxd 1/1/02 6:04 AM Page 1



# పింక్ బాల్ టెస్టులో ఆస్ట్రేలియా దూకుడు




## తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 337 ఆలౌట్

### 308 స్కోరుతో 29 పరుగులు వెనుకబడిన భారత్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్ ఓటమి దిశగా పయనిస్తోంది. రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో భారత్ ఐదు వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసింది. తొలి, రెండో రోజు కలిపి భారత్ 308 పరుగులు చేసింది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్ స్కోరు 337 పరుగులకు భారత్ ఇంకా 29 పరుగులు వెనుకబడి ఉంది. రిషబ్ పంత్ 28 పరుగులు, నితీశ్ కుమార్ 15 పరుగులతో క్రీజులో ఉన్నారు. మూడో రోజు ఆటలో వీరిద్దరు ఎంత సేపు క్రీజులో ఉంటారనే దానిపైనే మ్యాచ్ ఫలితం ఆధారపడి ఉంది. ఇక 157 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన భారత్‌కు శుభారంభం దక్కలేదు. 7 పరుగులు చేసిన కేఎల్ రాహుల్ జట్టు స్కోరు 12 వద్ద కమిన్స్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. మరికాసేపటికే దూకుడుగా ఆడుతున్న యశస్వి జైస్వాల్ 24 పరుగులు చేసేటప్పటికి స్కాట్ బొలాండ్ బుట్టలో వేశాడు. విరాట్ కోహ్లీ 11 పరుగులుచేసి మరోసారి విఫలం కాగా, కుదురుకున్న శుభ్‌మన్ గిల్ 28 పరుగులతో పాటు, కెప్టెన్ రోహిత్ శర్మ 6 పరుగుల పేలవ ప్రదర్శనతో స్వల్ప వ్యవధిలో పెవిలియన్‌కు చేరుకున్నారు. దీంతో భారత్ 105 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో రిషబ్ పంత్, నితీశ్ జోడి మరో వికెట్ పడకుండా రోజును ముగించింది. కాగా పింక్ బాల్ టెస్టులో ఆస్ట్రేలియా భారీ స్కోరు సంపాదించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 87.3 ఓవర్లలో 337 పరుగులకు ఆలౌటైంది.

దీంతో ఆసీస్‌కు 157 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఆసీస్ బ్యాటర్లలో ట్రావిస్ హెడ్ 141 బంతుల్లో 140 పరుగులు, 17 ఫోర్లు, 4 సిక్సర్లు చేసి భారీ శతకంతో చెలరేగాడు. మార్నస్ లబుషేన్ 64 పరుగులతో రాణించాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు చెరో నాలుగు వికెట్లు తీశారు. నితీశ్ రెడ్డి, రవిచంద్రన్ అశ్విన్‌లు చెరో వికెట్ సాధించారు. కాగా, భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌటైంది. ఓవర్ నైట్ స్కోరు 86/1 రెండోరోజు తొలిఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా మరో 251 పరుగులు జోడించి మిగిలిన తొమ్మిది వికెట్లు కోల్పోయింది. మ్యాచ్ ఆరంభమైన కాసేపటికే ఓవర్‌నైట్ స్కోరుకు మరో పరుగు మాత్రమే జోడించిన నాథన్ మెక్‌స్వీనీ (39) ఔట్ అయ్యాడు. అలాగే స్మిత్ (2) కూడా పెవిలియన్‌కు చేరుకున్నాడు. వీరిద్దరిని బుమ్రానే ఔట్ చేశాడు. మరో ఓవర్‌నైట్ బ్యాటర్ లబుషేన్‌తో జత కలిసిన ట్రావిస్ హెడ్ భారత బౌలర్లపైకి ఎదురుదాడికి దిగాడు. నాలుగో వికెట్‌కు 65 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించి ప్రమాదకరంగామారిన ఈ జోడిని లబుషేన్‌ను ఔట్ చేయడం ద్వారా నితీశ్ రెడ్డి విడగొట్టాడు.

లబుషేన్ ఔటైనా కూడా హెడ్ ఏమాత్రం తగ్గలేదు. ఓ వైపు వికెట్లు పడుతున్నా మరోవైపు తనదైన శైలిలో పరుగుల వరద పారించాడు. ఈ క్రమంలో 111 బంతుల్లో శతకాన్ని అందుకున్నాడు. పింక్ బాల్ టెస్టుల్లో ఇది అతడికి మూడో సెంచరీ కావడం విశేషం. సెంచరీ చేసిన తరువాత కూడా అతడు అదే జోరును కొనసాగించాడు. ఆఖరికి మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు.




## టెస్టులో 5 లక్షల రన్స్ చేసిన తొలి జట్టుగా ఇంగ్లాండ్

**న్యూఢిల్లీ:** టెస్టు క్రికెట్ చరిత్రలో 5 లక్షల పరుగులు చేసిన తొలి జట్టుగా ఇంగ్లాండ్ రికార్డు నెలకొల్పింది. క్రికెట్‌కు పుట్టినిల్లు అయిన ఇంగ్లాండ్ జట్టు ఈ అరుదైన ఘనత సాధించింది. 147 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఏ జట్టుకు సాధ్యంకాని ఓ రికార్డును అందుకుంది. వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఈ ఘనత అందుకుంది. ఇంగ్లాండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 378 పరుగులు చేసింది. ఇంగ్లాండ్‌కు ఇది 1082 టెస్టు. ఇక ఇంగ్లాండ్ తరువాత ఆస్ట్రేలియా అత్యధిక పరుగులు చేసింది. 4,28,868 పరుగులతో రెండో స్థానంలో ఉంది. ఇక భారత్ విషయానికి వస్తే.. 2,78,751 పరుగులతో ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. అలాగే టెస్టుల్లో అత్యధిక సెంచరీలు సాధించిన రికార్డు ఇంగ్లాండ్ పేరిటే ఉంది. ఇంగ్లాండ్ బ్యాటర్లు ఇప్పటి వరకు 929 సెంచరీలు నమోదు చేశారు. ఆ తరువాత ఆస్ట్రేలియా అత్యధికంగా 592 సెంచరీలతో రెండో స్థానంలో ఉంది. ఇక భారత బ్యాటర్లు 552 శతకాలు బాదారు. కాగా మ్యాచ్ విషయానికి వస్తే ఇంగ్లాండ్ మొదట బ్యాటింగ్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 280 పరుగులు చేసింది. అనంతరం కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో 125 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఇంగ్లాండ్ కు 155 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఆ తరువాత రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లాండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్ల నష్టానికి 378 పరుగులు చేసింది. జోరూట్ (73), బెన్‌స్టోక్స్ (35) లు క్రీజులో ఉన్నారు. బెన్ డకెట్ (92), జాకబ్ బెథెల్ (96) తృటిలో సెంచరీలను చేజార్చుకున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ 533 పరుగుల ఆధిక్యంలో ఉంది.

## జాతీయ సబ్ జూనియర్ మహిళల హాకీలో ఛాంపియన్‌గా జార్ఖండ్



**న్యూఢిల్లీ:** జాతీయ సబ్ జనియర్ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్‌లో జార్ఖండ్ టైటిల్‌ను సాధించింది. గత ఏడాది రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకున్న జార్ఖండ్ జట్టు ఈసారి మాత్రం విన్నర్స్ ట్రోఫీని సొంతం చేసుకుని రికార్డు సృష్టించింది. హోరాహోరీగా సాగిన తుది సమరంలో పుష్పా డాంగ్ సాధ్యంలోని జార్ఖండ్‌జట్టు 1-0 గోల్ తేడాతో కృష్ణ శర్మ నేతృత్వంలోని మధ్యప్రదేశ్ జట్టును ఓడించింది. ఆట 15వ నిమిషంలో ఎడమ వైపునుంచి జమునాకుమారి బంతితో దూసుకెళ్లి హెమ్రోమ్ లియోనికిపాస్ అందించింది. హెమ్రోమ్ఎలాంటి తప్పిదం చేయకుండా బంతిని లక్ష్యానికి చేర్చింది. దాంతో జార్ఖం డ్ 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత మధ్యప్రదేశ్ జట్టు స్కోరును సమం చేసేందుకు విఫలయత్నం చేసింది. అయితే జార్ఖండ్ డిఫెన్స్ అత్యంత పటిష్టంగా ఉండటంతో చివరకు మధ్యప్రదేశ్‌కు ఓటమి తప్పలేదు. కాగా గత ఏడాది ఫైనల్లో హరియాణా చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచిన జార్ఖండ్ ఈ సారి మాత్రం టోర్నీ మొత్తం పకడ్బందీ ఆట తీరుతో అదరగొట్టింది. టోర్నీ మొత్తంలో ఒక్క మ్యాచ్‌లోనూ ఓడని జార్ఖండ్ ప్రత్యర్థి జట్లకు ఒకే ఒక్క గోల్ సమర్పించుకోవడం విశేషం. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో మిజోరం జట్టు 4-3 గోల్స్ తేడాతో ఒడిశా జట్టుపై గెలిచింది.

## ప్రొకబడ్డీలో తమిళ్ తలైవాన్ 6వ విజయం

### చిత్తుగా ఓడిన గుజరాత్ జెయింట్స్




**న్యూఢిల్లీ:** ప్రొకబడ్డీ లీగ్ (పీకేఎల్) 11వ సీజన్లో తమిళ్ తలైవాస్ జట్టు ఆరో విజయం నమోదు చేసింది. ఈ పోరులో సంపూర్ణ ఆధిపత్యం కనబర్చిన తలైవాస్ 40-27 పాయింట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై విజయం సాధించింది. తలైవాస్ తరఫున మోయిన్ షఫాఘి 13 పాయింట్లతో సత్తా చాటగా, సౌరభ్, హిమాన్షు చెరో 7 పాయింట్లు సాధించారు. గుజరాత్ జెయింట్స్ తరఫున హిమాన్షు 11 పాయింట్లతో పోరాడినా ఫలితం లేకపోయింది. తాజా సీజన్లో 16 మ్యాచ్ ఆడిన తమిళ్ తలైవాస్ 6 విజయాలు, 9 పరాజయాలు, ఒక టైతో 38 పాయింట్లు సంపాదించింది. ప్రస్తుతం తలైవాస్ తొమ్మిదోస్థానంలో ఉంది. మరోవైపు గుజరాత్ 16 మ్యాచ్లో పదో పరాజయం మూటగట్టుకుంది. తదుపరి జరిగిన రెండో మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 42-36 తేడాతో పట్నా పైరేట్స్‌ను చిత్తు చేసింది. హరియాణా జట్టు తరఫున శివమ్ 11 పాయింట్లు, మొహమ్మద్ రెజా 9 పాయింట్లు సాధించగా, సంజయ్ ధుల్, వినయ్ చెరో 5 పాయింట్లు ఖాతాలో వేసుకున్నారు. ఇక పట్నా తరఫున దేవాంక్ 13 పాయింట్లతో పోరాడాడు. ఓవరాల్గా ఇరు జట్లు రెయిడింగ్లో చెరో 19 పాయింట్లు సాధించగా, డిఫెన్స్‌లో సత్తా చాటిన స్టీలర్స్ విజయాన్ని ఖరారు చేసుకుంది. ఈ సీజన్లో 17 మ్యాచ్‌లు ఆడిన స్టీలర్స్ 13 విజయాలు, 4 పరాజయాలతో 67 పాయింట్లు సాధించింది. తమ అగ్రస్థానాన్ని పటిష్టం చేసుకుంది. పట్నా పైరేట్స్ 53 పాయింట్లతో మూడోస్థానంలో ఉంది.

# వాణిజ్యం

## బంగారంపై కేంద్ర బ్యాంకుల మోజు

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** ఈ యేడాదిలోనే సెంట్రల్ బ్యాంకులు 694 టన్నుల బంగారాన్ని కొన్నాయని డబ్ల్యూజీసీ నివేదిక చెబుతోంది. అందులో మన ఆర్బీఐ ఒక్కటే 77టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఆ తర్వాత టర్కీ 72 టన్నులు, పోలెండ్ 69 టన్నుల బంగారం కొన్నాయి. 2024లో అత్యధికంగా బంగారం కొనుగోలుచేసిన ప్రపంచ దేశాల కేంద్ర బ్యాంకుల్లో నేషనల్ బ్యాంక్ ఆఫ్ పోలాండ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ టర్నీ, పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా టాప్‌లో ఉన్నాయి. గత సెప్టెంబర్ నెల చివరి నాటికి రిజర్వ్‌బ్యాంక్ వద్ద ఉన్న మొత్తం బంగారం నిల్వల్లో 60శాతం అంటే 510.46 టన్నుల బంగారం దేశీయంగా నిల్వ ఉంది. మార్చి నెలతో పోలిస్తే ఈ పరిమాణం ఏకంగా102 టన్నులు పెరిగింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద ఉన్న నిల్వలను ఇటీవలే మన దేశానికి తరలించింది ఆర్‌బీఐ. దీంతో దేశీయ నిల్వలు భారీగా పెరిగాయి. ఈ ఏడాది మార్చి నెలతో పోలిస్తే రిజర్వ్ బ్యాంక్ వద్ద బంగారం నిల్వలు ఏకంగా 38 శాతం మేర పెరిగాయి. ఇక విదేశాల్లో కూడా భారత్ గోల్డ్ నిల్వల్ని పెంచుతూ వస్తోంది. విదేశాల్లో కూడా ఉంచిన నిల్వలతో కలిపి మొత్తం 854.73 టన్నులుగా ఉన్నట్లు ఆర్బీఐ నివేదికలో వెల్లడించింది. పస్తుతం తులం బంగారం ధర 24 క్యారెట్లకు రూ. 80 వేలు పలుకుతోంది. కేజీ 80 లక్షలరూపాయలు. ఒక టన్ను బంగారం దాదాపు 6కోట్ల80లక్షల కోట్లకు పైనే ఉంటుంది. బంగారం నిల్వల్లో అమెరికాటాప్‌ప్లేస్‌లో ఉంది. అమెరికా తర్వాత జర్మనీ, ఇటలీ ఫ్రాన్స్ ఉండగా, మనదేశం 8వ స్థానంలో ఉంది. అమెరికా దగ్గర 8వేల133టన్నుల గోల్డ్ రిజర్వ్స్ ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా గోల్డ్ ఎక్కువగా ఉన్న దేశాల్లో మనదేశం టాప్10లో ఉంది. ఇది కేవలం ప్రభుత్వం దగ్గరున్న లెక్కల ప్రకారంగా చూస్తే. కానీ మన ఇండియాలో ఉన్నంత బంగారం ప్రపంచ దేశాల్లో ఎక్కడాలేదు. బంగారమంటే అత్యంత క్రేజున్న దేశం మన దేశమే. మనకు పండగొచ్చినా, పెళ్లిళ్ల చేసినా, పార్టీలు జరిగినా అందులో బంగారం తప్పనిసరిగా ఉండాలి.



## భారీగా పెరిగిన బిట్‌కాయిన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** ఇటీవల బిట్ కాయిన్ పెరుగుదల ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులను విస్మయానికి గురి చేసింది. భార తీయ పెట్టుబడిదారులు ఇటీవల కాలంలో బిట్ కాయిన్స్‌లో పెట్టు బడికి ఆసక్తి చూపుతున్నారు. నవంబర్ 5, 2024న బిట్ కాయిన్ ధర 67,800 డాలర్లు అంటే సుమారు రూ.58 లక్షలు ఉంటే డిసెంబర్5 నాటికి బిట్ కాయిన్ ధర 1,02,639 డాలర్లకు సుమారు రూ. 88 లక్షలకు చేరు కుంది. బిట్ కాయిన్ ధర మును పెన్నడూ లేని విధంగా కేవలం ఒక నెలలో 51 శాతం జంప్ చేయడం ఆశ్చర్యపరిచిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అమెరికా లో రాజకీయ, ఆర్థిక పరిణా మాల నేపథ్యంలో బిట్ కాయిన్ ధర భారీగా పెరి గిందని పేర్కొంటున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఇటీవలి విజయం సాధించడంతో బిట్ కాయిన్స్‌లో పెట్టు బడికి ఇన్వెస్టర్లు ఎగబడ్డారు. ఎన్నికల సమ యంలో ట్రంప్ ప్రో క్రిప్టోగా విస్తృతం ప్రచారం చేయడంతో ట్రంప్‌విజయంతో క్రిప్టోకరెన్సీ మార్కెట్ లో కొత్త విశ్వాసాన్ని రేకెత్తించిందని వివరిస్తున్నారు. ఓ పెట్టుబడిదారుడు నవంబర్ 5న బిట్‌కాయిన్‌లో రూ. 1 లక్ష ఇన్వెస్ట్‌చేసిఉంటే ప్రస్తుతపెరుగుదలతో రూ.1,51,712 చేరుకుంది. అంటే ఒక నెలలో లాభం రూ. 51,712గా ఉంది. అంటే నెలలోనే 51.7శాతం రాబడి వచ్చింది. అలాగే రూ. 10 లక్షల పెట్టుబడిపై రూ. 5,17,120, రూ.50లక్షల పెట్టుబడిపైలాభం రూ.25,85,600. బిట్ కాయిన్ పెరుగుదల అనేది ట్రంప్ ఎన్నికల విజయంతో ఆధారపడిం ఉందని నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ ఎన్నికతో బిట్ కాయిన్ అధిక లాభాలను అందించింది. క్రిప్టోకరెన్సీల కోసం అనుకూలమైన రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను ట్రంప్ గతంలో సూచించాడు. అందువల్ల అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆయన విజయం క్రిప్టోకరెన్సీ మార్కెట్‌ను పెంచింది. డిజిటల్ ఆస్తులలో సంస్థాగత పెట్టుబడిని ప్రోత్సహిస్తూ ట్రంప్ పరిపాలన వ్యాపార స్నేహ పూర్వకంగా ఉంటుందని భావిస్తున్నారు. క్రిప్టో అనుకూల ప్రభుత్వం కఠినమైన నిబంధనలకు సంబంధించిన ఆందోళనలను తగ్గించి, మార్కెట్ సెంటిమెంట్‌ను పెంచుతుంది.




## ఇన్‌యాక్టివేట్ అకౌంట్లపై బ్యాంకులకు ఆర్‌బిఐ ఆదేశాలు

**ముంబై, డిసెంబరు 7:** బ్యాంకుల విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు కీలక అప్‌డేట్స్ అందిస్తూనే ఉంటుంది. బ్యాంకుల విషయంలో కొత్త కొత్త నియమ నిబంధనలు తీసుకువస్తుంటుంది. చాలా మంది బ్యాంకు ఖాతాలను సరిగ్గా నిర్వహించకుంటే బ్యాంకులు అలాంటి ఖాతాలను డీయాక్టివేట్ చేస్తుంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆర్బీఐ బ్యాంకులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బ్యాంకుల డీయాక్టివ్ ఖాతాలను మళ్లీ యాక్టివేట్ చేయాలని ఆదేశించింది. కేవైసీ పూర్తికాకపోవడం వల్ల కొంతమంది ఖాతాదారుల ఖాతాలు, ప్రాథమిక లోపాల కారణంగా కొందరి ఖాతాలు మూతపడ్డాయని ఆర్బీఐ డిసెంబర్ 2న నోటిఫికేషన్ జారీ చేసింది. వీలైనంత త్వరగా వాటన్నింటినీ యాక్టివేట్ చేయాలని ఆర్బీఐ బ్యాంకులకు సూచించింది. విశేషమేమిటంటే.. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పదవీ కాలానికి ఇదే చివరి సమావేశం కావడం. ఆ తర్వాత ఫిబ్రవరిలో జరిగే సమావేశంలో కొత్త గవర్నర్ వస్తారు. ప్రస్తుతం ఆర్‌బీఐ రెపో రేటు 6.5శాతంగా ఉంది. మే 2022 నుండి ఫిబ్రవరి 2023 వరకు, ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి రిజర్వ్ బ్యాంక్ ఎంపీసీ రెపో రేటును మొత్తం 2.50 శాతం పెంచింది. ఈసారి ఎంపీసీ వడ్డీరేట్ల తగ్గింపు తమకు ఊరట నిస్తుందని సామాన్య ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఖాతాలను ఎలా యాక్టివేట్ చేయాలి. బ్యాంక్ ప్రకారం.. కస్టమర్‌లు ఈ దశలను అనుసరించడం ద్వారా వారి డార్మిటరీ ఖాతాలను తెరవవచ్చు. ముందుగా మీరు బ్యాంకు శాఖకు వెళ్లి మీ సంతకంతో దరఖాస్తును సమర్పించాలి. ఆ తర్వాత గుర్తింపు, చిరునామా స్వీయధృవీకృత రుజువునుసమర్పించండి. ఇలాచేయడం ద్వారా మీ ఖాతా యాక్టివేట్ చేస్తారు. ఆ తర్వాత మీ లావాదేవీలు యధావిధిగా నిర్వహించుకోవచ్చు. మీరు మీ కేవైసీ సంబంధిత పత్రాలను సమర్పించాలి. ఆ తర్వాత మీ ఖాతా యాక్టివేట్ అవుతుంది. దాని కోసం మీరు ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం ఖాతా యాక్టివేషన్ కోసం ఏ బ్యాంకు కూడా ఛార్జీ విధించదు.




## ఎంఎస్ఎంఇలకు సులభంగా రుణ వితరణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** బ్యాంకులు పొందడంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు (ఎంఎస్ఎస్ఎంఈలు) అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఎంఎస్ఎంఈలకు ప్రత్యామ్నాయ రుణ వితరణ నమూనాలను పరిశీలించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్టు ప్రకటించింది. ప్రతిపాదిత పారిశ్రామిక పట్టణాల్లో ఎంఎస్ఎంఈలకు స్థలాలు కేటాయిస్తామన్నారు. బ్యాంకు రుణాల విషయంలో ఉన్న ఏంటో చెప్పండి. అధిక తనఖాలు కోరుతున్నాయా? ఎగుమతుల రుణ హామీ కార్పొరేషన్ (ఈసీజీసీ) రుణం, బ్యాంక్‌లు తనఖా కోసం అడుగుతున్నాయా? స్పష్టమైన సమాచారం పంచుకుంటే దాన్ని బ్యాంకుల దృష్టికి తీసుకెళ్లడం, ఇప్పటికీ బ్యాంకులకు వెళ్లి రుణాలు తీసుకునేందుకు అధిక శాతం ఆసక్తి చూపిస్తున్నారు. అయినప్పటికీ ప్రత్యామ్నాయ రుణ నమూనాల పట్ల అనుకూలంగా ఉంటాం అని గోయల్ ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో చెప్పారు. ఎంఎస్ఈలు లేకుండా పెద్ద పరిశ్రమలు మనుగడ సాగించలేవని వాణిజ్య మంత్రి గోయల్ పేర్కొన్నారు. కనుక వాటి కంటూ ప్రత్యేకంగా స్థలాలు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. మహారాష్ట్రలోని శంభాజీనగర్లో పెంద్రాబిడ్కిన్ పారిశ్రామిక టౌన్‌షిప్‌లో టయోటా రూ.20,000కోట్లు పెట్టుబడులు పెడుతోంది. ఈప్రాజెక్ట్‌ను అనుబంధంగా సుమారు 100 ఎంఎస్ఎంఇల అవసరం ఉంటుంది వివరించారు.




## విదేశీ కరెన్సీ కళకళ

**ముంబై, డిసెంబరు 7:** ఎట్టకేలకు భారత విదేశీ మారక ద్రవ్య నిల్వలు మళ్లీ పెరిగాయి. వరుసగా గత 8 వారాలుగా విదేశీ నిల్వలు తగ్గుతుండగా, నవంబర్ 29తో ముగిసిన వారానికి విదేశీ మారకపు నిల్వలు పెరిగాయి. ఆ వారంలో 1.51 బిలియన్ డాలర్లు (రూ.12,500 లక్షల కోట్లు) పెరిగిన విదేశీ నిల్వలు 658.091 బిలియన్ డాలర్లు (రూ.55.27 లక్షల కోట్లు)కు చేరాయి. ఆ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విదేశీ మారకపు నిల్వలకు సంబంధించిన వివరాలను వెల్లడించింది. అంతకు ముందు నవంబర్ 22తో ముగిసిన వారం భారత విదేశీ నిల్వలు 1.31 బిలియన్ డాలర్లు తగ్గి 656.582 బిలియన్ డాలర్లుగా ఉంది. సెప్టెంబర్ చివర్లో ఫారెక్ట్ 704.885 బిలియన్ డాలర్ల ఆల్ టైమ్ హై స్థాయికి చేరింది. ఆ తర్వాత క్రమంగా విదేశీ మారకపు నిల్వలు తగ్గుతూ వచ్చాయి. నవంబర్ 22తో ముగిసిన వారానికి వరుసగా 8వ వారం కూడా ఫారెక్ట్ నిల్వలు క్షీణించాయి. రూపాయి విలువ పతనాన్ని నిరోధించే దిశగా ఆర్బీఐ తీసుకున్న కీలక నిర్ణయాలు ఫలించడంతో ఎట్టకేలకు నవంబర్ 29తో ముగిసిన వారంలో విదేశీ నిల్వలు పెరిగాయి. కాగా నవంబర్ 29తో ముగిసిన వారంలో విదేశీ నిల్వల్లో సింహ భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 2.06 బిలియన్ డాలర్లు పెరిగి568.85 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది భారత విదేశీ మారకపు నిల్వలు పెరిగేందుకు దోహదపడింది. అలాగే పసిడి నిల్వలు 595 మిలియన్ డాలర్లు తగ్గి 66.979 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఆర్బీఐ తెలిపింది.



## జపాన్ కంపెనీల హావా

**టోక్యో, డిసెంబరు 7:** కొరియన్, చైనా బ్రాండ్ల దెబ్బకు భారత్‌లో జపాన్‌కంపెనీ ఉత్పత్తుల విక్రయాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఇటీవల కాలంలో జపాన్‌లో నడుస్తున్నవిధానాలవల్ల తిరిగి ఇండియా వాటి ఉత్పత్తుల అమ్మకాలు పుంజుకుంటున్నట్లు కంపెనీలను భర్తీ చేశాయి. సోనీ, పానాసోనిక్, హిటాచీ వంటి జపాన్‌ఎలక్ట్రానిక్ బ్రాండ్‌లకు భారత్‌లో మంచి ఆదరణ ఉంది. గానీ కొరియన్, చైనా బ్రాండ్ల దెబ్బకు వాటి అమ్మకాలు స్థానికంగా తగ్గిపోయాయి. దానితో జపాన్ కంపెనీలు కొత్త విధానాలను అమలు చేస్తూ తిరిగి వాటి ఉత్పత్తుల అమ్మకాలను పునరుద్ధరిస్తున్నాయి. ఎక్కువ మార్జిన్‌లు ఉండే ఉత్పత్తులు, బిగ్‌స్క్రీన్ టీవీలను విక్రయించడం, తక్కువ మార్జిన్‌లు ఉంటే వాటిని నిలిపేయడం వంటి విధానాలను పాటిస్తున్నారు. ప్రధానంగా జపాన్ కంపెనీలు ఇండియాలో టెలివిజన్లు, రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, ఇతర గృహోపకరణాలను విక్రయిస్తున్నాయి. పానాసోనిక్ కంపెనీ ఉత్పత్తి అమ్మకాలు ఈ ఆర్థిక సంవత్సరం మొదటి భాగంలో పెరిగాయి. దాదాపు ఆరేళ్లపాటు వృద్ధి, అమ్మకాల విషయంలో తిరోగమన పథంలో ఉన్న కంపెనీ ఉత్పత్తులు ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో 30పైగా పుంజుకున్నాయి. సోనీఇండియా గత ఎనిమిదేళ్లలో ఈసారి అత్యుత్తమ నికరలాభాన్ని నమోదు చేసింది. సోనీబ్రావియా టెలివిజన్ల అమ్మకాల్లో 20కంటేఎక్కువ వృద్ధిని సాధించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో సోనీ అమ్మకాలు రూ.7,663కోట్లుగా ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.